
ఆంధ్ర
సచిత్ర వార
పత్రిక
12-6-81
125 పైసలు

ప్రతి నెలా 1వ తేదీకి వెలువడే విశ్వకథా విపంచి

విపుల

పాఠకులకు అందజేసే
వివిధ భాషల కథానికా
సుమ సౌరభంలోని
వైవిధ్యం అనంతం
ప్రపంచంలోని
అనేక భాషల నుండి
సేకరించిన
విశిష్ట కథానికలకు నెలవు
'విపుల'
కథా ప్రియులకు
షడ్రసోపేత విందు
'విపుల'



ఆర్కాడ్ పూలు

మనుషులు పూలను ప్రేమిస్తారు.
ఆప్యాయంగా పెంచి అలంకరించుకుంటారు.
అవి వారికి ఆనందాన్ని, ఆహ్లాదాన్ని అందిస్తాయి.
ఇది అందరికీ తెలిసిన నిజం...

మరి పుష్పాలు కూడా మనుషుల్ని ప్రేమిస్తాయా ?
ప్రాణం ఉన్నా అవి ప్రేమించగలవా ?


అపురూపమైన జాతికి చెందినవి 'ఆర్కాడ్' పూలు.
వాడి వడిలిపోయినా రాలిపోవు అవి !
అన్ని చోట్లా దొరకని మేలు జాతి పుష్పాలవి.
పుష్ప ప్రియులకు ఆరాధ్యాలు అవి.
వాటిని విమానాల్లో సైతం తెప్పించుకుంటారు వారు.
అలాంటి ప్రత్యేకతగలవి "ఆర్కాడ్" పూలు.

ఆ ఇంట్లో ఆర్కాడ్ పుష్ప గుచ్ఛం ఒకటుంది.
వాటిని ఆప్యాయంగా చూసుకునే మనిషి హత్య చేయబడింది.
సాక్ష్యం ఏమాత్రం వదలలేదు హంతకుడు.
కాని హంతకుడిని తెలివిగా పట్టిచ్చాయి ఆ పుష్పాలు.
అద్భుతం అనిపించవచ్చు గాని ఇది వాస్తవం!
ఆ వాస్తవాన్ని అపూర్వంగా వివరిస్తుంది...
'విపుల' జూన్ సంచికలో బెల్జియం కథ "ఆర్కాడ్ పూలు"

ఇటువంటి అనేక ఆసక్తికరమైన కథలకు వేదిక 'విపుల'
పంచరంగుల ఆఫ్‌సెట్ ముద్రణలో...
కంటికి ఇంపు...మనసుకు విందు...చేస్తుంది 'విపుల'




132 పేజీలు రెండు రూపాయలే!



OBM/1765 TEL

ఇప్పుడు మీరు కన్య మీకు కావలసిన రక్షణ ఒక్క కేర్‌ఫ్రీ* మాత్రమే ఇవ్వగలదు



కేర్‌ఫ్రీ మిమ్మల్ని దృష్టిలో పెట్టుకొని తయారు చేయబడింది. ఆ 5 రోజుల శానిటరీ రక్షణకోసం ఇది ఆధునికయువతికి చేదోడు.

కేర్‌ఫ్రీ ఒక ప్రత్యేకంగా చెమ్మనుపీల్చు నేప్‌కిన్. ఇది అధికమైన చెమ్మను పీల్చి మీకు ఇబ్బందిలేకుండా చేస్తుంది వాస్తవంగా, కేర్‌ఫ్రీ ఎంతపీల్చగలదంటే ఒకే ఒక నేప్‌కిన్ మీ పూర్తి సమయంలోని ప్రసరణలో సగం దాకా నిలుపుకోగలదు. కాని తాజా భావనకోసం మీరుఎంత తరచుగా కావాలంటే అంత తరచుగా మార్చుకోండి.

ఒక్క కేర్‌ఫ్రీ మాత్రమే దిగువ భాగము ప్రక్కలా చుట్టూ ఒక ప్లాస్టిక్ షీల్డ్ కలిగియున్నది. ఇది మరకల పట్ల త్రివిధ అడ్డంకిగా పనిచేస్తుంది.

కేర్‌ఫ్రీ తో మీరు హాయియైన భావన పొందగలరు, నెలలో ఇది ఏరోజో మీరు మరిచిపోతారు—చెమ్మ తగలటం ఉలికి ఆరవేసే ఇబ్బందిలేదు.

కేర్‌ఫ్రీ వాడకానికి తయారుగా వుంటుంది, మార్చుట చాలాసులభం. పారవేయుట చాలా తేలిక. అతి ఆరోగ్యకరమైనదిగూడా.

కేర్‌ఫ్రీ ధరించండి.

ఎల్లప్పుడూ విశ్వాసంతో ఉండండి.



10 మరియు 20 నేప్‌కిన్ల ప్యాకెట్లలో లభిస్తుంది.

Johnson & Johnson

* కేర్‌ఫ్రీ జాన్సన్ & జాన్సన్ యు.ఎస్.ఎ. వారి ట్రేడ్‌మార్క్. © J & J 78

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938 – 1972]

శుక్రవారం : 12-6-'81
దుర్మతినామ సం. జ్యేష్ఠ శు. దశమి
సంపుటము 74 : సంచిక 39

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 67-60
ఆరు మాసాల చందా రు. 33-80
విడిప్రతి వెల రు. 1-25 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
[illegible]
(ఫోటో: ఎస్. ఆర్. డి. మూర్తి)

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :





ముఖచిత్రం

ముఖచిత్రాలపట్ల మీరు చూపించే శ్రద్ధ గమనిస్తున్నాను. ప్రతి ముఖచిత్ర ఒక ఆణిముత్యం. నటులనివేస్తున్నారు నటీమణులనివేస్తున్నారు ఎటీ నటుల జంట పోటోలు వేస్తున్నారు, కాని మహా నాయకుల పుట్టిన రోజులలో వారి పోటోలను వేయుటం లేదు. పండుగ సందర్భాలలోని ముఖ చిత్రాలు ఆకర్షణీయమయినవే. మహానేతల కంటే గొప్పవారా! ఈ నటీనటులు? వారినే ఎందుకు వేయాలి?
యే. బా. రాజు [జనగాం]

* * *

మా అభిమాన కళాప్రపూర్ణ అక్కినేని నాగేశ్వరరావు మరియు మా అభిమానతార కుమారి శ్రీదేవితో వెలువడిన వారపత్రికలో చాల ఆకర్షణీయుంగా ఉన్నారు. టెక్కుమాష్టరు అనే కథ చాల బాగుంది.
పి. హమీద్‌ఖాన [మార్కాపురం].

వ్యాసాలు

ఈ వారం సంచికలో పడ్డ మూడు వ్యాసాలూ బాగున్నాయి. ఇతర గ్రహాల్లో జీవరాసులు వ్యాసం ఆలోచింపజేసేదిగా ఉంది. ఖగోళ శాస్త్రంలో గల వింతలూ, విడ్డూరాలూ చదువుతుంటే ఆశ్చర్యం కల్గింది. బయోస్కోపు ఖాతా ఖానీలో చిత్ర పరిశ్రమ [తెలుగు] లోని అవకతవకలు స్పష్టం చేశారు. ఇకపోతే ఈ మండు వేసవికి ఉల్లిపాయల దండ వ్యంగ్యంగా ఉపయోగకరంగానూ ఉంది. మొత్తానికి ఈ వారం పత్రికకు ఈమూడు వ్యాసాలూ హైలైట్స్.
మటికాన ప్రకాష్ [విజయనగరం]

* * *

అక్కినేని, శ్రీదేవిల ముఖ చిత్రంగా వెలువడిన 22.5.81 తేది నాటి వారపత్రిక నిండుగా, నిత్య నూతనంగా ఉంది. కథలు బావున్నాయి. ముఖ్యంగా 9వ పేజీలో అందించిన నూతన అణు చోదిత హిమవిచ్ఛేదక నౌక రోస్సియా రష్యాలో నిర్మాణమవుతోందని తెలియజేసి, చక్కటి వివరాలు అందజేశారు. ముడతలు కవిత బావుంది. స్వగతమ్ కేఎస్వీ రచనలో కలల సారాన్ని చిలికించారు. వ్యథ తో రగిలే జీవుడికి ఇది చక్కటి ఉపశమనం వంటిది. ఇతర గ్రహాలలో జీవరాసులు విషయ వివరాలు, విశేషాలు సోవియట్ విజ్ఞానవేత్తలు కృషికి అద్దం పట్టాయి. థాంక్స్. ఉల్లిపాయ గురించి వీరాజీ రాయ ఇక ఏల మహిలో వడగోల. రియల్లీ సూపర్బ్ మేటర్ అనిపించింది.
పెన్మెత్స సూరిబాబు [హైదరాబాద్]

(66 వ పేజీ చూడండి)

కన్నతల్లి అనురాగానికి ప్రతిరూపం



విజయస్ప్రే. మాంసకృత్తులు, విటమిన్లు మరియు ఖనిజ పదార్థాలతో సమ్మిళితమైన శిశు ఆహారం. తేలికగా జీర్ణంకాగలదు, సులభంగా నీటిలో కరుగగలదు. **ఆరోగ్యసూత్రాలకు అనుగుణంగా** తయారుచేయబడింది. విజయస్ప్రేను చాలా సులభంగా కలుపుకోవచ్చు. అంతర్జాతీయప్రమాణాలకు అనుగుణంగా తయారుచేయబడిన విజయస్ప్రే భారతదేశపు పసిపాపలకు చాలా అనువైన శిశు ఆహారం. విజయస్ప్రే తల్లి పాలవలె తియ్యగా ఉండేట్లు తయారుచేయబడింది.

అవును, మీ పాప ఆరోగ్యానికి డాక్టర్లు సిఫారసుచేసే శిశు ఆహారం... విజయస్ప్రే!

ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఒక శ్రేష్ఠమైన ఉత్పన్నం
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యాజమాన్య సంస్థ)

అమ్మకందార్లు:
స్పెన్సర్ & కం. లిడ్.,
(దక్షిణ ప్రాంతం).

విజయస్ప్రే

కన్నతల్లి కలలపంట
కమ్మనయిన విజయస్ప్రే

FDS APDDC 3068 A TEL

సీ రి య ల్

ఇంద్రసింహాసనం

సి. ఆనందారామం

(గత సంచిక తరువాయి)

పైగా గాయపడి నెత్తురోడుతున్న లేడిని చూసి చీదరించుకొంది. చీరంతా నెత్తురుమరకలు చేసుకొన్న శర్మిష్ఠనుచూసి పరిహాసంగా నవ్వింది.

ఆనాటి విద్యాభ్యాసం ముగిసాక విశ్రాంతి సమయంలో కచుడు శర్మిష్ఠతో "రాజకుమారీ, నువ్వు జాతికి రాక్షస కన్యవయినా గుణాలలో దేవ కన్యలను మించి పోయావు. ఇది నాకొక అపూర్వమైన అనుభవం! నేనెప్పటికీ ఇదిమరచిపోలేను." అన్నాడు. సహజంగానే స్నేహశీలి, వినయ స్వభావురాలు కనుక శర్మిష్ఠ "మేము కూడా మిమ్మల్ని ఎప్పటికీ మరచిపోలేము–" అంది. అప్పుడే దేవయాని ముఖం మారిపోయింది. అది అందరూ గమనించారు కూడా– కార్యార్థి కాబట్టి కచుడు ఆక్షణమే శర్మిష్ఠను వదిలి వెళ్ళిపోయాడు. శర్మిష్ఠ మాత్రం, నిష్కారణంగా అవమానం చూపుతోన్న దేవయానిని చూసి నవ్వింది. అప్పటినుంచీ, దేవయానికి శర్మిష్ఠ పట్ల అంతులేని అసూయ– ఏలాగైనా శర్మిష్ఠను సాధించాలనేదే ఆమెపట్టుదల! ఆనాడు బట్టలు మార్చిడి సందర్భంలోకూడా శర్మిష్ఠది తప్పులేదు. పొరపాటున దేవయాని చీర శర్మిష్ఠ కట్టుకొంది. అంతవరకు నిజమే! కానీ, ఆ తరువాత దేవయాని మడతపేచీ ఎవరు తీర్చగలరు? "నువ్వు కట్టినచీర నేను కట్టను." అంటుంది. "పోనీ, నీ చీర నీకు ఇచ్చేస్తాము" అంటే, "ఇప్పుడు అదిమాత్రం నువ్వు కట్టి విడచినది కాదా?" అంటుంది. శర్మిష్ఠ ఏం చెయ్యగలదు చెప్పండి? నగ్నంగా దేవయానిని వదలలేక, "నీళ్ళూ, లోతులేని, బావిలో దేవయానిని దింపిరండి. భవనానికివెళ్ళి ఆమెచీర ఆమెకు పంపిద్దాము" అని భవనానికి వచ్చింది. ఈలోగా మీరామెను బావినుంచి తీసారు. జరిగిన దానికి పరిహారంగా శర్మిష్ఠ తన దాసి కావాలని పట్టుబట్టింది దేవయాని– మహారాణిగారు ఎంతగోలపెట్టి ఏడుస్తున్నా వృషపర్వమహారాజు ఆమెను దేవయానికి దాసిగా ఇచ్చేసారు. ఆయనకు రాజ్యం ముఖ్యం – రాజ్యక్షేమానికి శుక్రాచార్యుల మంత్రబలం కావాలి. అందుకు ఆయన కుమార్తెను శాంతింప చేయాలి. శుక్రాచార్యుల సంతృప్తి కోసం కన్న కుమార్తెనే బానిసగా ఇచ్చేసాడు రాజు. మానవ సమాజంలో ఇదీ ఆడదాని స్థితి."

విమత కళ్ళనుంచి కన్నీరు ఆగకుండా స్రవిస్తోంది. పైట కొంగుతో ఎంతతుడుచుకున్నా ఆగటంలేదు. విమత శర్మిష్ఠను రాకుమారి అనకుండా శర్మిష్ఠ అనటం గమనించాడు యయాతి దీనినిబట్టే, శర్మిష్ఠ తన పరిచారికను ఎంత ఆత్మీయంగా చూసుకొనేదో, తెలుస్తోంది. విమత తన యజమానురాలుకోసం ఇలా కుమిలిపోవడంలో ఆశ్చర్యమేముంది?

"నువ్వు చెప్పిన విషయాలలో ఒక్కటీ నాకు అర్థం కాలేదు. కచుడు శర్మిష్ఠను ప్రశంసిస్తే, దేవయానికి కోపం దేనికి?"

ఈసారి విమత గొంతు విప్పలేకపోయింది. కచ దేవయానుల ప్రణయగాథ అందరికీ తెలుసు– యయాతికి తెలియదా? నేను చెప్పడం ఉచితమేనా?

"నా దగ్గర ఏ విషయమూ దాచకు. అన్ని విషయాలూ తెలుసుకోనీ!" అజ్ఞాపిస్తున్నట్టు అన్నాడు యయాతి. రాజాజ్ఞ ధిక్కరించలేక పోయింది విమత.

"క్షమించండి. దేవయాని కచుణ్ణి ప్రేమించింది. ఆ కారణం చేత..."

"ఆ!..." అంతే అనగలిగాడు యయాతి. క్రోధంతో రగిలిపోతున్న యయాతి ముఖం చూడలేక, అక్కడ నిలవలేక, ఆహార పాత్రలు చేతిలోకి తీసుకుని ఎవరో తరుముతున్నట్టు, అక్కడి నుంచి పారిపోయింది విమత,

---

జరిగినకథ – 9 : వృషపర్వపురానికి చెందిన రాక్షసరాజు వృషపర్వుని కుమార్తె శర్మిష్ఠ అందం, తెలివితేటలు, ధైర్య సాహసాలు కల రాకుమారి. ఆమె, మానవ రాకుమారుడు యయాతి ఇరువురూ ఒకరినివిడిచి ఒకరు వుండలేనంత గాఢంగా ప్రేమించుకొంటారు. యయాతిని కలుసుకొని తమ నగరంపై దేవతల దండయాత్ర ఆపించమని శర్మిష్ఠను వృషపర్వుడు ఆజ్ఞాపిస్తాడు. తమ అనుబంధానికీ, రాజకీయాలకూ తండ్రి ముడిపెట్టడం ఇష్టంలేకపోయినా యయాతిని కలుసుకోవచ్చుననేభావం ఆమెకు ఆనందం కల్గిస్తుంది. ఇంద్రుడు చేసిన ఘోరాలను సహించలేక సప్తఋషులు అతన్ని పదచ్యుతుని గావించి, ఆ స్థానంలో యయాతి తండ్రి నహుషుణ్ని నియమిస్తారు. అతన్ని ఏలాగయినా దింపేసి మళ్ళీ ఇంద్రుడ్ని ఆ స్థానంలో నిలబెట్టాలని ఇంద్రాణి శచీదేవి ఆలోచిస్తూంటుంది. ఆమెకు నారదుడు సహాయపడతాడు. అతడు నహుషుణ్ని రెచ్చగొట్టి అగ్ని, వాయు, వరుణ, నిర్రుతులలో పరస్పర కలహాలూ, అధికార దాహమూ రగిలేటట్టు ప్రవర్తిస్తాడు. యయాతీ, శర్మిష్ఠలను ఒకటిగా చేస్తుంది ఇంద్రాణి. మహేంద్రుని ఆజ్ఞను ధిక్కరించాడనే నెపంతో జయంతుని యమలోకానికి పంపిస్తాడు నహుషుడు. తనకు అనుకూలుడైన వాడిని యముడి స్థానంలోఉంచి, తన కొడుకును నిర్దోషిగా నిర్ణయించేటట్టు చేస్తాడు నహుషుడు. దీనిని ముల్లోకాల ప్రజలందరూ ప్రతిఘటించడంతో జయంతుణ్నికూడా విడుదలచేయక తప్పలేదు. జయంతుడు భూలోకంలో విమానాల తయారీకి పూనుకొంటాడు. శత్రువర్గంతో చేతులు కలిపి, శుక్రాచార్యుల తపసు భంగం కాకుండా అడ్డుపడిందని ఇంద్రాణిని సభకు రప్పించి, విచారణ జరిపించి అపకీర్తి పాలవుతాడు నహుషుడు. స్వర్గంలో వుండలేక భూలోకానికి వచ్చేస్తాడు యయాతి. దేవయాని దాస్యం నుండి శర్మిష్ఠను విడిపించాలనే ఉద్దేశ్యంతో దేవయానిని వివాహమాడతాడు యయాతి. కాని అతని అంచనాలు తల్లక్రిందు లవుతాయి. దేవయాని శర్మిష్ఠను భూగృహంలో బంధించుతుంది. దేవయానికి శర్మిష్ఠపై గల కోపానికి కారణం యయాతికి చెప్తుంది శర్మిష్ఠ పరిచారిక విమత.

20

ఆక్షణమే దేవయాని భవనానికి బయలు దేరాడు. యయాతి "శాంతంగా ఉండు—నిగ్రహంతో ప్రవర్తించు" అని ఇంద్రాణి చేసిన బోధలేవీ అతనికి ఆసమయంలో తలకెక్క లేదు. ఉద్రేకంతో ఉడికిపోతున్నాడు. సమయం కాని సమయంలో వర్తమానం చెయ్యకుండా వచ్చిన రాజుని చూసి పరిచారికలు తత్తర బిత్తరలాడ సాగారు. రాజు వస్తున్నాడని వర్తమానం అందుకొంటే, వారు అన్నీసర్ది శుభ్రంగా ఉంచేవారు. రాజురాక ఆకస్మికం కావటంవల్ల పరిచారికుల అశ్రద్ధ అంతా భవనమంతట్లా కనిపిస్తోంది. బంగారు తొడుగులు తొడిగిన ఆసనాలన్నిటా దుమ్ము పేరుకొని ఉంది. ఆసనాలన్నిటా ఉన్న దిళ్ళు అస్తవ్యస్తంగా ఉన్నాయి. వాటిపై తొడుగులు మాసిఉన్నాయి. ఎటుకాని సమయంలో రాజ కుమారులు గృహసరోవరంలో ఈదులాడు తున్నారు వారు అస్త్రవిద్యాభ్యాసానికెందుకు పోలేదు? ఈ సమయం ఇంటిలో గడప వలసినదికాదే! కనీసం తానైనా ఆ కుమారుల సంగతి పట్టించుకోవటంలేదని అప్పుడే స్ఫురించింది — తనకు ఆ సంతానంపట్ల ఏనాడూ అభిమానం, ఆదరణ, వాత్సల్యం—ఇవేవీలేవు. కానీ తల్లి? కన్నతల్లి తన సంతానాన్ని ఇలా నిరాదరణగా ఎలా నిర్లక్ష్యం చెయ్యగలుగుతోంది? దేవయాని గదిలోకి నడిచాడు. కిటికీదగ్గర నిలబడి బయటకి చూస్తోంది ఆమె వెనుకె నిలబడి తనూ చూసాడు, ఏం చూస్తోందోనని— ఏంలేదు—శూన్యం. ఆమెచూపులు శూన్యాన్ని చీల్చుకొని మరెక్కడో చూడాలని ప్రయత్నిస్తున్నాయి. సమీపంలో నిలబడిన తన ఉనికిని కూడా గమనించలేదు. ఈ రకంగా ఆమె సర్వమూ మరిచి చిటోమూస్తు నిలిచిపోవటం లోగడ చాలాసార్లు గమనించాడు యయాతి. బ్రాహ్మణ కన్యకదా, ధ్యానంలో ఉంటుందేమో అనుకున్నాడు. ఆ ధ్యానం అసలుస్వరూపమేదో ఇప్పుడు తెలిసింది. అవమానంతో అతని మనసు రగిలింది — ఆమె భుజాలు పట్టుకొని మొరటుగా తనవైపు తిప్పుకొని "నాకు నిజం చెప్పు!" అన్నాడు కటువుగా.

ఆకస్మాత్తుగా యయాతి అలా తనను పట్టుకొన్నందుకు చీదరింపు కలిగింది దేవయానికి. ఆ భావాన్నామె దాచుకోలేదు. ఆమె ముఖంలో స్పష్టంగా ప్రతిఫలించింది. చటుక్కున ఆమె భుజాలు వదిలేసి విడంగా జరిగాడు యయాతి. కిటికీ తలుపు నానుకొని అలాగే ఒరిగి నిలబడి "నేను అబద్ధం చెప్తానేమోననే అనుమానం నీకెందుకు కలిగింది? అంత పిరికిదానిలా కనిపిస్తున్నానా?" అంది



ఇంద్ర సింహాసనం

ఆ బ్రాహ్మణ కన్యలో ఆ క్షణాన కనిపించిన రాజసం మహారాజైన యయాతికే దిగ్భ్రాంతి కలిగించింది జాతినిబట్టి, కులాన్ని బట్టి, వ్యక్తిత్వాలు ఒక్కనాటికీ ఏర్పడవు. పెంపకాన్ని బట్టి, పెరిగిన వాతావరణాన్ని బట్టి ఏర్పడతాయి. బ్రాహ్మణ కులంలో జన్మించినా, రాక్షస జాతి కంతకూ ఆచార్యుడయిన శుక్రాచార్యుడికి జన్మించి రాణులకు రాణిలాగ పెరిగింది

"నువ్వు... నువ్వు... మన వివాహానికి ముందే కచుణ్ణి ప్రేమించావా?"

ఆ ప్రశ్న అడగటానికే అతని కెలానో అనిపించింది. తనను తాను అవమానించుకొన్నట్లుగా తోచింది తన ప్రశ్న విని దేవయాని ఏమయిపోతుందో ననుకొన్నాడు. ఏమీ కాలేదు. పైపెచ్చు ఆమె ముఖాన తానింతకు ముందెన్నడూ చూడని వికాసవంతమైన చిరునవ్వు మెరిసింది. ఒక విధమయిన విజయ గర్వం ప్రతిఫలిస్తోంది ఆ నవ్వులో.

"ఇందులో అబద్ధం చెప్పవలసిన అవసరమేముందీ? నిజమే! నేను కచుణ్ణి ప్రేమించాను."

ఛెళ్ళున చాచి లెంపకాయ కొట్టినట్లుగా ఉంది, ఆ సమాధానం. నిరలంకారంగా, ఉదాసీనంగా ఉన్నా, ఆమాట అంటున్నప్పుడు దేవయాని కళ్ళు వింతకాంతితో తళుక్కుమన్నాయి.

కొన్నిక్షణాలు యయాతికి నోటమాట రాలేదు. గాయపడిన అహం మనసును నలిపేసింది. "ఛీ! సిగ్గులేనిదానా, ఒకరిని ప్రేమించి, మరొకరిని పెళ్ళిచేసుకోవటానికి నీ మనసెలా ఒప్పింది? ఆడదానివేనా?" ఛీత్కారాలకు అలవాటుపడని దేవయాని, ఈ ఛీత్కారానికి నిటారుగా నిలబడింది. ఆమెకళ్ళు నిప్పులు కక్కుతున్నాయి.

"అవును ఆడదానినే! కాబట్టే, ఇక్కడ నీ భార్యగా నన్నునేను బందీచేసుకున్నాను. అన్యాయమా? ఏమిటి నేను చేసినఅన్యాయం? నన్నుగాక, నా దాసిని ప్రేమించి– ఆమెకోసమే నన్ను పెళ్లిచేసుకొని – ఒకసారి భర్తగా అధికారం సంపాదించుకొన్నాక, భార్యచేత ఏమయినా చేయించవచ్చునని ఆశించిన వ్యక్తివి – నిన్ను– నేనుచేసిన అన్యాయమేమిటి?"

నిరుత్తరుడయిపోయాడు యయాతి

అతనికి తల గిర్రున తిరిగినట్లయింది - అతని ఊహాకందినంత వరకూ రాజవంశ చరిత్రలో ఒకరాణీ-పట్టపురాణీ అయినాసరే రాజుతో ఇలా మాట్లాడటం ఇంతవరకు అసంభవమే!

ఎవరీ దేవయాని? ఈమె సాధారణ స్త్రీలాగ తోచటంలేదు—ఆ సమయంలో— ఆ భంగిమలో - దేవయానిలో ఇంద్రాణి పోలికలు కనిపించాయి యయాతికి. అక్కడ నిలవలేక తన భవనానికి వచ్చేసాడు.

ఆలోచించిన కొద్దీ దేవయాని మాటలలో సత్యం అర్థమయి, అతని మనసు చల్లబడింది. తాను దేవయానిని పెళ్లికి ముందు కాని, పెళ్లి తర్వాత కాని, ఏ నాడూ, ఏ క్షణమూ ప్రేమించలేదు. యాంత్రికంగా సంసార జీవితం గడిపాడు. కలిగిన సంతానం పట్ల ఏ మాత్రం శ్రద్ధ వహించలేదు. ఆ బాధ్యత దేవయాని మీదే పూర్తిగా వదిలేసాడు. ఈనాటి వరకూ దేవయాని తనను మించిన ఉదాసీనతతో ఉందని తెలీలేదు. మరి దేవయాని మరొకరిని ప్రేమించిందని వినేగానే తనకెందుకంత కోపం వచ్చింది? కేవలం భర్తననే అహంకారంతో- ఎంత సంస్కారం ఎన్ని విధాలుగా పొందినా, తర తరాలుగా సమాజంలో జీర్ణించుకుపోయిన ఆచారాలు,ఆత్మను కూడా ఆవరించుకొని, విశితమైన ఆత్మ విమర్శతోకాని వదలవు. చాలాసేపు ఆలోచించి ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి తిరిగి దేవయాని భవనానికి వచ్చాడు యయాతి. అతడిని నవ్వుతూ చూసింది దేవయాని. ఆ నవ్వు అతడి పౌరుషాన్ని ప్రేరేపిస్తున్నట్లుగా ఉంది. ఎంత విచిత్రమైన యువతి? తన ప్రణయ రహస్యం భర్తకు తెలిసిపోయినందుకు ఏమాత్రం బాధపడటంలేదు—సిగ్గుపడటంలేదు. ఎదురు ఏదో సాధించినట్లు ఆనందిస్తోంది! భర్తతో జరగబోయే యుద్ధానికి సర్వసన్నద్ధురాలై ఉన్నట్లుగా ఉంది, ఆమె ధోరణి.

"ఏం? ఇకముందైనా కచుణ్ని స్మరించవద్దని ఆజ్ఞాపించటానికి వచ్చారా పతిదేవులు?"

ప్రతి అక్షరంలో వెటకారం. అణువణువునా తొణికిసలాడే అహంకారం. ఈమె తనను ఏరికోరి ఎందుకు పెళ్లి చేసుకొన్నట్లు?

"అందుకు కాదు."

"మరి దేనికి?"

"మీ తండ్రి బ్రాహ్మణ కన్యవైన నిన్ను క్షత్రియుడనైన నేను పెళ్లి చేసుకోవటం ధర్మమే అని శాసించాడు. సంఘాన్ని శాసించగల బలం ఆయనకుంది. అలాగే, వివాహితురాలివయినా భర్తను వదిలి నువ్వు ప్రేమించిన కచుణ్ని పెళ్లి చేసుకోవటం ధర్మమే, అని శాసించలేడా, మీ తండ్రి?" ఈసారి విభ్రాంతి పొందటం దేవయాని వంతయింది.

యయాతి నోట ఈ రకమైన మాటలు ఆమె ఎన్నడూ ఊహించలేదు. దెబ్బ తగిలిన కొద్దీ శివంగిలా రెచ్చిపోయే దేవయాని ఈ సుహృద్భావ ప్రకటనకు తట్టుకోలేకపోయింది. ఆ మానిని కళ్లలో మొదటిసారిగా కన్నీరు తిరిగింది. ఆ కన్నీరు యయాతి చూడకుండా ముఖం పక్కకు తిప్పుకొంది. ఆ క్షణంలో మొదటిసారిగా దేవయానిపైన జాలి కలిగింది అతనిలో. పైకి దర్పంగా - అహంకారిలా కనిపించే ఈ ఆడదాని హృదయంలో ఉన్నదంతా దుఃఖమే. మాట్లాడకుండా కూచున్నాడు. కొంతసేపటికి దేవయాని మాట్లాడగలిగింది. "నిజమే! నాతండ్రి నా కోసం ధర్మసూత్రాలు మార్చగలడు వరాలు ప్రసాదించగలడు. శాపాలు విధించగలడు. కానీ, సమస్త లోకాలనూ ఉడికించే, సర్వజనులనూ వెంటతిప్పించే రాజకీయాలను మాత్రం మార్చలేడు.

దేవలోకం వదిలి కచుడు మా రాజ్యంలో ఉండిపోలేడు. దేవతలు ఉండనీయరు. నన్ను దేవలోకానికి పంపటం రాక్షస రాజులకీ, మా తండ్రికి ఎవరికీ ఇష్టంలేదు. ఒకవేళ నేను మా తండ్రిని ఒప్పించగలనేమోకాని, నన్ను దేవతలు రానియ్యరు."

"దేవయానీ! నువ్వు ప్రత్యేకించి నన్నెందుకు వివాహం చేసుకొన్నావు?"


దేవయాని అదోక మాదిరిగా నవ్వింది. అప్పటివరకూ విషాదంగా ఉన్నా, ఆ ముఖంలో ఒక వింత శోభ కనిపించింది. కానీ, ఆ నవ్వులో కుత్సితం ఉంది. ఆ కళ్లలో పట్టరాని అసహనం జ్వలిస్తోంది.

"కచుడు ఎలాగూ నాకు దక్కడని మనసు మార్చుకొని నిన్ను ప్రేమించాను. ఏం? అలా జరగకూడదా? కవులు అమర ప్రేమని గానం చేసుకోవచ్చుకాని, నిజ జీవితంలో ప్రేమలు సందర్భాన్ని బట్టి మారిపోవడం సహజమే కదా! ఏం? నువ్వు నన్ను ప్రేమించటం లేదా?"

ఈ ప్రశ్న అడుగుతున్న ఆమె కళ్లలో ప్రేమ లేదు. తీక్షణంగా అతడిని చూస్తున్నాయి. "మా తండ్రి వరాలూ ప్రసాదించగలడు, శాపాలూ విధించగలడు-" అన్న మాటలు అతని మనసులో మెదిలాయి. మాట్లాడకుండా వచ్చేసాడు. వెనుక నుంచి దేవయాని నవ్వును అతడి చెవులు తప్పించుకోలేక పోయాయి.

ఏమిటీ దేవయాని? ఆమె మనసులో కచుడంటే ఎంత ప్రేమ? కానీ, ఈ పగ? అమృతమయమైన ప్రేమ, విషపూరితమైన పగ, ఒకే మనసులో చోటు చేసుకోగలవా?

దౌవారికుడు వచ్చి ఇంద్రాణి పంపిన దేవకన్య దర్శనానికి వచ్చిందని చెప్పాడు.



ఇంద్రసింహాసనం

వెంటనే ప్రవేశ పెట్టమని చెప్పాడు యయాతి. నేరుగా తన అభ్యంతర మందిరంలోకే పంప మన్నాడు. దేవకన్య లోపలికి వచ్చి నమస్కారం చేసింది. తన శయ్యకు సమీపంలోనే ఆమెకు ఆసనం చూపించాడు కూర్చుంది.

"మహారాజా! మీ కోక శుభవార్త! శర్మిష్ఠ విడుదల పొందింది."

సంభ్రమానందాలతో "విడుదలపొందిందా! ఎలా సాధించావు దీనిని?" అన్నాడు.

దేవకన్య కొంత గంభీరంగా "అది వివరించవలసిన అవసరం లేదు మహారాజా! కానీ, మీరు చాలా నిగ్రహంతో మసులుకోవాలని ఇంద్రాణిగారి సూచన" అని నమస్కరించి వెళ్ళిపోయింది. ఆమెను మరే విధంగానూ ప్రశ్నించలేకపోయాడు యయాతి. ఆమె ఇంద్రాణి గూఢచారిణి. తనకు మేలు చేయటానికి ఇంద్రాణి పంపగా వచ్చింది. అంచేత సాధారణ గూఢచారిణులను నిర్బంధించగలిగినట్టు ఆమెను నిర్బంధించలేక పోయాడు.

శర్మిష్ఠ విడుదల పొందిందని తెలిసిన తర్వాత ఒక క్షణం కూడా ఆమెను చూడకుండా ఉండలేక పోయాడు యయాతి. పరిచారికల ద్వారా శర్మిష్ఠ దేవయాని భవనంలోనే ఉందని తెలుసుకొని కొంత నిరుత్సాహ పడినా, అప్పటికప్పుడే పరిచారికల సహాయంతో సర్వాంగసుందరంగా అలంకరించుకొని, దేవయాని మందిరానికి వెళ్ళాడు. ఈసారి కూడా ముందుగా వర్తమానం పంపకుండానే వెళ్ళాడు. తాను వస్తున్నట్టు తెలిస్తే దేవయాని శర్మిష్ఠను ఎక్కడైనా దాచేస్తుందేమోనని భయపడ్డాడు. తాను చెప్పకుండా వచ్చినా ఈసారి భవనమంతా తీర్చిదిద్దినట్టు ఉంది. ముత్యాల తోరణాలు గుమ్మాలకు వేలాడుతున్నాయి. భవనమంతటా చిలకరించిన పన్నీరు, లోపలికి అడుగు పెట్టగానే కమ్మని పరిమళాన్ని అందిస్తోంది. బంగారు ఆసనాలన్నీ కొత్తగా మెరుగు పెట్టినట్టు ధగ ధగ లాడుతున్నాయి. ఆసనాలలోని మెత్తని దిండ్లు పైతొడుగులపై చక్కని చేతిపని చూడముచ్చటగా ఉంది. మొత్తం మీద ఆ భవనమంతటా ఏదో అనురాగపూర్ణమయిన అమృత హస్తస్పర్శ కనిపిస్తోంది. ఒక విచిత్రమయిన హాయితో నలువైపులా చూసుకొంటూ దేవయాని అభ్యంతర మందిరంలోకి వచ్చాడు. పరిచారికలు కోరినవి అందిస్తూ ఉండగా అద్దం చూసుకొంటూ తనను తాను అలంకరించుకొంటూంది దేవయాని. శర్మిష్ఠ నిరలంకారంగా ఆ పక్కనే మరొక ఆసనం పైన కూచొని, దేవయాని అడిగిన దానికి క్లుప్తంగా సమాధానం చెప్తోంది.

చాలా రోజుల తర్వాత శర్మిష్ఠను చూడగానే, యయాతి హృదయం ఎగిసిపడింది. అప్పటి కప్పుడు ఆమెను తన రెండు చేతులలో బంధించి హృదయానికి చేర్చుకోవాలనే తపనను, అతిప్రయత్నంమీద నిగ్రహించుకొన్నాడు. అతని పాదాలు నేలమీద ఆనటం లేదు—భీకర శాత్రవ సేనను నిర్భయంగా ఎదుర్కోగలిగే అతని శరీరం ఆ క్షణాన నిలువునా వణికింది. శర్మిష్ఠ ఒక్కసారి యయాతి వైపు తలెత్తి చూసింది. ఎన్నో మెరుపులు తన గుండెల మీదకు విసిరినట్టయింది అతనికి. అంతే! ఆ తరువాత శర్మిష్ఠ మళ్ళీ తలెత్తలేదు. అక్కడి నుంచి లేచిపోనూలేదు. ఏమీ జరగనట్టు అసలు యయాతి ఉనికినే గుర్తించనట్టు నవ్వుతూ దేవయానితో మాట్లాడుతూనే ఉంది. చాలా కాలం నిర్బంధంలో ఉండటంవల్ల పాలిపోయిన ముఖంలో ఆ నవ్వు గ్రీష్మ ఋతువులో అపురూపంగా మెరిసిన మెరుపులా వుంది.

శర్మిష్ఠలో ఈ తిరస్కారం యయాతి

కొత్త కరెంటు కారు

ప్రత్యామ్నాయ శక్తికోసం జరుగుతున్న కృషిలో పశ్చిమ జర్మనీ ఆటోమొబైల్ పరిశ్రమ చెప్పుకో తగినంత అభివృద్ధి సాధించింది. మిథనాల్‌తో నడిచే కార్లను తయారు చేసి ప్రజలకు అందించారు. సరుకుల రవాణా కోసం విద్యుత్ వాహనాలను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం కొత్తగా ప్రయాణీకుల కార్లపై పరిశోధనలను జరుపుతున్నారు. ఈ కార్లలో కొత్తరకం నికెల్ ఐరన్ బ్యాటరీలను వుపయోగిస్తారు. ఇవి కేవలం 13 సెకండ్లలో 50 కి.మీ. వేగాన్ని పుంజుకోగలవు. అయితే ఈ కార్ల అత్యధిక వేగం 100 కి. మీ. మాత్రమే వుంటుంది. ప్లగ్‌సహాయంతో బ్యాటరీలను రీచార్జి చేసుకొనవచ్చును.

ఊహకందనిది నివ్వెరపోయి చూసాడు. అదే సమయంలో దేవయానిని కూడా అంత ఆశ్చర్యంగానూ యయాతిని చూసింది. ఆ చూపులను చూసిన శర్మిష్ఠ మనసులో ఏ భావ సంచలనం చెలరేగిందో, ఆమె ముఖంలో బయట పడలేదు. ఆమె దేవయానినే చూస్తోంది. నవ్వుతూనే ఉంది.

21

మహిష్మతీపురంలో రాజభటులు ఒక యువకుడిని బంధించి తీసుకువెళ్తున్నారు. ఆ యువకుడి ముఖంలో అగ్ని తేజస్సు వుంది. తనను బంధించారని కాని, విచారణ జరపబోతున్నారని కాని, అతని ముఖంలో విచారం ఏ కోశానాలేదు. తనను బంధించిన వారిని అనుగ్రహిస్తున్నట్లు దర్జాగా వారి వెంట నడుస్తున్నాడు. రాజభటులు అతడిని రాజు ముందు ఉంచారు. రాజైన నిషధుడు విచారణ ప్రారంభించబోతూ, "నువ్వెవరు?" అని అడిగాడు.

"నేను అగ్నిని" అన్నాడతను. అదిరి పడ్డాడు నిషధుడు అప్పటికే అతనికి గుండెలో దడ బయలు దేరింది.

"నువ్వు అగ్నివా? ఇంత చిన్నవాడివి!" అన్నాడు నమ్మలేక. అతడి ముఖంలో అగ్ని తేజం చూసి నమ్మకుండా ఉండలేక ...

"వైశ్వానర వంశంలో వాడిని. ఆగ్నేయ లోకపాలకుడి కొడుకుని. అగ్నిని" అన్నాడు అతడు.

అప్పటికి నిషధుడికి విషయం అర్థమయింది. ఇతడు అగ్ని కొడుకై ఉంటాడు. వైశ్వానరవంశం విశ్వమంతటా శాఖోపశాఖలుగా వ్యాపించి వుంది. అందరూ తాము అగ్నులమనే చెప్పుకొంటారు.

ఈ అగ్నిపైన ఆరోపించబడిన నేరం— నగరంలోని స్త్రీలతో ఇష్టం వచ్చినట్లు విహరిస్తున్నాడని—

"ఇది అన్యాయం కాదా!" అన్నాడు నిషధుడు జంకుతూనే.

"ఏది అన్యాయం? స్త్రీపురుషు లిద్దరికీ ఇష్టమయినపుడు ఎలా తిరిగినా తప్పులేదు. మా స్వర్గలోకంలో అంతే!"

"మీ స్వర్గం మాట ఏమో కాని, మా భూలోకంలో అలా ఉండదు. మొగవాళ్ళు శాస్త్రోక్తంగా పెళ్లి చేసుకున్న స్త్రీలతోనే ఆనందించాలి. పోషించుకునే శక్తి వుంటే ఇద్దరినైనా, ముగ్గురినైనా, వింతమందినైనా పెళ్ళి చేసుకోవచ్చును కాని, పెళ్ళి చేసుకోకుండా పరస్త్రీలతో తిరగకూడదు. అది నేరం. నిన్ను శిక్షించవలసి ఉంటుంది."

"ఆ! ఏమిటి? నన్ను శిక్షిస్తావా? ఎంత సాహసం? నేను తలుచుకొంటే, మా అగ్నిలోకంలో అగ్నిజ్వాలలన్నీ నీ రాజ్యాన్ని..."

గడగడ వణకిపోయాడు నిషధుడు. ఇంక బింకంగా వుండలేకపోయాడు. సింహాసనం దిగి అగ్ని దగ్గరకు వచ్చేసాడు. భటులను కోప్పడుతూ తానే అతని సంకెళ్ళు విప్పేసాడు. అగ్నిని తనే స్వయంగా తన సింహాసనం మీద కూచోబెట్టి తాను పక్కన మరో సింహాసనం మీద కూచున్నాడు. రెండు చేతులూ జోడించి ప్రాధేయ పూర్వకంగా మాట్లాడటం మొదలు పెట్టాడు—

"అగ్నిగారూ! మీరు మహానుభావులు. నాబోటివారిపైన కోపగిస్తే ఎలా చెప్పండి? మీరు తలుచుకుంటే చేయలేనిదేముంది? మీ అగ్ని జ్వాలలు నా నగరం మీద కురిపించకండి. నన్ను పదవీభ్రష్టుణ్ని చెయ్యకండి. ఈ పురానికి రాజుగా మరో పదికాలాలపాటు పరిపాలించనీయండి. నా ప్రత్యర్థులున్నారు— ఎలాగైనా ఈ రాజ్య పదవి కాజెయ్యాలని చూస్తున్నారు. వాళ్ళు గనుక ఈ నగరంలోకి అడుగు పెడితే, మీ అగ్ని జ్వాలలు వాళ మీద కురిపించండి. వాళ్ళకు ఏ పదవీ దక్కనీయకండి."

అగ్ని పరమ గంభీరంగా ఆ ప్రార్థన విన్నాడు చేయెత్తి అభయమిచ్చాడు.

"నీ పదవికేమీ భయంలేదు — పదికాలాల పాటేంఖర్మ! నూరు కాలాలపాటు ఈ పదవిలో నువ్వే వుంటావు. నీ ప్రత్యర్థులను నామరూపాలు తెలియకుండా నుసి చేస్తాను. మరి, నాకేం ప్రత్యుపకారం చేస్తావు?"

"చిత్తం! చిత్తం! సెలవీయండి" అన్నాడు నిషధుడు పొంగిపోతూ.

"ఇంక మీదట నీ రాజ్యంలో స్త్రీలు జారిణులైనా దోషం లేదని శాసనం చెయ్యి."


"చిత్తం-చిత్తం"


అప్పటికప్పుడు నిషధుడు తన భటులను పిలిపించాడు.

"ఈ రాజ్యంలో స్త్రీలు జారిణులైనా దోషులు కారు" అని దండోరా వేసి ప్రజలనందరినీ ఆ విధంగా శాసించమని చెప్పాడు. భటులు ఆ విధంగానే దండోరా వేసారు అగ్ని తాను అభయమిచ్చినట్లుగానే, ప్రత్యర్థులను మహిష్మతి వైపు తిరిగి చూడనీయలేదు.

త్వరలోనే ఈ అగ్ని ప్రతిభ భూలోకంలో అందరికీ తెలిసి పోయింది ఇతడు ఆగ్నేయ లోకపాలకుడైన అగ్ని కొడుకు. తండ్రి ఇతడు ఏం చెపితే అది వింటాడు. ఆ అగ్నికి ఇంద్రాణి అండ వుంది. ఎప్పటికైనా త్రైలోక్య పాలకుడు ఇంద్రుడే! అగ్నికి అటు నహుషుడి దగ్గిరా, ఇటు ఇంద్రాణి దగ్గరా పలుకుబడి వుంది. ఇద్దరికీ అగ్ని సహకారం కావాలి.

(ఇంకా ఉంది)





మనిషి మనసు

విన్నకోట సుశీలాదేవి

అప్సరా ఫ్యాన్సీ ఎంపోరియమ్ ముందు సైకిల్ దిగాడు రాజారావు! సైకిల్ స్టాండువేసి లోపలకు వెళ్ళాడు!

క్రింద ఖరీదైన కార్పెట్లు, పైన ట్యూబులైట్లు, ఫ్యాన్లు. రాజారావుకి అంతటి ఖరీదైన షాపుల్లోకి రావడం ఇష్టంవుండదు!

అదీగాక తను కొనే రెండు గాజు గ్లాసులకు ఏక్కడైతే ఏం ?

కాని ఇక్కడ సరసమైన ధరలకి ఇస్తారని పక్కింటావిడ ప్రమీలతో చెప్పిందిట! అప్పటి మంచి ప్రమీల ఇక్కడే తీసుకోమని ఒకటే గొడవ!

ఆ పక్కింటావిడ ఏలా చెప్పిందో గానీ ప్రమీల కనుక ఈ షాపునీ, ఈ ఆర్భాటాన్నీ చూపిందంటే ఖచ్చితంగా ఇక్కడికి రావద్దనే అంటుంది.

ఈసారి ప్రమీలని వెంటబెట్టుకొని వస్తే సరి...

"ఏం కావాలి సార్!"

ఆ మాట విని ఉలిక్కిపడి— "గ్లాసులు గాజుగ్లాసులు!" అనడిగాడు రాజారావు!

కుర్రాడు గ్లాసుల దొంతర్లు తీసుకొచ్చి రాజారావు ముందు పేర్చాడు!

రాజారావు వాటి ధరలు అడుగుతూ తక్కువధరలో మంచిగ్లాసులు వస్తాయేమోనని చూస్తున్నాడు!

ఇంతలో,

"రండమ్మా! రండి!"

అంటూ షాపు యజమాని ఎవర్నో ఆహ్వానిస్తుండటం విని రాజారావు తల తిప్పి చూశాడు!

అతని కళ్ళు చెదిరిపోయాయి!

అప్పుడే కారు దిగి మెల్లగా మెట్లెక్కి వస్తోంది ఒక అపురూప సౌందర్యవతి!

ఆవిడ షాపులోకి రాగానే ఒక్కసారి కోటితారలు వెలిగినట్లయింది! అందరూ దిగ్భ్రాంతిగా ఆమెవేపే చూస్తున్నారు!

ఆవిడ సరాసరి వచ్చి రాజారావు ప్రక్కనే నిలబడింది. రాజారావు ఖంగారుపడిపోయాడు.

షాపు యజమాని ఆవిడ దగ్గరికి పరిగెట్టుకు వచ్చి—

"ఏం కావాలమ్మా?" అనడిగాడు వినయంగా.

"మంచి డిన్నర్ ప్లేట్లు కావాలి" అంది.

"అలాగేనమ్మా" అని "చూపించరా" అని కుర్రాళ్ళకు పురమాయించాడు.

కుర్రాళ్ళు గబగబా రకరకాల ప్లేట్లు చూపించసాగారు.

ఆవిడ వాటిని పరిశీలిస్తోంది.

రాజారావు ఆమెవేపు తీరగా చూశాడు.

ఆమెకి దాదాపు పాతికేళ్ళ వయసుంటుంది. గులాబీ రంగు శరీరం. జరీ పని చేసిన ఆలివ్ గ్రీన్ ఫారిన్ నైలెక్స్ చీర, గ్రీన్ స్లీవ్‌లెస్ బ్లౌజు, పెద్ద ముడి, మెడలో ముత్యాలదండ, ఎడమ చేతిలో హ్యాండ్‌బ్యాగ్, పైన మడతవేసి గులాబీరంగు స్వెట్టర్, ఆమె శరీరంమీద నుండి వస్తున్న పరిమళం పరిసరాల్ని మత్తెక్కిస్తోంది!

అంత అందమైన స్త్రీని చూడడం అదే ప్రథమం రాజారావుకి, అందులోనూ అంత దగ్గరగా! ఆ అందాన్ని తనివితీరా చూడాలని వుంది. కాని సభ్యత అడ్డు వస్తోంది.

"ఏమండీ! వీటిలో ఏవి బాగున్నాయంటారూ?" రాజారావు వేపు చూసి అడిగింది.

ఆ మాటకి రాజారావు తడబడిపోయాడు.

తననేనా అడిగింది. అనుమానంగా చుట్టూ చూశాడు. ఆవిడ ప్రక్కనెవ్వరూ లేరు.

"మిమ్మల్నే!" అంటూ నవ్వింది చిన్నగా.

"నన్నేనా! ఆ... ఇవిగో... ఇవి బాగున్నాయండి!" అంటూ తెగ కంగారుపడిపోతు చేతికి వచ్చింది చూపించాడు.

ఆవిడ రాజారావు చెప్పినవే ప్యాక్ చేయించుకుని వెళ్ళింది.

రాజారావు వెనక్కి తిరిగి చూశాడు.

ఆవిడ ఒయ్యారంగా నడుచుకుంటూ వెళ్ళి కారులో కూర్చుంది.

కారు కదిలిపోయింది.

షాపంతా ఒక్కసారి చీకటయినట్లనిపించింది.

రాజారావుకి ఎందుకో చెప్పరాని దిగులు కలిగింది. చేతికందిన గ్లాసుల్ని ప్యాక్ చేయించుకుని బయటికి వచ్చాడు.

నేలమీద కారు గుర్తులు కన్పించాయి.

అటువంటి సౌందర్యవతి ప్రక్కనకూర్చుని ఆ అందమైన కారులో వెడుతుంటే అంతకంటే అదృష్టం ఏం వుంటుంది.

బరువుగా నిట్టూరుస్తూ సైకిలు తీసుకుని ఇంటికి వచ్చాడు. వరండాలో సైకిలు పెట్టి స్టాండు వేశాడు.

ఆ చప్పుడు విని ప్రమీల తలుపు తీసింది.

రాజారావు లోపలికొచ్చాడు. చెప్పులు మూలగా విడిచి కుర్చీలో కూర్చున్నాడు.

ప్రమీల ఒకచేత్తో మంచినీళ్ళు, ఒకచేత్తో కాఫీగ్లాసు పుచ్చుకుని వచ్చింది.

"తీసుకోండి !"

రాజారావు తలెత్తి ప్రమీలవేపు చూశాడు. ప్రమీల నల్లగా, కొద్దిగా లావుగా వుంటుంది. రాజారావు మనస్సులో ఆ యువతి మెదిలింది.

ఈ ప్రమీలని తనెలా చేసుకోగలిగాడు ? తన భార్య ఇంత అనాకారని ఆవిడకి తెలిస్తే ఆవిడ ఏమనుకునేది.

కాఫీగ్లాసు అందుకున్నాడు. ప్రమీలముఖం లోకి చూడలేక తలదించుకుని మెల్లగా కాఫీ త్రాగసాగాడు.

"ఏమండీ మీస్వెట్టరు సగంపూర్తయింది. బాగుందా ?" ప్రక్కనస్టూలుమీద పడేసిన స్వెట్టరుని తీసి అతనికి చూపించింది.

రాజారావు మాట్లాడలేదు.

ఆ క్షణంలో ఆ యువతి చేతి మీద వేసుకున్న స్వెట్టరు గుర్తుకువచ్చింది.

రాజారావు గ్లాసు ఖాళీచేసి క్రింద పెట్టాడు.

"ఏమండీ ! ఇవ్వాళ మన తోటకూర మొక్కలు వచ్చాయండీ !" ఉత్సాహంగా చెప్పింది ప్రమీల.

కాని ఆ వార్త రాజారావులో ఎటువంటి చలనమూ కలిగించలేదు.

ఇదే మరోకప్పుడైతే ఈవార్త విని చాలా సంతోషించేవాడు. ఒక విధంగా చెప్పాలంటే గింజలు పెట్టి, రోజూ వాటికి నీళ్ళు పోసింది అతడే!

"ఆ కీర్తి అంతా మీదేనండోయ్!" అంది ప్రమీల నవ్వుతూ.

రాజారావు అప్పటికీ మాట్లాడలేదు. ఇన్నాళ్ళూ ఏదో పెద్ద ఘోరం చేసినట్లు బాధపడ్డాడు.

అదీకాక ఇందాకట్నించీ అతని మనస్సుని తొలుస్తున్న ప్రశ్నకి సమాధానం యిప్పుడు హఠాత్తుగా స్ఫురించింది.

ఆ షాపులో అందరుండగా ఆమె తన ప్రక్కనే వచ్చి ఎందుకు నిలబడింది!

నిలబడ్డమే కాకుండా తనని సలహా కూడా అడిగింది. ఎందుకని!

తను చాలా ప్రత్యేకంగా కన్పించివుంటాడు. తన అందం పర్సనాలిటీ ఆవిడ్ని ఆకర్షించి వుంటాయి. అసలు తను కార్లల్లో తిరిగి, మేడల్లో ఉండతగ్గవాడు.

ఈ చాలీచాలని జీతం, ఈ నల్లటి భార్య ఇదికాదు తన జీవితం.

"ఏమండీ ! లేచి స్నానం చేసి రండి. వడ్డిస్తున్నాను."

ప్రమీల వంటింట్లోంచి కేకపెట్టింది.

రాజారావు స్నానంచేసి టేబిల్ ముందు కుర్చీలో కూర్చున్నాడు.

ప్రమీల కంచంలో కూరలు వేసింది. వేస్తూ కూరలమ్మి దగ్గర ఆ కూరలు ఎంత చవగ్గా కొన్నదో, ఎన్నిడబ్బులు మిగిలాయో చెప్తోంది.

రాజారావు ఆ మాటలు వినడంలేదు.

"అవునూ ! నాకు తెలీకడుగుతాను. గ్లాసులు రెండు తెమ్మంటే అన్ని తెచ్చా రెందుకు? మీకుబొత్తిగా పొదుపు తెలీదండీ."

ప్రమీల గొంతులోని కరకుదనం రాజారావుకి చికాకు కలిగించింది.

ఆ యువతి గొంతు ఎంత తియ్యగా వుంది !

చారు వడ్డిస్తున్న ప్రమీల చేతులవేపు చూశాడు. మోటుగా, అసహ్యంగా వున్నాయి.

ఆ యువతి చేతులు ఎంతో సున్నితంగా

సముద్రం అట్టడుగు నుండి నూనె

కాస్పియన్ సముద్రం నూనె, సహజవాయువులకు కాణాచి. ఈ సముద్రం లోపల వివిధ లోతుల్లో వందకు పైగా నూనె, సహజవాయువు నిధులు వున్నాయి. సోవియట్ నూతన కట్టడం 'షెల్ఫ్' మూలంగా సముద్రంలో 200 మీటర్ల లోతున గూడా నూనె అన్వేషించడానికి వీలు కలిగింది. ఈ వేదికనుండి డజనుకు పైగా నూనె బావుల త్రవ్వకం సాధ్యమైంది.

సోవియట్ యూనియన్‌లో సముద్రం నుండి నూనెను వెలికి తీయడానికి సంబంధించి శతాబ్దన్నర చరిత్ర వుంది. అజర్‌బైజాన్ రాజధానీ నగరం బాకూలో 1824లో సముద్రతీరంలో నూనె బావులు త్రవ్వబడినాయి. ఈ శతాబ్ది ఆరంభంలో సముద్రంలో మొదటిసారిగా రిగ్గులు ప్రత్యక్షమైనాయి. ఈ రిగ్గులు కలపతో చేయబడి, తొలుత క్రరవేదికలపై అమర్చబడి, పిమ్మట అగాధజలాలలోకి దింపబడినాయి. అగాధ జలం నుండి నూనెను వెలికి తీయడానికి ఆధునిక యంత్రాలు, సాంకేతిక విజ్ఞానం వీలు కల్పిస్తూ వుంది. నూనె రిగ్గులు సముద్రంలో జలాలలో అట్టడుగునకు చొచ్చుకపోతున్నాయి. నేడు సముద్ర మధ్యంలో ఒక నగరానికి నగరమే వెలిసింది.

అజర్ బైజాన్ తీరంలో దీవుల నుండి తుర్క్‌మేనియా తీరం వరకూ ఉక్కు గొలుసును వేయాలన్న నూనె నిపుణుల కల నిజం అవుతూ వుంది. దీని క్రిందగల అగాధ జలంలో నూతనంగా నూనె క్షేత్రాలు కనుగొనబడ్డాయి.

కాంటినెంటల్ షెల్ఫ్‌లోని సహజసంపదల అభివృద్ధికి ఆసక్తిగల, అనేక దేశాలతో సోవియట్ యూనియన్ సహకారం నెరుపుతూ వుంది. 'పెట్రో బాల్టిక్' కార్యక్రమాన్ని అనుసరించి పోలిష్ షెల్ఫ్‌లో జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, పోలెండ్, సోవియట్ యూనియన్ కలిసి పనిచేస్తున్నాయి. సఖాలిన్ షెల్ఫ్‌లో నూనె అన్వేషణకు జపాన్ సంస్థ 'సెదెకో'తో ఒప్పందం కుదిరింది. ఈ కృషి ముమ్మరంగా సాగుతూ వుంది. ఫ్రాన్సు, జపాన్, ఫిన్‌లాండ్ తదితర దేశాలతో సైతం సోవియట్ యూనియన్‌కు ఒప్పందాలు వున్నాయి.

అందంగా వున్నాయి. ఒక్కసారి ఆ చేతుల్ని స్పృశిస్తే ఎంత బాగుంటుంది. కాని తన కంత అదృష్టమా ?

రాజారావు కంచంలో చెయ్యి కడిగేసుకుని లేచి వెళ్ళిపోయాడు.

ప్రమీల అతనివేపు తెల్లబోయి చూసింది.

రాజారావు సరాసరి గదిలోకివెళ్ళి మంచం మీద పడుకున్నాడు.

ఆ యువతి రేపుకూడా కన్పిస్తే ఎంత బాగుండును. ఆమెకు పెళ్ళయిందో లేదో! బహుశ అయివుండదు. ఆమెను తను పెళ్ళి చేసుకుంటే! కాని ప్రమీలని ఏం చెయ్యాలి ? ఆఁ ఏదోవంకన విడాకులిస్తే సరి.

క్షణంలో అతని ఆలోచనలు ఎంతో దూరం వెళ్ళాయి.

ప్రమీల మంచినీళ్ళతో మరచెంబు తీసుకొచ్చి టేబిల్‌పై పెట్టింది. తిరిగి వంటింట్లోకి వెడూతూ—

"ఏవండోయ్ ! ఇవ్వాళ శేఖరం గారు

మనిషి-మనసు

వచ్చారండీ!" అని అంది.

ఆ మాటలతో రాజారావు వులిక్కిపడ్డట్టయ్యాడు. శేఖరం, తన ఫ్రెండు...... లక్షాధికారి.

అతడికి ప్రమీలంటే చాలా అభిమానం. ఎప్పుడూ తనతో అంటుంటాడు.

"ప్రమీల లాటి భార్య లభించడం నీ అదృష్టంరా!" అని.

వచ్చినప్పుడల్లా ప్రమీల కోసం పువ్వులో, స్వీట్సో, పళ్ళో ఏదో ఒకటి తెస్తుంటాడు.

శేఖరం తన కంటే చాలా అందంగా వుంటాడు. ఖరీదైన బట్టలు వేస్తాడు. కార్లో తప్ప కింద అడుగు పెట్టడు.

ప్రమీలతో మాట్లాడుతూ ఒక్కొక్కసారి ప్రక్కన తను వున్నదికూడా గుర్తించడు.

శేఖరం మాటలు, అతని ప్రవర్తన తనకు కంపరం కలిగిస్తాయి.

తన ఎదురుగానే ప్రమీలకి కానుకలివ్వడం మాట్లాడటం...

ఎంత ఫ్రెండయినా తను సహించలేకపోయాడు.

అందుకే ఈ మధ్య అతనితో మాట్లాడ్డం తగ్గించాడు కూడా.

ఇవ్వాళ ఎందుకొచ్చాడో?

హఠాత్తుగా అన్పించింది.

ప్రమీల కూడా అతన్ని అభిమానిస్తోందేమో! ఆ ఆలోచనే భరించలేకపోయాడు.

పైన ఫ్యాను తిరుగుతున్నా రాజారావుకి చెమటలు పట్టాయి.

ప్రమీలవచ్చి రాజారావు మంచం మీద ప్రక్కన కూర్చుంది

రాజారావు నుదుటిమీద చెయ్యి వేసి "ఏవండీ ! ఒంట్లో బాగాలేదా, సరిగ్గా భోజనం కూడా చెయ్యలేదు" అని అడుగుతోంది.

"ఈ గ్లాసుడు పాలయినా త్రాగండి" అంటూ గ్లాసు నోటి కందించింది.

రాజారావు గటగటా త్రాగేశాడు

ప్రమీల తన కొంగుతో అతని ముఖం తుడిచింది.

"ఏవండీ ఒక విషయం చెప్పనా ! మీకు కోపం వస్తుందేమో" మెల్లగా అంటోంది.

రాజారావు గుండె దడదడ లాడింది. ఏం చెప్తుంది.

శేఖరం అంటే తన కిష్టమంటుందా ! అతన్ని విడిచి వుండలేనంటుందా!

రాజారావు శరీరం సన్నగా కంపిస్తోంది.

"శేఖరం గారిని ఇక మనింటికి రావద్దని చెప్పేశానండీ. మీ ఫ్రెండుని అలాఅన్నందుకు మీరేమనుకున్నాసరే! అబ్బ, ఆ మాటలు, చూపులు చూస్తోంటే ఒళ్ళు మండుతుంది. ఎంత డబ్బు, అందం వుంటేమాత్రం ..."

ప్రమీల ఏదేదో చెప్తోంది.

రాజారావు హాయిగా నిట్టూర్చాడు. గుండెలమీద నుంచి పెద్దబరువు దింపినట్లుయింది. మనస్సు, శరీరం ఆనందంతో పొంగిపోయాయి.

ప్రమీలచేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

ఇప్పుడు ఆ చేయి ఎంతో అందంగా కన్పించింది.

ఆ చేతిని పెదవుల దగ్గర వుంచుకుని చిన్నగా ముద్దు పెట్టుకున్నాడు రాజారావు.

మండే ఎండలు!

K.V.రామ్*


కాఫీ చల్లగా వుందా? ఒక్క నిమిషం ఎండలో పెట్టు కాస్తా నుండుంది!
?!
"సమ్మర్ స్పెషల్" క్రాఫన్నావ్?... ఇదం టోయ్యస్!
హాబ్బ! ఈ యెండల్లో తిరగాలంటే కష్టంగా వుంది! ఊటీ కి పోయి అడుక్కుందాం మావాఁ!!
మర్యాదగా చెప్పులు, గొడుగు అక్కడ పెట్టి పో!...
ఛీ... ఛీ... వెధవ తారు- కారు ఇరుక్కుపోయింది! ఇప్పుడెలా చెప్మా!!
బుర్ర్...
బుర్ర్...ర్
బుర్...
సుబ్రావ్! ఇది ఆఫీసా? చాకిరేవా?!
సారీ సార్! ఇప్పుడే సిటీ బస్సు దిగా!

అరుణభాస్కరుడు పశ్చిమాకాశాన నిలిచాడు. తనను కరిగించి తనలోకి లీనం చేసుకునే సంధ్య కోసం కాచుకుని వున్నాడు.

సంధ్యాదేవి కోసం కాచుకున్న సూర్యుడిలా ప్రియురాలు రమ్య కొరకు వీక్షిస్తూ చెట్టు క్రింద కూర్చున్నాడు శ్రీకాంత్.

శ్రీకాంత్ మరోసారి వాచ్ చూశాడు. తను వచ్చి గంటకు పైగా అయింది. రమ్య ఎందుకు ఆలస్యం చేసినట్లు! అని తలుస్తూ శ్రీకాంత్ ... పార్కుకు వస్తున్నవారిలో రమ్య కనబడుతుందేమోనని ఆశగా చూస్తున్నాడు.

ఎప్పుడూ చూసే రమ్య రాక కోసం ఎందుకు ఇంత ఆతృత పడుతున్నాడు! ఈ కలయిక కోసం ఎందుకు తపించిపోతున్నాడు? ప్రొద్దున్న టిఫిన్ చేసినా మధ్యాహ్నానికి ఆకలి వేసినట్లు ఏ పూట



కాపూట రమ్యను చూడకుండా వుండలేకపోతున్నాడు.

'అంటే !!'

రమ్యను అంతగా ప్రేమిస్తున్నాడన్నమాట. రమ్య రమ్మలా రక్తంలో కలిసిపోయి శరీరమంతా వ్యాపించిపోయింది. అణువణువులో నిలిచిపోయింది. ఒక్కొక్కసారి ఆ ప్రేమకు తట్టుకోలేడు. ఆ ప్రేమ ఉద్రేక పరుస్తుంది. కలవరపెడుతుంది. తీయని బాధ కలుగుతుంది.

ప్రక్కింటి గోడ దూకి వెళ్లి రమ్యను తెచ్చుకోవాలనిపిస్తుంది. రమ్య దూర దూరంగి వుండి మురిపిస్తూ వూరిస్తూ ఆనందపడుతుంది. అలాటి రమ్యను స్వంతం చేసుకునే మధుర ఘడియ ఎప్పుడో! ఆ రోజు కోసం నిరీక్షిస్తున్నాడు శ్రీకాంత్.

దూరాన గులాబి రంగు చీర కనపడింది. శ్రీకాంత్ కళ్లు మిల మిల మెరిశాయి. ముఖంలో సంతోషం స్పష్టమైంది. హృదయం వింతగ స్పందించసాగింది.

రమ్య రమ్యంగ వుంటుంది. పొత్తిళ్లలోని పాపాయి, ముద్దుగ నల్లటి జుట్టుతో చందమామలా కనుపించగా, మళ్లీ — మళ్లీ అమ్మాయే పుట్టిందని మరచిపోయి చిన్నారి కూతురుకు రమ్య అని పేరు పెట్టుకున్నారు నాగయ్య.

రమ్య అటు ఇటు చూడక చకచకమని



వస్తూంది. ఆ నడకలో వయ్యారంకంటే అల్లరే ఎక్కువగ వుంది. అబ్బాయిలా తేలిగ్గా నిర్భయంగ అడుగులు వేస్తుంది. పొడుగాటి జడ ముందుకే పడివుంది. పుస్తకాలు, టిఫిన్ బాక్స్ వున్న బాగ్ భుజాన వ్రేలాడుతూంది. నేరుగ వచ్చి శ్రీకాంత్ కెదురుగ కూర్చుంది.

కమిలిన కమలంలా వుంది. తల చెదిరివుంది. ముఖాన పౌడరు లేదు. నుదుట ప్రొద్దుట పెట్టిన చుక్క కనపడీ కనపడక వుంది. కాటుక పెట్టని కళ్లు తెల్లగా, నిర్మలంగా వున్నాయి. సన్నని పొడుగాటి ముక్కు అతి నాజూగ్గా వుంది. తడారి పోయిన బాల్యం వీడని అధరాలు.

ప్రేమిస్తున్న అబ్బాయిని కలుసుకునే ప్రియురాలు, ప్రత్యేకంగ అలంకరించుకున్న ప్రయత్నమే లేదు. అలాటి రమ్యను చూస్తే శ్రీకాంత్‌కు ఎంతో ఇష్టం. ఆమెలో బాల్యం ఇంకా పోలేదు. కౌమారంలో వుండే పొగరుతో అబ్బాయిలా తమాషాగా అగుపిస్తుంది. చిరు దరహాసాన్ని కనపడనీయక "ఆలస్యంగ వచ్చావ్!" అన్నాడు.

"కావాలనే వచ్చాను!"

"ఎందుకు?"

"మీ ఇంటికి సరోజ వచ్చింది."

"వచ్చింది. కాని నాకోసం కాదు, శుభ కొరకు."

"నీవు నవ్వుతూ ఆమెతో మాట్లాడావు సరోజ వయ్యారంగ మీ మేడ మెట్లు దిగింది."

శ్రీకాంత్ నవ్వాపుకుంటూ "లైబ్రరీ నుంచి పుస్తకం తెచ్చిపెట్టమంది. రమ్యా! నీవు నామీద స్పయ్ చేస్తున్నావ్" నిష్ఠూరంగ అన్నాడు.

"నేనే కాదు. వీధిలోవారంతా చూశారు." మరోవైపుకు చూస్తూ అంది.

శ్రీకాంత్ నవ్వేశాడు.

'రమ్యా!' ఆమె చేతిని అందుకుంటూ పిలిచాడు. ఆ పిలుపు ఎంతో మృదువుగా వుంది.

రమ్య శ్రీకాంత్‌ను చూసింది. మెత్తగా అతని

రాగ జ్వాల

ముఖాన్ని స్పృశిస్తున్నట్లుగా ముఖంపై చూపు నిలిపింది

"కాంతీ! నీవు మరో అమ్మాయివేపు చూసినా, మాట్లాడినా నేను సహించలేను."

"ఆడమ్ అండ్ ఈవ్‌లాగ తోటలో వుంది మనిద్దరమే కాదుగా, మనం ఇప్పుడు సంఘ జీవులం. ఆ ఇద్దరి నుంచి ఎన్ని కోట్ల జనాభా పెరిగిందో, ఎప్పుడైనా లెఖ్క వేశావా?"

"దారి తప్పించి మాట్లాడకు కాంతీ! నన్ను చూసినట్లుగా మరో స్త్రీవైపు చూడకూడదు. మరో స్త్రీ నీడ కూడా నీ మీద పడకూడదు."

"పడితే?" రమ్య చేతిని మృదువుగా వత్తుతూ అన్నాడు.

"చచ్చి ... పోను. నిన్ను వదిలేస్తాను."

"డేంజర్! డేంజర్ బాబోయ్! అందుకే త్వరగా పెళ్లి చేసుకొని కొంగులో దాచుకో!" అరచేతిని సుతారంగ ముద్దు పెట్టుకుంటూ అన్నాడు.

తనకంటే పెద్దవాళ్లు ఇద్దరు అక్కలున్నారు. వాళ్ళకే ఇంకా పెళ్లిళ్లు కాలేదు. జ్ఞాపకం రాగా రమ్య నిట్టూర్చింది. ఆమె తలపులు ఎరిగిన కాంత్-- "నాతో వచ్చేస్తావా రమ్యా!" అన్నాడు.

"ఎక్కడికి?" కళ్లు విప్పారించి అడిగింది.

"ఎక్కడికైనా వెళ్లిపోదాం! భూమ్యాకాశాలు కలిసే చోటుకు వెళ్లిపోదాం. ఆకాశపుటంచులను తాకేద్దాం! హాయిగా మనిద్దరమే, మనిద్దరమే బ్రతికేద్దాం!" ఆశగా చూస్తూ తీయగా పలుకుతున్న శ్రీకాంత్‌ను పరీక్షగా చూసింది.

"ప్రేమ 'పక్షి' పగటి కలలు కంటూ గాలిలో మేడలు కట్టేస్తున్నాడు." మమతగా చూస్తూ--

"మనిద్దరం ప్రేమ, ప్రేమతోనే జీవించేయ గలమా? కాంతీ! మనం ప్రేమికులం. కాని ప్రేమ పక్షులం కాదు. ఆకాశానికి ఎగిరిపోటానికి, మనకో ఇల్లు కావాలి -- ఇల్లు గడవటానికి డబ్బు అవసరం... అవునా?"

చిన్నదైనా వాస్తవాన్ని గుర్తు చేసింది. రమ్య విశాల నయనాలలోకి చూస్తూ...

"రమ్యా! నాతో వస్తావా? రమ్మంటే ఎక్కడికైనా వచ్చేస్తావా? వస్తావా?" లోగొంతుకతో అడిగాడు. శ్రీకాంత్ కళ్లు ప్రేమను నింపుకుని చూస్తున్నాయి.

కాంతి చెయ్యి పట్టుకుని ఎక్కడికైన నిర్భయంగ వెళ్లగలదు. సీత రాముని వెంట వనవాసానికి వెళ్లలేదూ? సావిత్రి భర్త ప్రాణాన్ని వెంబడిస్తూ నరకలోకాన్ని సందర్శించలేదూ అంటే నిర్భయంగ, నమ్మకంగా శ్రీకాంత్‌తో భూదిగంతాల వరకు వెళ్లగలదు. అతనిమీద తనకు అంత నమ్మకం వుంది.

అతని ప్రేమలో ఏ మోసమూలేదు. అతని ప్రేమ చూపులకే పరవశురాలై అర్ధనిమీలిత నేత్రాలతో అతనివైపు చూడసాగింది.

"రమ్యా వస్తావా?" అతని గొంతులో ఆత్రుత వుంది.

"వస్తాను. నీతో ఎక్కడికైనా వస్తాను కాని..."

"కాని??"

"ఎక్కడికి వెళ్తాం. ఎక్కడ వుంటాం! ఎలా బ్రతుకుదాం! ఏదైనా బ్రతుకుతెరువు చూసుకోవాలిగా! నీకు ఉద్యోగం లేదు." మళ్లీవాస్తవాన్ని కళ్ల ముందుంచింది.

స్త్రీ ఎప్పుడూ తన రక్షణ చూసుకుంటుంది తన భద్రతే కాదు, తనవారి గురించీ ఆలోచిస్తుంది

"రమ్యా! నీ కోసం, ఏ వుద్యోగమైనా చేస్తాను. నా యం. ఏ. డిగ్రీకి ఓ ప్రైవేటు ఫ్యాక్టరీలో 250 రూ. ఇస్తానన్నారు. అప్పుడు నా డిగ్రీకే అవమానమని త్రోసిపుచ్చాను. ఆ వుద్యోగం చేస్తాను. చేయమంటావా? రమ్యా! నీవు నా వెంట రావాలేగాని, నిన్ను పోషించుకోలేనా! కూలిచేసి అయినా నిన్ను నా ఇంట నిలుపుకుంటాను. బంగళాలో వుంచి కారులో తిప్పలేను. కాని ... నా హృదయ రాజ్ఞిగా, నన్ను పాలించే దేవతగా నా సందిట్లో బంధించి భద్రంగా దాచుకుంటా! వస్తావా! రమ్యా! రమ్యా!"

శ్రీకాంత్ అడిగిన తీరుకు రమ్య హృదయం ప్రేమతో పొంగిపోగా, ముందుకు వంగి చటుక్కున శ్రీకాంత్‌ను ముద్దు పెట్టుకుంది.

రమ్య చర్యకు శ్రీకాంత్ ఆశ్చర్యపోయాడు. అతని కళ్లల్లో మెరుపు మెరిసింది.


కందిపోయిన సాక్షి, సంధ్య వొడిలో వొరిగి పోయాడు.

* * *

నాగయ్య తనింటి ముందు ఆవరణలో గేటు ప్రక్కగా వాలు కుర్చీ వేసుకుని తన మిద్దింటికి అభిముఖంగా కూర్చుని -- ఆ సాయం సంధ్యలో కాళ్లూపుతూ తను కట్టించిన మిద్దింటి సౌందర్యాన్ని తిలకిస్తున్నాడు.

అది ఆయనకు అలవాటుగా మారింది.

తనకు పెళ్లి అయిన రోజుగాని -- ముగ్గురు ఆడపిల్లల తర్వాత మగపిల్లవాడు పుట్టిన రోజుగాని తనకు అంత ఆనందం కలుగలేదు. స్వార్జితంతో




అసలైన, సిసలైన

గ్లూకోన్-డి ®

ఒక్కటే. దానిని తయారు చేయువారు గ్లాక్సో.

మీకు పరిచయమైన
ఆకుపచ్చ ప్యాకెట్ పై తెలుపు
అక్షరాల్లో వున్న **గ్లూకోన్-డి** ®
కోసం చూడండి.



చౌకబారు నకిలీ సరుకుల్ని కొని మోసపోకండి. అది మీ కుటుంబ ఆరోగ్యానికే హానికరం, అందుకే గ్లాక్సో వారి అసలైన గ్లూకోన్—డినే కొనండి. గ్లాక్సో వారి గ్లూకోన్—డి, శుద్ధమైన గ్లూకోజ్ పౌడర్‌తో పాటు విటమిన్ డి—2, భాస్వరం మరియు కాల్షియంలతో బలపరచబడిన నమ్మకమైన ఉత్పాదన,

కోట్లాది ప్రజలు వాడతారు దీన్ని—అవసరమైనప్పుడల్లా శక్తి కోసం.

గ్లూకోన్—డి రకరకాల ఆహార పదార్థాలకు, ప్రాణ రక్షణకు వాడే ఔషధాలకు, మందులకు పేరెన్నికగన్న గ్లాక్సో కంపెనీచే తయారుచేయబడుతోంది.

మీరు కొనే గ్లూకోన్—డి ప్యాకెట్ అసలైనదే అని నిర్ధారణ చేసుకోండి.

గ్లూకోన్-డి ® తిరిగి శక్తి నిచ్చేందుకు నమ్మకమైనది.

® ట్రేడ్ మార్క్

HTB-GLL-7027-TG

రాగజ్వాల

తాను కట్టిన ఇల్లు చూసుకుంటూంటే ఎప్పటి కప్పుడు ఆనందంతో మనస్సు — కడుపు నిండి పోతుంది. అది కట్టినప్పుడు అక్షరాల యాభై వేలు అయింది. ఇప్పుడది స్థలంతో లక్ష రూపాయలు చేస్తుంది. తను కూడా లక్షాధికారి అని అనుకుంటే శరీరం పులకించిపోతుంది. ఆ ఇల్లు ఆయనకు ప్రాణం.

ఆ ఇంటిని రెండు భాగాలు చేసి ఒక భాగం అద్దెకు ఇద్దాం - అని భార్య అమరేశ్వరి సలహా ఇచ్చింది.

మరొకరు తన ఇంట్లో చేరి గోడలకు మేకులు కొట్టితే తను భరించగలడా? తలుపులు గట్టిగా వేసినా తనకు దెబ్బ తగిలినట్లు బాధ కలుగుతుంది. అందుకే అద్దెకు ఇవ్వటానికి ససేమిరా వప్పుకోలేదు.

ఇల్లు కట్టించేటప్పుడు క్షణం తీరిక వుండేది కాదు. పని పూర్తి అయ్యాక పరీక్షలు వ్రాసేసిన కుర్రాడిలా ఏమి తోచక తికమకపడ్డాడు.

రోజు ఏదో ఒక పని కల్పించుకుని ఆ ఇంటికి మెరుగులు దిద్దటంలో ఆయన కాలం గడిపేస్తున్నాడు.

ఏ రంధి పడితే ఆ రంధేనా! పెళ్ళికి ఎదిగిన కూతుళ్ళు ఇంట్లో వున్నారన్న ధ్యాసే లేదు! అని ఆయనను సాధిస్తూ, తన బాధను చుట్టాలకు — స్నేహితులకు చెప్పుకుంటుంది అమరేశ్వరి.

''అమ్మీ! ఎలా జరగాలో అలా జరుగుతుంది. నా హయాంలో ఇల్లు కట్టుతానని అనుకున్నానా? నా జాతకంలో వుంది. కట్టాను. స్వంత ఇంట్లో వుండే భాగ్యం ఎంతమందికి వుంటుంది! తింటానికి లేకపోయినా మన ఇంట్లో మనం హాయిగా పడుకో వచ్చు.'' అని స్వంత ఇంటి గురించి చెప్పుకుపోతుంటే నుదుటిమీద కొట్టుకుంటూ అక్కడనుంచి నిష్క్రమిస్తుంది అమరేశ్వరి.

సాయంకాలం ఈజీ చైర్‌లో కాలుమీద కాలు వేసుకుని కూర్చుని తన సృష్టి తన ఇంటిని తీరికగా చూసుకునే ఈ సమయం నాగయ్యకు ఎంతో ఇష్టం.

ఆ మిద్దింటిలో తన భార్య పిల్లలు తిరుగుతుంటే పరమానందంగా వుంటుంది. ముసిముసిగా నవ్వుకుంటూ వుంటాడు. ఆ సమయంలో పిల్లలు ఏమి చేసినా కోపగించుకోడు

అందరికంటె చిన్నవాడు 'విష్ణు' సినిమాకి వెళ్తున్నా ఏమీ అనడు.

అందమైన ముద్దుల కూతురు 'రమ్య' ఆలస్యంగా వచ్చినా, ''కాలేజి వదిలి ఎంతసేపైంది! నీవు రావడం ఇప్పుడా!'' అని మందలించడు.

నాన్న కుర్చీలో కూర్చుని రోడ్డుమీదకుకాక ఇంటివైపు చూస్తున్నాడా లేడా! అని గమనించి రమ్య లోపలికి వస్తుంది.

బుద్ధిమంతులు పెద్దమ్మాయిలు. టైమ్ ప్రకారం పనికి వెళ్తారు. టైమ్‌కి ఇంటికి వస్తారు. పెద్దమ్మాయి మాలతి బి.ఏ.,బి.ఇడి. స్కూల్లో టీచరు. రెండోది మాధవి. యం.ఏ. జూనియర్ కాలేజీలో లెక్చరర్. పొడుగుకు తగిన లావులో పొడుగు జడలలో ఆరోగ్యంగా వుంటారు.

వాళ్ళకి సరైన వయస్సులో పెళ్లి చేస్తామో లేదో, అని — సరైన పోషణ ఇవ్వాలని తలుస్తుంది తల్లి. పనిచేసి ఇంటికి రాగానే కమ్మ కమ్మగా వండి పెడుతుంది. ఆ కూతుళ్ల విషయం నాగయ్యకు ఏ దిగులు లేదు. భర్త మనస్తత్వం అర్థం కాదు అమరేశ్వరికి.

ఎదిగిన కూతుళ్లు గుండెమీద కుంపట్లు అనుకోడు. సంబంధాలు చూద్దాం అన్న ధ్యాసే లేదు. భార్య ఆ మాట ఎత్తితే చిరాకు పడతాడు.

'ఆ పిల్లలంటే ఆయనకు బోలెడంత ప్రేమ. ఇల్లు అద్దెకు ఇవ్వటం ఇష్టంలేనట్లు పిల్లలకి పెళ్లిళ్లు చేసి అత్తవారింటికి పంపటం ఇష్టం లేదా! ఏంటీ! కొంపతీసి' అన్నట్లుగా భర్తవంక ఆశ్చర్యంగా, అనుమానంగా చూస్తుంది.

పిల్లల్ని పెళ్లి చేసుకున్న మగాళ్ళ వారి దరి చేరటం ఇష్టంలేదా! లేక వారు సంపాదిస్తుంటే హాయిగా కాలుమీద కాలు వేసుకుని కూర్చుని ఇంటి మీద ఇల్లు కట్టే ప్రయత్నంలో వున్నాడా? ఏదీ తెలుసుకోలేకపోతోంది అమరేశ్వరి.

అంతా భగవంతునిమీద భారం వేసింది. 'ఏది ఏమైనా తన ఆడపిల్లలు ఆణిముత్యాలు. బుద్ధిమంతులు. ఒకరు వేలుపెట్టి చూపించే పని ఎప్పటికి చేయరు' అని పూరడిల్లుతుంది.

* * *

'టీనేజి' పిల్లలు ఎగిరెగిరి పడే బంతుల్లాంటి వారు. పడినా మళ్లీ పడి చూస్తానంటారు.

బాల్యం వీడి కౌమారంలోకి వస్తూ వారిలో కలిగే మార్పులు, కొంత వింతగొలుపుతుంటే ప్రపంచమంతా రంగులమయంగ కనబడుతుంది. కొంటెబుద్ధులు — కోతి బుద్ధులు వారివి. ఆ వయస్సులో బలవంతపు చదువు చదువుతారు. పప్పులో కాలువేసినా, కాలు జారినా, మరేది జరిగినా ఆ వయస్సులోనే. పాలపొంగులాంటి ఆ వయస్సు నుంచి బయటపడితే మనస్సు — శరీరం, ఉధృతం తగ్గిన సముద్రంలా మారిపోతారు.

తర్వాత ప్రపంచం అంటే ఏమిటో తెలుస్తుంది. చదువులో రుచి — జ్ఞానంలో సారం గ్రహిస్తారు. చదువులో మునిగిపోతారు. ముందుకుపోతారు. ఆగమన్నా ఆగరు. గమ్యస్థానం చేరుకుంటారు. అలాటివారే తన పిల్లలు — అని నాగయ్య అప్పుడే వచ్చిన మాలతి, మాధవిలను చూసి తృప్తిపడ్డాడు. సంవత్సరం తేడా అయినా కవలపిల్లలులాగ వుంటారు.

రాత్రి పది గంటలైంది.

మాలతి, మాధవిలు పడకలు ఎక్కలేదు. విష్ణు సినిమా నుంచి వచ్చాడు.

మగతనిద్రలో వున్న అమరేశ్వరి రమ్యను పిలిచి 'కాస్త దగ్గర వుండి తమ్ముడికి వడ్డించు తల్లీ' అని పురమాయించింది.

శ్రీకాంత్‌ను తలుచుకుంటూ తీయని వూహల్లో తేలిపోతున్న రమ్య విసుగ్గా లేచింది. టేబుల్ దగ్గరకు వచ్చి "మగ మహారాజా! ఏం వడ్డించమంటారు !" గరిట పట్టుకుని వూపింది.

"ఏదో ఒకటి వేయి. అసలే చెత్త సినిమా చూసి తలనొప్పి పట్టుకుంది" అని విష్ణు అన్నాడు.

టంగుమని తలమీద వొక్కటి ఇచ్చింది గరిటతో.

"మరొక్కటి తగిలించు" అన్నాడు విష్ణు.

"బండ వెధవ!" అంటూ కూర వడ్డించి అవులిస్తూ ప్రక్కన కూర్చుంది.

అంతలో అక్క గదిలోనుంచి నవ్వు వినిపించింది.

"ఎందుకు నవ్వుతుందో వెళ్లి కనుక్కో. నేను తిని వస్తాలే" అన్నాడు.

ఆ గదిలోకి తొంగి చూసింది. మాలతి రేపటి లెసన్ ప్రిపేర్ చేస్తోంది. మాధవి ముందు పరీక్ష పేపర్లు వున్నాయి. నవ్వుతూన్న మాధవితో "ఎందుకు నవ్వుతున్నావ్" అంది.

"ఏదేని క్షేత్రం గురించి వ్రాయమంటే కురుక్షేత్రంలో కృష్ణ — విజయనిర్మల గురించి వ్రాశాడు. మరొకడు — గాంధి బాల్యం గురించి వ్రాయమన్న ప్రశ్నకు, చిన్నప్పుడు మా వూళ్లో చేగోడీలు అమ్మేవాడని వ్రాశాడు."

పిల్లలు మరీ పాడైపోతున్నారు అని నిట్టూర్చి "మన విష్ణులాంటి వాడెవ్వడో అలా వ్రాసి వుంటాడు" మాలతి నవ్వుతూ అంది.

"సరిగ్గా పాఠాలు చెప్పితే అలా ఎందుకు వ్రాస్తారు ! క్లాసులో సరిగ్గా చెప్పరు. చెప్పితే ఎక్కడ నేర్చుకుంటారోనని ! బాగా అర్థమైతే ప్రవేట్లు ఎవ్వరు చెప్పించుకుంటారు. వాడెవ్వడో బాగా వ్రాశాడు" రమ్య వెనకాల నిల్చున్న 'విష్ణు' అన్నాడు.

"అరె ! అప్పుడే మెక్కేశావా ?"

"పడుకుని నెమరేసుకుంటా ! గట్టిగా అరవకు అమ్మ లేచి రాగలదు" తన గదిలోకి వెళ్లాడు.

బల్లమీద గిన్నెలు తీసేసి లైటు ఆర్పి వస్తూ అక్కల గదిలోకి వచ్చింది.

లైటు కాంతిలో తెల్లగా మెరిసిపోతున్నారు. పరిపూర్ణ యవ్వనంలో అందంగ వున్నారు. పొడుగాటి జడలు ముందుకు పడివున్నాయి.

పెళ్లి వయస్సు వచ్చినా వారికి ఆ ధ్యాస వున్నట్టు లేదు. కాలేజీలో మంచి కాలక్షేపం. ఇంట్లో ముద్దుగ పెంచే తల్లి, గారాబంగ చూసుకునే తండ్రి వున్నారు.

జీవితం సుఖంగ సాగిపోతూంది. పెళ్లి గురించి ఆలోచించే తీరిక లేదా ? లేక వారి మానసవీణను మీటే వరుడు తారసపడలేదా !

భీకర నగాలు

కొండలు ఆవులిస్తున్నాయి
గుహల నోళ్ళను తెరిచి
భయంకరంగా ఊగుతూ
కొండలు ఆవులిస్తున్నాయి —
గడ్డి మేస్తున్న గొర్రెలను
కర కర భక్షిస్తున్నాయి.
వాటి రక్తం ఎర్రని నీరులా
గుహల అంచుల ప్రవిస్తోంది.
కొండలు ఎలాగో, ఎప్పుడో
తమపై కూడా
విరుచుకుపడతాయేమోనని
క్రింది గ్రామీణుల భయం.
కాని పైనున్న గగనం
ఎప్పుడు ఫెళఫెళమని
విరుగుతుందోనని
కొండల దడదడ
అందుకే —
గుహల నోళ్ళతో
రాళ్ళ కాళ్ళతో
కొండలు భయంతో
ఊగుతున్నాయి.

— పోతుకూచి సాంబశివరావు

వారిద్దరికి పెళ్లి అయ్యేదెప్పుడూ ! తనదాకా వచ్చేది ఎప్పుడు !

నాన్న వరండాలో పడుకుని తృప్తిగా గుర్రు పెట్టుతూ చీకూ, చింతాలేని నిద్రపోతున్నాడు. ఈ కాలంలో ఏ తండ్రి అయినా, పెళ్లి కావలసిన ఆడపిల్లలు ముగ్గురు వుంటే అలా కంటి నిండుగా నిద్రపోతాడా ! పెళ్లి సంబంధాలు వెతుకుతూ ఇల్లు దాటి ఏనాడు పోలేదు. మరి వీళ్లకి పెళ్ళిళ్లు ఎలా చేస్తాడు ! వారికైనా ఆ ధ్యాసలేదు. వీళ్ళు ప్రేమలో పడేదెప్పుడు ! పెళ్ళిళ్ళు చేసుకునేదెప్పుడు ! లైన్ క్లియర్ చేసేదెప్పుడు ! తన పెళ్లి జరిగేదెప్పుడు ! శ్రీకాంత్ కోరిక నెరవేరేది ఎప్పుడు ! ...

అక్కడ నుంచి తన గదిలోకి వెళ్లి లైటు వేసింది.

"అబ్బా! లైటు తీయవే! నిద్ర పాడుచేశావు!" మగ మహారాజా విష్ణు విసుక్కున్నాడు.

ఆ గది రమ్య, విష్ణులది.

"రేపటి నుంచి నీవు స్టోర్ రూంలో పడుకో!"

"అలాగే ! ముందు ఆ లైటు ఆర్పెయ్ !"

రమ్య స్విచ్ ఆఫ్‌చేసి వెళ్లి కిటికీ దగ్గర నిలుచుంది. అవతల ప్రక్కింట్లో అలికిడి లేదు. పైన గదిలో లైటులేదు. శ్రీకాంత్ అప్పుడే పడుకున్నాడా ! అని అనుకుంటున్న సమయంలో అవతల నుంచి ఓ ఆకారం వచ్చి పిట్టగోడకు ఆనుకుని ఇటే చూస్తూంది. అక్కడ నిలుచుంది శ్రీకాంత్. తాను ఇక్కడ నిలుచున్నట్టు శ్రీకాంత్‌కు తెలియదు. లైటు వేస్తే విష్ణు మేల్కొంటాడు. ఎలాగా ?

టేబుల్ దగ్గరకు వెళ్లింది. సొరుగులో నుంచి క్యాండిల్ తీసి వెలిగించి పట్టుకుని కిటికీ దగ్గరకు వచ్చి నిముషం వుంచి ఆర్పేసింది.

పిట్టగోడ దగ్గర శ్రీకాంత్ — కిటికీ దగ్గర రమ్య చీకట్లో ఒకరినొకరు చూసుకుంటూ నిల్చున్నారు.

తనకైతే పనీ పాటాలేదు. కాని రమ్య రేపు కాలేజీకి వెళ్లాలి ! అని జ్ఞాపకం వచ్చి, చేయి వూపి వెళ్లిపోయాడు.

* * *

ప్రతిరోజు సూర్యుడు వుదయించే వేళకు శ్రీకాంత్, రమ్యకు దర్శనమిచ్చేవాడు.

రమ్య లేస్తూనే ప్రక్కింటి వైపు చూస్తుంది. శ్రీకాంత్ కనపడిన తర్వాతనే దినచర్య ప్రారంభిస్తుంది. ఆ విధంగా మూడు సంవత్సరాల నుండి జరుగుతోంది.

ఎప్పటిలా ఆ రోజు మేడమీది గదివైపు చూసింది. శ్రీకాంత్ కనుపించాడు. నవ్వుకుంటూ కాలకృత్యాలు తీర్చుకుంది.

తల దువ్వుకుంటూనో, మరింకేదో పని చేస్తూ కిటికీ దగ్గర, కాలక్షేపం చేస్తుంది రమ్య. ఆ రోజు కూడ తల దువ్వుకుంటూ వచ్చింది. ఆశ్చర్యంగా, అచేతనంగా మూసిన కిటికీల వైపు చూస్తూ వుండిపోయింది. జరగరానిదేదో జరిగి పోయినట్టు బాధకలుగసాగింది.

దీని భావం ఏమై వుంటుంది ! కాంతి కిటికీలు మూసినది ఎందుకు ? ఇక తనను చూసే అవసరం లేదా ? ఏమి జరిగివుంటుంది ? అని ఆలోచిస్తూనే వుంది.

ఆ రోజు సెలవు. పార్కులో కలుసుకోటానికి లేదు. అంత దూరం వెళ్లలేదు. సాధారణంగా సెలవ రోజుల్లో సినిమా ప్రోగ్రాం వేసుకుంటారు.

రమ్య, విష్ణుని తీసుకుని సినిమాకి వెళ్తుంది. శ్రీకాంత్ అక్కడ అనుకోకుండా కలుసుకున్నట్టు నటిస్తూ విష్ణును పలుకరిస్తాడు. వీలునుబట్టి ప్రక్కనో — ముందో — వెనుకో కూర్చుంటాడు.

విష్ణుకు శ్రీకాంత్ అంటే ఇష్టమే. అయిష్టత కలుగటానికి ఏ కారణము లేదు.

తనకంటే పెద్దవాడు, యం.ఏ. చదివినవాడు. బంధువులా పలుకరిస్తాడు. సినిమా టిక్కెట్లు మొదటిరోజు తనకు దొరకని రోజు అతను తెచ్చి ఇస్తాడు. సినిమా హాల్స్ వారందరితో అతనికి స్నేహం వుంది. అందుకే గురు భావం.

"పిలిచినట్లు ప్రత్యక్షమవుతాడు, ఇతనికింకేమి పనిలేదా ? సినిమా హాల్సులో పనా ?" అని రమ్య ముఖం అప్రసన్నంగా వుంచి అతనంటే ఇష్టం లేనట్లు విసుక్కుంటూ అంది.

"అతను వస్తే నీకు వచ్చిన నష్టమేంటి ! శ్రీకాంత్ చాలా మంచివాడు !" అంటూ తనే ముందుగా శ్రీకాంత్‌ను పలుకరిస్తాడు.

సాధారణంగా శ్రీకాంత్‌కు చెప్తాడు సినిమాకి వెళ్తాం ఈ రోజు అని. "మన ఫ్రెండ్‌కు చెప్పుదామా సినిమా ప్రోగ్రాం వుందని" అని చెప్పేదాక వచ్చాడు విష్ణు.

శ్రీకాంత్ విషయం ఏదైనా చెప్పుకోవాలంటే 'మన ఫ్రెండ్' అని చెప్పుకుంటారు రమ్య — విష్ణులు.

ఆ ఇంట్లో ఏమి జరుగుతుందో చూసి రాటానికి, విష్ణు కూడా లేదు. వాడు ఫ్రెండ్స్‌తో పిక్‌నిక్ వెళ్ళాడు. సినిమాకి బయలుదేరటానికి కూడా లేదు ...

ఈ రోజు పిక్చర్ ప్రోగ్రాం అక్కలు, అమ్మ వేసుకున్నారు. సినిమాకి ఇంటిల్లపాది ఒకేసారి పోరు. రెండు పార్టీలుగా పోతారు. అక్కలు — అమ్మ ఒకసారి, రమ్య — తమ్ముడు మరొకసారి. నాగయ్యగారు ఏ పార్టీతో వెళ్లరు. ఆయన సినిమాకే పోరు—ఆ ధ్యాసేలేదు. ఈ కాలం సినిమా యాక్టర్స్ ఎవ్వరూ తెలియదు. సినిమానే చూడకుండా అన్నేన్ని సంవత్సరాలు ఎలా గడిపేస్తారో ! అని విష్ణు విస్తుపోతుంటాడు — ఇల్లు కట్టక ముందు సంవత్సరానికి ఒకటైనా చూసేవాడు. ఇప్పుడు అదీ లేదు.

అప్పుడొకసారి విష్ణుతో సినిమాకి వెళ్ళారు. వూరు వూరంతా బ్రహ్మాండమని ఆ సినిమా గురించి చెప్పుకుంటుంటే వచ్చాడు.

సినిమా ప్రారంభమైంది. అడ్వర్‌టైజ్ మెంట్సు చూపిస్తున్నారు. "సువర్ణ సౌందర్యం చూపిస్తున్నారా ! 'కర్ణ' కాదా !" అని అడిగాడు. ఏ సినిమా వేస్తున్నారో సరిగ్గా చూసి కదా టిక్కెట్లు కొనేది ? వెళ్లటానికి లేస్తుంటే ఎవ్వరైన నాన్న మాటలు విన్నారేమో అటూ ఇటూ చూస్తూ, "కూర్చో నాన్నా, ఇవి అడ్వర్‌టైజ్‌మెంట్సు !" అంటూ చొక్కాపట్టి లాగి కూర్చోపెట్టాడు. అంతలో ఎవ్వరో కిసుక్కుమని నవ్వనేనవ్వారు.

ఆ రోజు నుంచి నాన్నగారితో సినిమాకి పోనని ఒట్టు పెట్టుకున్నాడు విష్ణు.

ఆ రోజంతా రమ్య ఇంట్లోనుంచి బయటికి, లోపలికి పిచ్చి పట్టినట్లు తిరిగింది. చివరికి ఆ ఇంటికి వెళ్లటానికి నిశ్చయించుకుంది.

ఎప్పుడోగాని ఆ ఇంటికి వెళ్లదు. శ్రీకాంత్ అంటే ఎంత ఇష్టమో, అతని తల్లి పద్మావతి అంటే అంత అయిష్టం, అనేకంటే భయం.

పద్మావతి టీచరు. ఎంత బాగా పాఠాలు చెప్తారో అంత కోపిష్టి. 'కోపిష్టి అయినా మనస్సు వెన్నపూస' అంటాడు శ్రీకాంత్.

ఎవ్వరి తల్లి వారికి వెన్నపూస. ఎంత కరుడు గట్టిన మనస్సు అయినా బిడ్డలమీద అనురాగంతో అది కరిగిపోక తప్పదు — అనుకుంటుంది రమ్య.

ఇంట్లో కూడా ఆమె టీచరులాగే వుంటుంది. స్ట్రిక్టుగా, క్రమశిక్షణతో పిల్లల్ని పెంచుకువచ్చింది. తండ్రిలేని పిల్లలు గారాబం చేస్తే చెడిపోతారు. మగ దిక్కులేని సంసారం కనుక తండ్రి కూడా తానే అయి పిల్లల్ని భయభక్తులతో పెంచి పెద్దచేసింది.

అందుకే శ్రీకాంత్ అంత బుద్ధిమంతుడైనాడు. సిగరెట్ కూడా త్రాగడు .. విస్కీ రుచి, రంగు కూడా తెలియవు. ఎప్పుడూ ఫస్టుక్లాసులో పాస్ అవుతూ, చిన్నవయస్సులోనే పోస్టుగ్రాడ్యుయేటు అయ్యాడు.

కూతురు శుభ, రమ్య ఈడుది. బి. ఎస్‌సి. చదువుతూంది. ఎన్నో కుట్లు — అల్లికలు వచ్చు. తన దుస్తులు తానే కుట్టుకుంటుంది. ఇంట్లో వంట శుభే చేస్తుంది. ఆ పిల్లల్ని చూసి పద్మావతి గర్వపడుతుంది.

వాళ్లింటి వాకిట్లోనే శుభ — పద్మావతమ్మ రమ్యకు ఎదురైనారు. పట్టుచీరలో రెపరెప మంటున్నారు. పద్మావతి టీచరే అయినా పొదుపుగా సంసారం చేయటంలో నేర్పరి. మరొకరి సహాయం లేదు. ఆమె సంపాదనతోనే ఇల్లు గడవాలి.

స్వంత ఇల్లు వుంది. మరొక భాగం చేసి అద్దెకు ఇచ్చింది. అద్దెలోనే లోన్ కట్టుతుంది. చీట్లు వేస్తుంది. శుభకు మంచి చీరలు కొంటుంది. బజారులో ఏ కొత్తరకం చీర వచ్చినా కొనేస్తుంది. శుభకు నగలు చేయిస్తుంది. పెళ్లికి ఒకేసారి కొనమంటే మాటలా — అప్పుడో నగ, అప్పుడో నగ కొని కూర్చుతుంది.

ఏ చీకు చింత లేక సంసారాన్ని నెట్టుకు వస్తోంది. దిట్టంగా ఆరోగ్యంగా వుంటుంది.

పిల్లల పెళ్లిళ్ల గురించి భయంలేదు. అందమైన పిల్లలు — బాగా చదువుకున్నవారు. శుభ కూడా యం. ఏ. చేస్తోంది. శ్రీకాంత్‌ను ఎవ్వరైనా కళ్లకద్దుకుని చేసుకుంటారు. శ్రీకాంత్‌కు వచ్చే కట్నం ఇటు శుభకు ఇచ్చి, శుభ పెళ్లి చేస్తుంది. ఆ ధీమాతో వుంది.

ట్యూషన్లు చెప్పి బాగా సంపాదిస్తుంది. ఎలాటి మొద్దునైనా దారిలోకి తెస్తుంది. ఏడో క్లాసు పాస్ చేస్తుంది. ఏడో క్లాసులో కామన్ పరీక్షలుంటాయి. పిల్లలందరూ ఆమె దగ్గరకే వస్తారు.

రమ్యకు పద్మావతిని చూస్తే ప్రిన్సిపాల్‌ను చూసినట్లు వుంటుంది. తప్పుచేసి వార్డెనుకు దొరికిపోయిన పిల్లలా మనస్సు అదోలా వుంటుంది. పద్మావతి కళ్లద్దాలలో నుంచి రమ్యను చూస్తుంది.

ప్రక్కింటి వారైనా వారితో అంత స్నేహంగా వుండదు పద్మావతి. 'ఏం అంటే ఏం' అన్న పరిచయం మాత్రమే వుంది.

రమ్యవైపు 'ఏం వచ్చావు. ఏం కావాలి ?' అన్నట్లుగా చూసింది. శుభ చిరునవ్వుతో పలుకరింపుగా చూసింది.

"ఎక్కడికో వెళ్తున్నట్టున్నారు ... "

"మా బంధువుల పెళ్లికి వెళ్తున్నాం ... "

"ఏం లేదు ... వూరికే ...మీరు వెళ్లిరండి!" అంటూ తిరిగి వచ్చేసింది. పద్మావతమ్మ తనవైపు అనుమానంగా చూస్తున్నట్లనిపించింది.

"శ్రీకాంత్ వాళ్లతో ఎందుకుపోలేదు" అనుకుంటూ ఆ ఇంటివైపే చూస్తూ నిలుచుంది.

సరోజ, శుభ క్లాసుమేటు ఇంట్లోకి రావటం చూసింది. ఆ ఇంట్లో ఆడవాళ్లు లేరు. శ్రీకాంత్ వున్నాడు. పైనే వున్నాడా !

సరోజ అంటే రమ్యకు వళ్లుమంట. ఎప్పుడూ ఆ ఇంటికి వస్తుంది. శ్రీకాంత్‌ను ఆకర్షించుకోటానికి ప్రయత్నిస్తుంది. వయ్యారం వొలకబోస్తుంది. పైగా సరోజ వాళ్లు గొప్పవాళ్లు. ఒక్కతే కూతురు. సరోజ అంటే పద్మావతమ్మకు అభిమానం. ఇన్ని రోజులుగా ఇంటి ప్రక్కన వున్నా ఆప్యాయంగా ఏనాడు వీరిని పలుకరించలేదు. ఇంటికి ఎప్పుడూ రాదు. సరోజవాళ్ల ఇంటికి ఎప్పుడూ పోతుంటారు. సరోజ 'ఆంటీ, ఆంటీ !' అంటూ వారిని తీసుకుపోతుంది. సరోజ మాటలు, నవ్వులు ఈ ఇంటిదాక వినిపిస్తాయి.

"రమ్యా ! ఎక్కడ వున్నావ్ ! ప్రొద్దుట నుంచి కంటికి కనపడలేదు" అంటూ వంట ఇంట్లో నుంచి కేకపెట్టింది.

రమ్యకు వెళ్లక తప్పలేదు. అమ్మ ఏదో చెప్పింది. ఏదో పెట్టింది. ఏమి చెప్పిందో, తనేమి తిన్నదో గుర్తులేదు. తిరిగి తన గదిలోకి వచ్చింది

ఇంకా సరోజ ఆ ఇంట్లో వుందా ! వెళ్ళిపోయిందా ! తెలుసుకునేది ఎలాగా ?

రమ్య మనస్సు ఆగనంది. కాలు నిలువనంది. అనుకోవడమే తడవుగా నేరుగా పరుగులాంటి నడకతో శ్రీకాంత్ గదిలోకి వెళ్లింది.

(ఇంకా వుంది)

వినిపించని రాగాలు

— ఝాన్సీ కె.వి.కుమారి



రాత్రి తొమ్మిదయింది. మిత్ర బృందమంతా చెల్లాచెదరైనట్లుంది. ఇద్దరు ముగ్గురు సినిమాకి కొట్టేసినట్టున్నారు. పిడిగాళ్ళు రుబ్బుతున్నారు. కొందరు స్వ్యాపా దశలో ఉన్నారు అప్పుడే. కొంచెం ఆకలిగా ఉంది నాకు. అందుకని మెస్‌లోకి వెళ్ళి నాల్గు మెతుకులు కతికి ఈ క్షుద్బాధను అణచుకొని బయటపడ్డాను. మా మెస్ మాత్రం అన్నపూర్ణలెండి! ఏ వేళ వచ్చినా కడుపును 'చల్లగా' నింపుతుంది. మా బోయ్స్ కూడ చాల మంచివాళ్ళు.

'మెస్' నుండి సరాసరి రూముకు వచ్చాను. రమేష్‌గాడు కుంభకర్ణుడి కవల తమ్ముడిలా బుసలు కొడుతున్నాడు. ''బ్రతికించావురా భగవాన్'' అనుకొని త్వరత్వరగా బట్టలు మార్చుకొని, నేను కూడ నా పడకమీద ఒరిగిపోయాను. రమేష్‌గాడు మేల్కొనుంటే ఈపాటికి నా ప్రాణం కొరికేసేవాడు —

''ఇప్పటివరకు -- ఇంత రాత్రివరకు ఎక్కడికెళ్ళావురా? లాస్ట్ అవర్ ఎందుకు ఎగ్గొట్టేవ్? ఈమధ్య నువు బాగా చెడిపోతున్నావురా?'' ఇంకా ఇలాంటివే ఏవేవో అంటూ... కాని... ఇప్పుడు వాడు ఈ లోకపు దరిదాపుల్లో లేకుండా, ఎక్కడో ఏ లోకాల్లోనో విహరించడం నాకు చాలా 'రిలీఫ్'గా ఉంది.

పక్కమీద వాలేనో లేదో, బుర్రను ఎన్నో ఆలోచనలు, బెల్లాన్ని ఈగలు ముసురుకొన్నట్లు ముసురుకున్నాయ్. ఒక చిన్ని సవరణ ఏమంటే... బెల్లం తీయగా ఉంటుందని ఈగలు ముసురుకుంటాయ్‌గాని, బుర్ర తీయగా ఉంటుందని మాత్రం ఆలోచన్లు ముసురుకోవు. ఆలోచనలే మధురంగా ఉంటాయని బుర్ర వాటిని వెదకి వెదకి తెచ్చుకొంటుంది ఎడతెరిపి లేకుండా! ఇప్పుడు నా బుర్రకూడ అదే పని చేస్తోంది!!

'లాస్ట్ అవర్' ఎగ్గొట్టెనని రీడర్‌గార్కి ఏం కోపం వచ్చిందో ఏమో! అందునా నేనే కాకుండా, నీలిమను కూడ లాక్కెళ్ళాను. ఆయన క్లాసంటే మా కందరికీ బోరే! ఆయన నాలుగైదు క్లాసుల్లో చెప్పేది మేము ఒక్క గంటలో హాయిగా నేర్చుకోగలం! అందుకే ఆయిన క్లాసుల్లో కాకాసురులు తప్ప ఎవ్వరూ ఉండరు. పైగా, ఈ రోజు 'లాస్ట్ అవర్!' ఇక 'బోర్' భరించలేక పారిపోయామనుకోండి ... ఎగ్గొట్టుగాళ్లమంతా లైబ్రరీకి వెళ్ళి పుస్తకాల వేటలో మునిగిపోయాం. మా లైబ్రరీలో చాల 'మిరకిల్స్' జరుగుతూంటాయ్ లెండి ... 'రిఫరెన్స్ సెక్షన్'లో ఉండాల్సిన పుస్తకాలు 'ఇష్యూస్'లో ఉంటాయ్...'ఇండెక్స్'లో ఉన్న 'చాప్టర్స్' పుస్తకం లోపల ఉండవ్! ఆశగా పుస్తకం తెరిస్తే – కత్తిరించబడిన మోడులు వెక్కిరిస్తూ ఉంటాయ్! నీలిమ, నేను ఎలాగో తంటాలుపడి రెండు 'షేక్స్పియర్ రిఫరెన్స్' పుస్తకాలు చేజిక్కించుకొని బయటపడ్డాం. అక్కడి నుండి తిన్నగా క్యాంటీన్‌కు వెళ్ళి, కడుపు శోకాణ్ణణచి, కబుర్లు చెప్పుకొంటూ రోడ్డుమీదకు వచ్చాం. పదవ నెంబరు బస్సు రడీగా ఉంది, ఎక్కేసేం. ఈ పది వాడు వాళ్ళని, వీళ్ళని చేరబోసుకొని, ఇంకో పది నిమిషాల్లో బయల్దేరాడు. వాడి పుణ్యమా అని 'రామక్రిష్ణ బీచ్' దగ్గర, క్షేమంగానే దిగాం నేనూ, నీలిమాదేవి! ఈ దేవిగార్ని 'దేవి' అంటే చాలు, మూతి ముడుమక్కూర్చుంటుంది. మరీ అల్లరిచేస్తే... 'చెంపకు చేయి పరంబగును...' బాబోయ్, ఎందుకొచ్చిన దవడవాపుగాని, 'నీలూ' అనే అనుకుంటాను.

'నీలూ!' – ఓహ్, ఎంత చక్కగా ఉంది ఆ పేరు! నీవు మధురం... నీ పేరు మధురం... నీ రూపు మధురం... నీ తలపు మధురం... నీవున్న ఈ లోకం మధురం... నీవు నాతో ఉంటే... నా జీవితమే మధురాతి మధురం!!! నీలూ, నీవు నాదానివే కదూ! నీవు లేకుండా నేను జీవించగలనా? ఏ దుష్టఘడియలోనూ నీవు నాకు దూరం కావద్దు... ఏ అదృష్టదేవతో కరుణించి నిన్ను నాకు కానుకగా ఇచ్చింది!! ఈ కానుకను భద్రంగా జన్మజన్మలు దాచుకుంటాను!!

అవునూ, అసలు నీలిమ నాతో ఎక్కువగా మాట్లాడదేమి? తన స్నేహితురాండ్ర గుంపులో ఉంటే ఒకటే గొడవ... మగపిల్లలకు పేర్లు పెట్టడం... ఏడ్పించడం... ఇవన్నీ చేస్తుంది – మరి, నా దగ్గర ఇలా మూగిదైపోతుందేం? గంటకో మాట నెమ్మదిగా మాట్లాడుతుంది... అప్పుడప్పుడూ సిగ్గు! ఆడపిల్లకు సిగ్గే సింగార మన్నారు. అలా సిగ్గుపడినప్పుడు ఎంత అందంగా ఉంటుంది నా నీలు!! అమాంతంగా నా వడిలోకి

తీసికొని... ప్ప్... పద్దులే! చెంపకు చేయి...

అసలు, మా ఇద్దరి పరిచయం ఎంత గమ్మత్తుగా జరిగింది? ఆ రోజు...

నీలిమ తన మిత్ర బృందంతో బీచ్‌కి వచ్చింది. నేను రమేష్‌గాడి కోసం ఎదురుచూసి, చూసి విసుగెత్తి ఒక్కడినే సముద్రపు కెరటాలతో దాగుడుమూతలాడుతూ నడుస్తున్నాను. ఈ 'నీలిమా అండ్ కో' నా కెదురు రావడం నేను గమనించలేదు. వీళ్ళంతా, మా 'క్లాస్‌మేట్స్' అని, వెంటనే గుర్తు పట్టేను గాని, వాళ్ళపేర్లు బాగా తెలియదు... అప్పుడే కదా 'క్లాసెస్' మొదలుపెడుతోంది! కొద్ది కొద్దిగా ఒక్కొక్కరం తెలుసుకొంటున్నాం. నేను 'యూనివర్సిటీ ఫస్ట్' అని అప్పుడే అందరికీ తెల్సిపోయింది. నీలిమాదేవి, వాళ్ళ 'కాలేజి ఫస్ట్' అని ఎవరో అన్నారు. 'నీలిమా అండ్ పార్టీని' గురించి, అప్పటికే విని ఉన్న నాకు ఒంటరిగా ఈ గుంపును చూడగానే పై ప్రాణాలు పైనే పోయాయ్! అయినా... మగధీరత్వంతో తప్పుకు పోబోయాను. కాని, అప్పటికే గుంపులో నుండి అరుపులు వెలువడ్డాయ్!...

"హరి ఓం తత్సత్..."

"హరిలోరంగ హరీ, అబ్బాయిగారి పని హరీ..."

నా మొహంలో ఒక్క రక్తపుబొట్టు కూడా లేదు. పళ్ళు పటపటలాడాయ్... కళ్ళు ఎర్రబడ్డాయ్... కాళ్ళు వణుకుతున్నాయ్... కాని, ఏం చేయను? ఒంటరిగాణ్ణి! తలకాయ గుండెల్లో దాచుకొని వాళ్ళను దాటి వచ్చేసేను. ప్రతీకారం ఎలా తీర్చుకోవాలా అని గుండె కుతకుతలాడిపోతోంది. రమేష్‌గాడిమీద కోపం మండిపోతోంది. వాడి వల్లనే గదా... నేను ఒంటరినయ్యాను...మూడు నిమిషాల తర్వాత...

"ఏమండీ, హరిగారూ" —

అన్న సన్నని మధురమైన స్వరం దగ్గరగా విన్పించింది. పాలిపోయిన మొహాన్ని ప్రయాసతో పైకెత్తాను. నీలిమాదేవి? ప్రశాంతమైన మోముతో ఎదురుగా నిలబడి ఉంది!

"క్షమించండి!"

"చెయ్యగలిగింది చేసి, ఆ తర్వాత క్షమించమనడం సభ్యత అన్పించుకొంటుందా?" తీక్షణంగానే అన్నాను. ఆవిడకు రోషం వచ్చినట్టుంది.

"ఆడపిల్ల ఒంటరిగా కనబడితే, మీ మగాళ్ళు ఎంత అల్లరిచేస్తారు? ఏద్చేవరకూ విడిచిపెట్టరు?"

"అయితే, అటువంటి వాళ్ళకు నేర్పించండి మీ పాఠాలు! నేనెప్పుడూ అలా చేయలేదు. నాకటువంటివి అలవాటు లేదు."

"ఎవరు చేస్తారు, ఎవరు చేయరు అనేది మా కనవసరం — అందరికీ ఒక్కలా పాఠం నేర్పించడమే మా ధ్యేయం!"

ఖచ్చితంగా చెప్పేసింది. స్వరం కొంచెం తగ్గించి, మరలా తనే అన్నది —

"మీరు అటువంటివారు కారనే మిమ్మల్ని క్షమాపణ అడగడానికి వచ్చేను, అడిగేను, వస్తా — మా 'ఫ్రెండ్స్' ఎదురుచూస్తున్నారు" అని, మరో మాట అనడానిక్కూడా నాకు అవకాశమివ్వకుండా వెళ్ళిపోయింది. అది, మా మొదటి పరిచయం!

ఆ తర్వాత రోజు, నేను 'లైబ్రరీ'లో ఏదో వ్రాసుకొంటూండగ నీలిమ వచ్చి నా ప్రక్కన నిలబడి —

"హరిగారూ, 'ఎలిజబెతన్ ట్రాజెడీ రిఫరెన్స్ బుక్' మీదగ్గర ఉన్నదట. ఒకసారిస్తారా?" అని ఎంతో మనోజ్ఞంగా అడిగింది. నిన్నటి అల్లరి ఛాయలేవీ లేవు.

"నా పనింకా కాలేదు, రేపు ఇస్తానండీ" అన్నాన్నేను. ఇంకొకసారి ఆమెతో మాట్లాడాలని నా ఆశ!

"నిన్నటి సంఘటనకు మేమంతా చాల బాధ పడ్డామండీ. మీరు బుద్ధిమంతులని తెలిసికూడ..."

"థాంక్యూ ఫర్ ది కాంప్లిమెంట్!" ఆవిడ అలా మాట్లాడుతుంటే, నాకెంతో సంతోషంగా, ఉత్సాహంగా ఉంది.

"కాని, మీరనుకునేటంత బుద్ధిమంతుణ్ణి మాత్రం కానండోయ్" అన్నాను చిలిపిగా.

"పోనీండి, మా అంచనా తప్పనుకుంటాం" అంది నవ్వుతూ. 'బుక్స్' విషయం, 'లెసన్స్' విషయం మాట్లాడుకొని విడిపోయాం. ఆ తర్వాత నుండి పుస్తకాలు ఇచ్చిపుచ్చుకోవడం, పిచ్చాపాటి మాట్లాడుకోవడం అలవాటైపోయింది. ప్రతిరోజూ, ఏదో ఒక విషయంలో కల్సుకొనేవాళ్ళం, మాట్లాడుకొనేవాళ్ళం! ఆమెను చూడనిరోజున, ఆమెతో మాట్లాడని రోజున నాకు తోచేది కాదు.

అంటే... ఆనాటి జగడం చిన్ని పరిచయానికి, ఆ పరిచయం తీయని స్నేహానికి... ఆ స్నేహమే మధురాతిమధురమైన మా ప్రణయానికి దారి తీసిందన్నమాట!!

మధురమైన ఆ గతం, ఆ జ్ఞాపకాలు ఎంత హాయిగా ఉన్నాయ్! మానవునికి దేవుడిచ్చిన గొప్ప వరం మనస్సు!! దీనికి ఏ 'టేప్ రికార్డర్లు', 'కంప్యూటర్లు' సాటి? ఈ మనస్సులో గతంలోని మాధుర్యాన్ని నెమరువేసుకొంటూ, భవిష్యత్తులోని సుఖాలకు సోపానాలను దిద్దుకొంటూ, వర్తమానంలోని చేదును ఎదుర్కొంటాడు మానవుడు! అసలు ఈ మనస్సనేది ఉండడం వల్లనే మనిషి జీవరాశులన్నింటిలోనూ ఉత్తమమైన వాడుగా పరిగణింపబడుతున్నాడు. లేకపోతే, తనూ ఏ పశువో, వృక్షమోలాగ ఉండేవాడేమో! ఇంతటి అభివృద్ధి, నాగరికత ఎలా వచ్చేవి?


జీవితంలో పొందలేని, సాధించుకోలేని ఎన్నో కోరికలను మనస్సులో ఊహించుకొని, అనుభవించినంత తృప్తిపొందుతుంటాడు ఈ అల్ప సంతోషి! ఒక్క క్షణంలో దేశదేశాలు, తరతరాలు తిరిగి రాగల శక్తిఎక్కడిది ఈ మనస్సుకి! ఇంత గొప్ప మనస్సును తనకిచ్చిన ఆ సృష్టికర్త ఋణాన్ని మనిషి ఎలా తీర్చుకోగలడు?

ఏమిటి? ఏమిటేమిటో ఆలోచిస్తున్నాను? ఈరోజు జరిగిందాన్ని తలంచుకొంటూ ఎక్కడికో వెళ్ళిపోయింది నా మనస్సు! అవును — నీలిమను గురించి కదూ ఆలోచిస్తున్నాను! అంత అల్లరి నీలిమ ఇప్పుడెంత మౌనంగా మారింది! ఏకాంతంగా ఉన్నప్పుడు ఏవేవో కబుర్లు చెప్పుకోవాలన్పిస్తుంది నాకు. వసపోసిన పిట్టలా వాగేస్తూ ఉంటాను.

ఉన్నట్టుండి — "నేనే వాగుతున్నాను, నువ్వేమీ మాట్లాడవ్ — నేనుకూడ మాట్లాడనులే —" అని రెండు నిమిషాలు అలిగి కూర్చుంటాను. ఈ దినం కూడ అదే చేసాను.

"కాదు, హరీ నువ్వు మాట్లాడుతూవుంటే వినడం నా కిష్టం! నువ్వలా మాట్లాడుతూవుంటే నేనిలా వింటూ, నిన్ను చూస్తూ, నిద్రాహారాలు మాని, జన్మజన్మలు ఇలాగే ఉండిపోతాను!"

నా నీలిమేనా ఈ మాటలన్నది? నిజంవేనా, జన్మజన్మలు నన్ను చూస్తూ కూర్చోవాలన్పిస్తుందా తనకు? ఇదే నిజమైతే... ఓహ్!... నేనెంత అదృష్టవంతుణ్ణి!! కాని... నాకింకో అనుమానం! నేనింతగా తనను గురించి ఆలోచిస్తాను కదా... మరి... తనుకూడ నన్ను గురించి ఇలాగే ఆలోచిస్తూ ఉంటుందా...? అలా అయితే ఎంత బాగుండు!!



వంటలు

పులిహోర ఆవకాయ

కావలసిన వస్తువులు :

మామిడికాయలు – 25, ఉప్పు – ¼ శేరు, కారం – ¼ శేరు, ఆవపిండి – ¼ శేరు, నూనె– 1 కె. జి., ఇంగువ – తగినంత, మినపప్పు – ¼ కప్పు, శనగపప్పు – ¼ కప్పు, ఆవాలు – 3 స్పూన్లు, జీలకర్ర–3 స్పూన్లు, కరివేపాకు, ఎండు మిర్చి – 4.

తయారుచేయు విధానం :

ముందుగా మామిడికాయల్ని తడిగుడ్డతో తుడిచి ఆరపెట్టుకోవాలి. కాయల్ని తడి లేకుండా చూసుకుని కత్తిపీటతో చిన్న, చిన్న ముక్కలుగా చేసుకుని ముక్కల్లో జీడి తీసివేసి బాగా తుడిచి మంచి పళ్ళెంలోకి పోసుకుని ఉంచుకోవాలి. ఆవపిండి, కారం, ఉప్పు ఒక మంచి బేసిన్‌లోకి పోసి బాగా కలుపుకోవాలి. తరువాత ముక్కలు పిండిలో కలిపేముందు కొంచెంగా పసుపు వేసి నూనె కలిపి జాడీలోకి తీసుకోవాలి. బాణలిలో నూనె ఎసరుపెట్టి కాగిన తర్వాత శనగపప్పు, మినపప్పు, ఎండుమిర్చి ముక్కలు, ఆవాలు, జీలకర్ర, ఇంగువ వేసి వేయించాలి. దించేముందు కరివేపాకు కూడా వేసి చల్లారిన తర్వాత మామిడికాయ ముక్కల్లో పొయ్యాలి. రెండు రోజుల తర్వాత ఆవకాయను తిరగ కలిపి పెట్టుకోవాలి. ఈ ఊరగాయ ఎక్కువ నెలలు నిలవ ఉండదు.

నూపప్పు ఆవకాయ

కావలసిన వస్తువులు :

మామిడికాయలు – 25, నూగుండ – ¼ శేరు, కారం – ¼ శేరు, ఉప్పు – ¼ శేరు, ఆవపిండి – 1 సోలడు, నూనె – ¼ కె. జి.

తయారుచేయు విధానం :

మామిడికాయల్ని శుభ్రంగా కడిగి ఆరపెట్టాలి. తరువాత బాగా తుడిచి పెట్టుకోవాలి. కాయలమీద తడి ఉండకూడదు. ఆవకాయ కత్తిపీటతో మామిడికాయల్ని తగిన సైజుల్లో ముక్కలు చేయాలి. ముక్కల్లో జీడి తీసివేసి

రకరకాల ఆవకాయలు

బాగా తుడిచి ముక్కల్ని ఒక పళ్ళెంలో పోసుకోవాలి. తరువాత కారం, ఉప్పు, నూపొడి, ఆవపిండి ఒక పళ్ళెంలో పోసుకుని బాగాకలపాలి. పిండిలో కొంచెం కొంచెంనూనెపోస్తూముక్కల్ని కలిపి జాడీలో వెయ్యాలి. ముక్కలు అన్నీ అయిపోయిన తర్వాత మిగిలిన పిండిని ముక్కలుమీద చల్లి నూనె పోసి మూతపెట్టాలి. మూడురోజుల తర్వాత ఆవకాయను బాగా కలిపి నూనె అవసరం అనుకుంటే కలుపుకోవాలి. ఈ ఊరగాయ ఎక్కువ రోజులు నిల్వ ఉండదు.

పెసరపిండి ఆవకాయ

కావలసిన వస్తువులు :

మామిడికాయలు–25, కారం – ¼ కిలో, ఉప్పు – ¼ కిలో, పెసరపప్పు–½ కిలో, పసుపు – 1 చెంచా, ఆవపిండి – ¼ కిలో, జీలకర్ర – 2 స్పూన్లు, మెంతులు – 2 స్పూన్లు, నూనె – 1 కిలో.

తయారుచేయు విధానం :

మామిడికాయల్ని తడిగుడ్డతో బాగా తుడిచి ఆరపెట్టుకోవాలి. తరువాత పొడిగుడ్డతో బాగా తుడిచి కత్తిపీటతో తగిన సైజులో ముక్కలు చేసుకోవాలి. ముక్కల్లో జీడి తీసివేసి ముక్కలు కూడా బాగా తుడిచి పళ్ళెంలో పోసి ఉంచుకోవాలి. పెసరపప్పును దోరగా వేయించి తిరగలిలో పోసి మెత్తగా పిండి విసురుకోవాలి. ఒక మంచి బేసిన్‌లో ఆవపిండి, కారం, ఉప్పు, పెసరపిండిని పోసి బాగా కలిసేలా కలుపుకోవాలి. పసుపు, నూనె కలిపి ఉంచుకున్న పిండిలో వేసి మామిడికాయ ముక్కలు కలిపి శుభ్రంగా ఉన్న జాడీలో పోసుకోవాలి. మెంతులు, జీలకర్ర కూడా పిండిలోనే కలపాలి. మిగిలిన నూనె ముక్కల్లో పోసి రెండు రోజుల తర్వాత తిరగ కలిపి ఉంచుకోవాలి. ఈ ఊరగాయి చాలా రుచిగా ఉంటుంది. ఎక్కువ నెలలు నిల్వ ఉండదు.

— పి. భానుమతికాత్యా

ఈ రోజు సాయంత్రం 'బీచ్'లో ఇదే విషయం అడిగేను —

"నీలూ... పదే పదే నువ్వు నాకు గుర్తొస్తూ ఉంటావు. ఈమధ్య చదువుమీదకూడ ధ్యాస ఉండడంలేదు. తెరచిన పుస్తకంలో నీ నవ్వులు తప్ప మరొకటి కన్పించడంలేదు. పుస్తకం మూసేసి నిన్ను గురించే ఆలోచించాలన్పిస్తుంది. మరి... నీకూ... అలాగే ఉంటుందా ? అసలు నీకు నేను గుర్తొస్తానా ?" అని భయం భయంగా, గడగడా అడిగే సీను (చెంప వాస్తుందేమోనని నా భయం!) నీలిమ చిన్ననవ్వు నవ్వి ఊర్కొంది క్రింది చూపులు చూస్తూ. నాకు కొంచెం ధైర్యం వచ్చింది.

"చెప్పు నీలిమా, నీకూ అలాగే ఉంటుందా ?"

"హరీ, అది తెలుసుకోవాలని నీకెందు కంత ఆశ ?"

"మరి, నేను తెల్సుకోవద్దా ?"

(నా భయం నాది, ఇదంతా వన్‌వే ట్రాఫిక్కేమోనని) అప్పుడు అతి నెమ్మదిగా అంది నీలిమ —

"హరీ, హర్డ్ మెలొడీస్ ఆర్ స్వీట్...

వినిపించని రాగాలు

బట్ దోజ్ అన్‌హర్డ్ ఆర్ స్వీటర్ !"

ఓహ్, ఎంత మధురంగా అంది ఆ మాట ! వినిపించే రాగాలు మధురంగా ఉంటాయట. కాని... వినిపించని రాగాలు ఇంకెంతో, మరెంతో మధురాతి మధురం ! !

తన మనస్సులోని భావాన్ని ఎంత అందంగా, ఎంత సున్నితంగా చెప్పింది నా నీలు! నేను పిచ్చోడిలా ఏవేవో వాగుతుంటాను. కాని, తను ... ఈ ఒక్క వాక్యంలో తన హృదయాన్ని విప్పి నా ముందు పెట్టింది. ముగ్ధమనోహరంగా, సిగ్గుల మొగ్గై ఈ మాటలంటున్నప్పుడు ఆ కళ్ళలోని సంపెంగలను తనివిదీరా ఆఘ్రాణించాలన్పించింది ! ఆ లేత బుగ్గలలో దాగిన గులాబి మొగ్గలను ఒక్కమారుగా చుంబించాలన్పించింది !!

ప్రపంచమంతా ఎంతో సుందరంగా కన్పించసాగింది ... ఉవ్వెత్తున ఎగసిపడే ఆ కెరటాలలో దాగిఉన్న అందాన్ని ఈనాడే దర్శించగలిగాయి నా కళ్ళు ... ఒకదాని వెనుక ఒకటిగా పరుగులిడి ఎగిరిపడే ఆ కెరటాలు ఒకరి కొరకు ఒకరు పరుగులిడే ప్రేయసీ ప్రియుల్లా అగుపించాయ్ ! లోకమంతా ప్రేమ మయంగా కన్పిస్తోంది !!!

ఎంత భావ గర్భితమైన మాట చెప్పింది నా నీలిమ ! 'కీట్స్'గారి 'ఓడ్ ఆన్ ఎ గ్రేషియన్ అర్న్' నేనెన్నిసార్లు చదువలేదు ? కాని, ఈ ఊహ నాకెప్పుడూ రాలేదే !! ఓ 'కీట్స్' మహానుభావా, ఎంత అనుభవంతో చెప్పావయ్యా నీవీ మాట ! ఇన్నినాళ్ళుగా నాలో దాగిఉన్న అనుమానాలు, అపనమ్మకాలు – అన్నీ ... అన్నీ ... ఒక్కసారిగా పటాపంచలైపోయాయ్.

ఈ దినం ఎంత గొప్పది ? నా ప్రియసఖి హృదయాన్ని చదువగలిగిన ఈ రోజు నా జీవితంలో మధురాతి మధురంగా నిలిచిపోయే మరపురాని రోజు! ఇప్పుడు నాకెంతో ఆనందంగా ఉంది !! నా హృదయం ఎంతో ఉప్పొంగిపోతోంది !!!

వినిపించని రాగాలు ... !

అన్‌హర్డ్ మెలొడీస్ ... !!

వినిపించని రాగాలు మధురాతి మధురం ... !!! ★


"అసాధారణమైన
అల్లం ముక్కని
'ప్రియ'
స్నేహంతో కాకలు దీరిన
కమ్మదనాన్ని!"


GINGER
PICKLE
priya

సినిమా

—జి.వి.జి.

ఛాయ, సత్యం సంగీతం, కృష్ణ కూర్పు, శ్రీనివాసరాజు శిల్పం, నందం హరిశ్చంద్రరావు సహ దర్శకత్వం, కూచిపూడి రాజేంద్రప్రసాద్ సహకార దర్శకత్వం, కావుగంటి రమణరావు నిర్వహణలో రామినేని నిర్మాత. జూన్ 6న విడుదల.

కొత్తమలుపుగా కస్తూరి తిలకం పేరు మార్పు

"ఏప్రిల్ 13 నుంచి 23 వరకు కృష్ణా జిల్లాలోని పెదఓగిరాల, వుయ్యూరులో; ఏప్రిల్ 24 నుంచి 30 వరకు విజయవాడలో షూటింగ్ జరిగింది. మే చివరి వారంలో రెండు పాటలు, పేచ్‌వర్క్ పూర్తిచేస్తాం," అన్నారు ఆర్. అప్పన్న. ఈయన సమర్పణలో శాంతి ఆర్ట్ క్రియేషన్స్ తయారుచేసే చిత్రంలో శ్రీధర్, సంగీత, నరసింహరాజు, అనుపమ, వంకాయల, అత్తిలి లక్ష్మి, వల్లం నరసింహారావు, ఇంద్రాణి, గరగ, శ్రీనివాస్, సాంబశివరావు పాత్రధారులు. "కథనంలో కొన్ని చేర్పులు మార్పులు వల్ల కథాపరంగా 'కొత్తమలుపు' అని పేరు మార్చవలసి వచ్చింది," అని తెలిపారు డైరెక్టర్ ముత్యాల సుబ్బయ్య.

'రాణీకాసుల రంగమ్మ'లో ఒక దృశ్యం





'ఇదే నా సవాల్'లో రజనీకాంత్

పాలు – నీళ్ళలో పాపాత్ముల పాట్లు

లలిత (జయప్రద) హాలులోకి మెల్లగా అడుగుపెట్టింది. సూరమ్మ (సూర్యకాంతం), (రావి) కొండలరావు, కబీర్‌దాస్ ఒక్కసారిగా లేచి, ఎదురొచ్చారు.

"ఆగు! ఎంత ధైర్యమే నీకు? మావాడ్ని కొట్టేస్తావా?" అన్నాడు కొండలరావు.


"మా అందరి కళ్ళు కప్పి పారిపోయేది కాక – ఎవడో తాగుబోతు వచ్చినాడిచేత, రౌడీ వచ్చినాడిచేత వీళ్ళిద్దర్నీ కొట్టిస్తావా? ఇదిగో, చూడూ! ఇన్నాళ్ళూ మేమిద్దరం వేర్లైనా–ఇప్పుడు మేమిద్దరం కలిసి ఓ నిర్ణయానికొచ్చాం," అంది సూరమ్మ, కొండలరావుతో చేతులు కలుపుతూ. అతగాడు "ఆస్తిలో సగం తీసుకొని, పెళ్ళి చేసుకోకుండా మేం వెళ్ళిపోతాం," అన్నాడు.

"ఆ మిగతా సగం నేను తీసుకొని, మా అబ్బాయిని నీకిచ్చి పెళ్ళి చేస్తా. తిరపతిలో పెళ్ళి! ఈ రాత్రే ప్రయాణం – పద," అంటూ లలితను తోసింది సూరమ్మ.

దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వంలో లీలా రామకోటేశ్వరరావు సమర్పించే తెలుగు చిత్ర ఇంటర్నేషనల్ వారి "పాలు – నీళ్ళు" చిత్రంలో మోహన్‌బాబు, రమాప్రభ, చలం, నిర్మల, అశోక్‌కుమార్, సరోజ, బేబీ సరస్వతి ఇతర పాత్రధారులు. ...కె. ఎస్. మణి



వివా
పగలూ రాత్రీ చేవనిచ్చే పానీయం



గొప్ప రుచి!

గతి శీలమైన నేటి ప్రపంచంలోని వత్తిడికి తట్టుకోవాలంటే,
చేవనిచ్చే వివా మీ కెంతో అవసరం.

వివా రోజంతటికీ కావలసిన చేవను పెంపొందిస్తుంది!

వివాలోని ఆధునికమైన సూత్రీకరణ మూలంగా, దీనిలో ఎక్కువ శక్తినిచ్చే 'మాల్ట్', 'టిష్యూ'ను పెంపొందించే ప్రోటీన్లూ ఉన్నాయి. ఇవి పనికీ, ఆటకీ కావలసిన శరీర శక్తిని పెంపొందిస్తాయి.

వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది రాత్రి పూట!

పడుకోబోయే ముందు, వేడి వివా ఒక కప్పు తీసుకుంటే, అది మీకు సరియైన పద్ధతిలో నిద్ర పట్టేలా చేస్తుంది. మీరు ప్రొద్దున్న చలాకీగా, తాజాగా పుంజుకుని, నిద్ర లేచే దాకా పోషక శక్తిని సమకూరుస్తూనే ఉంటుంది!

వివా లేకుండా జీవితంలో యింత ఆనందం ఎక్కడుంటుంది గనక!

వివా ఎక్కువ విలువ నిస్తుంది!

ఒక్క బాటిల్ వివాని ఆరోగ్యాన్నిచ్చే మరే యితర పానీయంతోనైనా పోల్చి చూస్తే, యిది మరి ఎక్కువ కప్పుల పానీయాన్ని యిస్తుంది.

JiL జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

ASP-JIL-3-79 TEL R

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



సినిమా

కామరాజు కథ

"ఏలూరు దగ్గరున్న కొవ్వలి గ్రామంలో జూన్ 7 నుండి 25 వరకు ఒకే షెడ్యూల్‌లో చిత్రం పూర్తవుతుంది," అన్నారు మాగంటి వెంకటేశ్వరరావు. ఈయన గతంలో "దేవతలారా దీవించండి, సింహగర్జన" చిత్రాల నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించారు. ఇప్పుడు జయభేరీ ఆర్ట్ మూవీస్ పతాకంలో "కామరాజు కథ" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దాసరి నారాయణరావు ఆశీస్సులతో ఆయన జన్మదినం మే 4న జాలాది గీతాన్ని రికార్డు చేయించారు. మురళీమోహన్, మాధవి, ప్రభాకరరెడ్డి, షావుకారు జానకి, గిరిబాబు, అల్లు రామలింగయ్య, సుమిత్ర, ప్రసాద్‌బాబు, స్మిత, మాస్టర్ సురేష్ వగైరా నటవర్గం. చక్రవర్తి, ఉదయరాజ్, రాజగోపాల్, రంగారావు, వి. ఎం. కృష్ణ, శ్రీనివాస్, రవీంద్రబాబు, కర్నాటి అనువేశ్వరరావు ప్రభృత సాంకేతికవర్గం. వసుంధర కథకు రాజాచంద్ర స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు.

'రోజులు మారాలి'లో రాజేశ్వరి, చంద్రమోహన్


అందమైన సాయంకాలం...
ఇది క్యాంపా సమయం అది ఎంతో మధురం
Campa
Campa
Campa Cola
Campa
Campa
Campa Cola
క్యాంపా
లెమన్ ఆరెంజ్ కోలా
ఉరవళ్లు త్రొక్కే ఉల్లాసపానీయం క్యాంపా
KIRON /C/81/1

సినిమా

● అత్తగారి పెత్తనంలో జానకమ్మ పెద్దరికం

ప్రభు (మురళీమోహన్), చిత్ర (సరిత)తో వెళ్ళిపోతూంటే జానకమ్మ (షావుకారు జానకి)కి ఉప్పెనలా దుఃఖం ముంచుకొచ్చింది. "ఒరేయ్, ప్రభూ! ఆగరా! ఏరా, నవమాసాలు మోసి, నా కడుపు చించుకుని నీకు జన్మనిచ్చాను. పాతికేళ్ళపాటు నా రక్తమాంసాలు పంచి నిన్ను పెంచాను. ఈనాడు నీ కిష్టమైన అమ్మాయిని పెళ్ళి చేసుకోడానికి నేను ఒప్పుకోలేదని – అంతా మర్చిపోయి, కన్నతల్లిని నన్ను కాదని తోలగదోసుకుని వెళ్ళిపోతున్నావా? పోరా, పో!"



"తాగుబోతు – తిరుగుబోతు" కలర్ చిత్రం రచయిత, నిర్మాత, దర్శకుడు శ్రీ తోట రామమోహన్‌రావుతో, సహాయ దర్శకుడు వి. వి. కోటయ్య, నటుడు పాల్, వి. నిరంజన్‌బాబులు, చర్చిస్తున్న దృశ్యం.

"కాదమ్మా … మరి … మరి –" ప్రభు ఏదో చెప్పబోయాడు.

"నువ్వు మాట్లాడకురా! దీనికంతటికీ కారణం ఈ మాయలాడి. నోరూ వాయీ లేని నీకు మాయ మాటలు చెప్పి, నా మీదకే ఉసిగొల్పింది," అంటూ చిత్రవైపు తిరిగింది. "ఏమ్మా, నీ ప్రేమే జయిస్తుందని ప్రతిజ్ఞ చేశావ్ కదూ? చివరికి నీ ప్రేమే జయించిందిలే!" అని కళ్ళు అద్దుకుంటూ, "ఊఁ! నీ మొగుడికి తల్లిని నేను. నా కొడుకుచేత మూడు ముళ్ళు వేయించుకున్న కోడలుపిల్లవు నువ్వు. చెట్టంత అత్తగార్ని ఎదురుగా నిలబడి ఉంటే, కాళ్ళకి నమస్కారం చేయాలన్న జ్ఞానం కూడా లేదా?" అంది జానకమ్మ. వెంటనే చిత్ర "అత్తయ్యా!" అంటూ పాదాభివందనం చేసేసరికి జానకమ్మ కనుకొలకుల్లోని దుఃఖాశ్రువులు ఆనందబాష్పాలుగామారాయి.

దగ్గుబాటి భాస్కరరావు నిర్మించిన అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ వారి "అత్తగారి పెత్తనం" చిత్రానికి రాజాచంద్ర స్క్రీన్‌ప్లే, సంభాషణలు, దర్శకత్వ బాధ్యతలు వహించారు. ★

వేలాది కుటుంబాలు అనాదిగా వాడుతున్న
లవంగనూనె ప్రభావాలన్నింటినీ ప్రామిస్‌లో మళ్ళీచూసారు.

లవంగనూనెతో కూడిన సాటిలేని టూత్‌పేస్ట్ ప్రామిస్

మీరూ ఎందుకు వాడి చూడకూడదు మరి!



ప్రామిస్
దంతక్షయంనుండి రక్షణకు తోడ్పడుతుంది. నోటినితాజాగా రూపొందించి దుర్వాసనను అరికడుతుంది.

బల్సారా ఉత్పాదన


ఆరోగ్యంచిందే పళ్ళు,
చిగుళ్ళు, తాజాశ్వాస–
అదే మరి ప్రామిస్ వాగ్దానం.

CHAITRA-BLS-453 TEL

అధిక ప్రజాదరణ కారణంగా ఖాళీ ట్యూబ్ ఆఫరును 30 జూన్ 81 వరకు పొడిగించబడిన

ఆ ముగ్గురూ......

సూర్యదేవర రామమోహనరావు



తెల్లవారితే హైద్రాబాద్‌లో ఇంటర్వ్యూ. ఎన్నో ఇంటర్వ్యూల మాదిరి ఇదీ పర్సైన్ కాదన్న నిరాశ మదిలో కదులుతున్నా, చూస్తూ చూస్తూ ఇంటర్వ్యూ వదులుకోలేని సంజయ్ మనసంతా చికాగ్గా, ఆందోళనగా ఉంది

ఉద్యోగం కోసం మూడేళ్ళుగా తిరగటంతో పాతికేండ్లకే వేదాంతం, నిరాశావాదం చోటు చేసుకున్నాయి సంజయ్‌లో.

ఎన్నో కష్టాలు, బరువులు, బాధ్యతలు మోసిన తండ్రి రంగనాధంలో ఆశావాదం కంటే సెంటిమెంట్ బలంగా ఉండటంతో ''ఏమో ! ఏ పుట్టలో ఏ పాముందో ఎవరు చూడొచ్చారు ? అన్ని దండగల్లో ఇదొక దండగ అనుకుందాం. ఈ ఇంటర్వ్యూకి వెళ్ళిరా'' అంటూ తీర్మానించటంతో సంజయ్‌కి హైద్రాబాద్ బయలుదేరక తప్పలేదు.

రాత్రి పదకొండు గంటలకి నందిగామ నుంచి హైద్రాబాద్‌కి ఒక ఎక్స్‌ప్రెస్ వుంది. సంజయ్ వెళ్తే ఈ బస్సులోనే వెళ్ళాలి. కరక్టు టైమ్‌కి బయలుదేరితే ఉదయం ఐదున్నరకల్లా హైద్రాబాద్ చేరుకుంటుంది.

రాత్రి పది కావస్తోంది. చలికాలం కావటంతో అప్పటికే చల్లటి ఈదురు గాలి మొదలయింది. తండ్రి హెచ్చరికతో లేచిన సంజయ్ సర్టిఫికెట్స్ వున్న ఫైలు, ఇంటర్వ్యూల కోసమే దాచుకున్న ఒకే ఒక మంచి బట్టల జత జీర్ణం కావస్తోన్న బ్రీఫ్‌కేస్‌లో సర్దుకొని తండ్రిచ్చిన యాభై రూపాయలు భద్రంగా దాచుకొని బస్ స్టాండ్‌కి బయలుదేరాడు.

సంజయ్ బస్‌స్టాండ్‌లోకి అడుగుపెట్టే సరికే బస్ రడీగా ఉంది. సంజయ్ వెంటనే బస్సెక్కి ముందు వరుసలో కండక్టర్ సీటు వెనక సీటులో విండో సైడ్ కూర్చున్నాడు బ్రీఫ్‌కేస్ వడిలోకి సర్దుకుంటూ.

ప్రయాణీకులు ఒక్కొక్కరే బస్సెక్కు తున్నారు. కాలం పదకొండు గంటలు కావస్తోంది. ఇంకొద్ది నిముషాల్లో బస్ బయలుదేరుతుంది.

సంజయ్ ప్రక్కనే ఒక పల్లెటూరు రైతు కూచున్నాడు. కదిలించకముందే తన వ్యవసాయ బాధలు, ఊరి రాజకీయాలు ఏకరువు పెడుతున్నాడు.

పదకొండు గంటలు దాటి రెండు నిముషాలవుతోంది. డ్రైవర్ బస్ ఎక్కి హారన్ కొడుతున్నాడు, బస్ బయలుదేరటానికి సిద్ధంగా ఉందని తెలియజేయటానికి.

క్రింద తమ తమ బంధువులతో, స్నేహితులతో కబుర్లు చెప్పుకొనే ప్రయాణీకులంతా గుడ్‌బై చెప్పేసుకొని బస్ ఎక్కారు. వారి వెనుకే కండక్టర్ ఎక్కాడు. డ్రైవర్ బస్ స్టార్ట్ చేసి హైద్రాబాద్ రోడ్డు వైపుకు త్రిప్పటానికి రివర్స్ చేస్తున్నాడు. అంతలో ఓ కాకీదుస్తులతను పరిగెత్తుకుంటూ వచ్చి డ్రైవర్‌తో ఏదో మాట్లాడాడు. ఏం చెప్పాడోగాని డ్రైవర్ ఇంజన్ ఆపేసి కండక్టర్‌కి సైగ చేసాడు. డ్రైవర్, కండక్టర్ ఓ క్షణం ఏదో మాట్లాడుకున్నారు.

దూరం కావటంతో ఏం మాట్లాడు కుంటోంది వినపడకపోయినా, డ్రైవర్ చెపుతున్నదానికి కండక్టర్ అభ్యంతరం చెబుతున్నట్లుగా అనిపించింది సంజయ్‌కి.

కొద్ది క్షణాల్లోనే డ్రైవర్, వెనుక కండక్టర్ బస్ దిగి ఆఫీసు రూమ్‌లోకి జొరబడ్డారు.

అలా పోయిన వారిద్దరూ ఎంతకూ బయటకు రాలేదు. బస్‌లో ప్రయాణీకులంతా అసహనంగా తమ తమ సీట్లలోంచి కదులు తున్నారు.

అర్థాంతరంగా బస్ ఆపి డ్రైవర్, కండక్టర్ ఎందుకు ఆఫీస్ రూమ్‌లోకి జొరబడ్డారో ఎవరికీ అంతుబట్టడంలేదు.

సంజయ్‌లో కంగారు బయలుదేరింది. ఇంటర్వ్యూకి అందుకోవాలంటే ఉన్న మార్గం ఈ బస్సెక్కటే. ఇది కాస్త అకారణంగా ఆలస్యం చేస్తోంది. అప్పుడే పన్నెండు గంట లయింది. బస్సు వెంటనే బయలుదేరితే తప్ప లాభం లేదు.

అంతలో అంబాసిడర్ కారొకటి సరాసరి


మనోహరమైన
సరికొత్త రూపంలో...
POND'S VANISHING CREAM
POND'S VANISHING CREAM
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్
ఇప్పుడు 20 గ్రాం. 40 గ్రాముల రెండు నాజూకయిన ట్యూబ్‌లలో పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ *
HTM-PIL-2474
బయటకు నన్నగా కనిపిస్తే లోపల తక్కువ క్రీమ్ వున్నట్లు అర్థంకాదు. 70 గ్రాం. 40 గ్రాం. 20 గ్రాం సైజ్‌లలో జాడీలు వస్తున్నాయి. అందమైన అట్టపెట్టెలో వస్తున్న ఈ జాడీలు విరగవు మరియు తేలికయినవి.
మీ చర్మాన్ని ఎప్పుడు మృదువుగానూ, నున్నగానూ, తాజాగాను వుంచేటట్లు పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ అందించే వాగ్దానం. అది ఎప్పుడు కాపాడుతున్నది.
* కొన్ని ప్రదేశాలలో మాత్రమే లభిస్తుంది.
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్

బస్‌స్టాండ్‌లోకి రావటమేగాక తామున్న బస్ ప్రక్కనే వచ్చి ఆగటం సంజయ్‌కి వింతగా అనిపించింది.

బస్‌స్టాండ్‌లో చిన్న కల కలం బయలు దేరింది. కారణం కోసం తడుములాడు కుంటుండగా కారులోంచి ఖద్దరు లాల్చీ, ఖద్దరు పంచె, భుజంమీద ఉత్తరీయం, చేతిలో పొన్నుకర్రతో ఒక భారీశరీరం దిగింది.

ఆ ఆకారాన్ని చూడగానే స్ఫురించింది, అతనెవరయిందీ. వారే ది గ్రేట్ ఎమ్.ఎల్.ఏ. ఏడుకొండలు. పొట్ట కోస్తే నక్కజిత్తులే తప్ప అక్షరం లేని వేలిముద్ర ప్రజా ప్రతినిధి.

ఆర్థిక శాస్త్రంలో అ, ఆ రాని ఎమ్.ఎల్.ఏ. కి దేశ ఆర్థిక స్థితి ఎలా తెలుస్తుంది? ద్రవ్యోల్బణం అంటే అర్థం కాని శ్రీవారికి రూపాయి విలువ, ధరల పెరుగుదల అసలే అర్థంకావు. ప్రజా సమస్య లేమిటో తెలియదు. తెలిసిందల్లా అక్రమంగా ఎన్ని మార్గాల ద్వారా సంపాదించుకోవచ్చని.

ఖర్మగాలి ఈ మధ్య ఓ రైతు కొద్దిగా పేపర్ జ్ఞానంతో ఇరాన్, ఇరాక్ ఎందుకు కొట్టుకుంటున్నాయి అనడిగితే "ఆ మాత్రం తెలియదూ ... మినిస్టరు సీటు కోసం" అన్నాట్ట చటుక్కున. హతోస్మి ... భారత రాజకీయాలు ... ప్రజా ప్రతినిధులు ... అనుకుంటూ చల్లగా జారుకున్నాడా రైతు. సంజయ్ శ్రీవారి జ్ఞాపకాల నుంచి బయట పడ్డాడు. ఎమ్.ఎల్.ఏ., శ్రీవారి చుట్టూ జనం ప్రోగడిపోయారు. అంతలో బస్ స్టాండ్ ఆఫీసులోంచి డ్రైవర్, ఆఫీసుక్లర్కు పరిగెత్తుకుంటూ వచ్చి శ్రీవారికి ప్రణామాలు అర్పించారు.

దాదాపు మరో పావుగంటకు శ్రీవారు తన జరీ కండువా సర్దుకుంటూ, తెచ్చి పెట్టుకున్న రాజ ఠీవితో వచ్చి తామున్న బస్ ఎక్కి ముందు సీటులో కూర్చున్నాడు. వారితోపాటు వారి మిత్రుడు సేఠ్ ఒకాయన వారి ప్రక్కనే కూర్చున్నాడు. సేఠ్ చేతిలో తోలు సంచి చూడగానే ఏదో జరగరాని పనేదో జరిపించుకోవటానికి శ్రీవారిని, బరువుని తీసుకొని రాజధాని నగరానికి బయలు దేరినట్లనిపించింది సంజయ్‌కి.

బస్ ప్రక్కన నిలబడ్డ శ్రీవారి భజన బృందం శెలవు తీసుకుంటామన్నట్లు వినయంగా వంగి వంగి నమస్కరిస్తున్నారు. వారికి అభయమిస్తున్నట్లు, మీ పనులు చేయటానికే హైద్రాబాద్ వెళ్తున్నట్లు,

ఆ ముగ్గురూ...

ఎలాంటి రూల్సునైనా అతిక్రమించి మీ పనుల్ని చేసి పెడతానికే గదా డబ్బు పుచ్చు కుందన్నట్లు తన వామ హస్తం అలవోకగా గాలిలో కదిపారు శ్రీవారు.

శ్రీవారు ఎక్కి ఎక్కటంతో చెక, చెక డ్రైవర్ తన సీటులో కూచుని ఇంజన్ స్టార్ట్ చేసాడు.

బస్‌లో వాళ్ళంతా ఊపిరి పీల్చుకున్నారు ఒంటిగంట కన్నా బస్ బయలుదేరినందుకు.

బస్‌లో కొంతమంది ప్రయాణీకులు తమ సీట్లలోంచి లేచివచ్చి శ్రీవారి ఎదురుగా చేతులు కట్టుకొని తలవొంచి నిలబడి వారు చెప్పే ఉపన్యాసం వింటున్నారు భక్తితో.

శ్రీవారి వెనుక సీట్లోనే ఉన్న సంజయ్‌కి ఈ న్యూసెన్స్ భరింపరానిదిగా వుంది.

సంజయ్ టిక్కెట్టు తీసుకొని పెరిగిన బస్ ఛార్జీలు తలచుకొని నిట్టూర్చాడు. డీజిల్ రేటు, బస్ ఛాసిస్ రేటు, టైర్ల రేటు, స్పేర్ పార్ట్సు రేటు పెరిగినందున ఛార్జీలు పెంచక తప్పటంలేదు. ఇందులో మా తప్పేంలేదు అంటూ సమాచార శాఖవారి ప్రకటనలు చెబుతున్నాయి.

దుబారా ఖర్చు, టైర్లు, స్పేర్ పార్ట్సు అదృశ్యం కావటం, టికెట్ లెస్ ట్రావెలర్స్‌ని అనుమతించటం, ఛైర్మెన్ పదవుల్లో వుండే పెద్దలు అందినంతవరకూ తినటం మూలాన నిర్వహణా భారం పెరిగి అది సామాన్య మానవుడి మీద పడుతోంది అనేది నిర్వివాదాంశం.

పెద్దగా ఉపన్యాసం ఇస్తున్న శ్రీవారు ఉండుండి వేస్తున్న చచ్చు జోక్కి తనే పెద్దగా నవ్వటం, దానికి భజన బృందం వంత, భరించటం ప్రయాణీకులకి ఇబ్బందిగా ఉన్నా చేసేదిలేక ఊరుకున్నారు.

బస్సులో ప్రయాణీకులందరికి టిక్కెట్టు కొట్టాడు కండక్టర్. ఆఖరిగా శ్రీవారి ప్రక్కనున్న సేఠ్‌ని ఉద్దేశించి 'టిక్కెట్ ప్లీజ్' అన్నాడు.

సేఠ్ తలెత్తి కండక్టర్‌వైపు ఆశ్చర్యంగా చూసాడు, నేనూ సాధారణ ప్యాసింజర్లా టిక్కెట్ తీసుకోవాలా అన్నట్లు.

ఆ చూపులకి అర్థం తెలియని ది యంగ్ కండక్టర్ మరలా 'టిక్కెట్ ప్లీజ్' అన్నాడు సౌమ్యంగా.

ఏమిటీ నీ ధైర్యం? ఏమిటీ అహూయిత్యం? అన్నట్లు చూసాడు సేఠ్ ఈసారి కండక్టర్ వైపు. వెంటనే తనని అనుకొనున్న శ్రీవారి చూపుల్లోనే చూపిస్తూ కండక్టర్‌ని కళ్లతో గదమాయించాడు.

'నేను, ది గ్రేట్ ఎమ్.ఎల్.ఏ. శ్రీవారితో ప్రక్కనే కూచోవటం, వారికి అతి సన్నిహితుడ కావటమే నా అర్హతగా భావించి టిక్కెట్ కొట్టనవసరంలేదని ఎంతకీ ఈ కుర్ర కండక్టర్ అర్థం చేసుకొని చావడేం' అని సతమతమవుతున్నాడు సేఠ్.

మూడోసారి మరలా 'టిక్కెట్ ప్లీజ్' అన్నాడు కండక్టర్ అసహనంగా.

ప్రయాణీకులంతా ఆశ్చర్యంగా ఈ తంతు చూస్తున్నారు.

అంతలో 'ఏరోయ్ కండక్టరూ వీడు మనోడే' అన్నాడు శ్రీవారు తాపీగా.

కండక్టర్, సంజయ్‌తోపాటు బస్‌లో ప్రయాణీకులంతా ఆశ్చర్యపోయారు శ్రీవారి ధోరణికి.

సేఠ్ గొప్పగా ఫీలవుతూ తన వేస్ట్ కోటు సర్దుకున్నాడు కండక్టర్ వైపు, మిగతా ప్రయాణీకుల వైపు చూపులు మార్చి మార్చి చూస్తూ. 'ఇంతమంది జనంలో తనొక్కడే గదా ఎమ్. ఎల్. ఏ గార్కి అతిసన్నిహితుడు' అని చాలా గర్వంగా ఉంది సేఠ్‌కి.


టిక్కెట్ తీసుకోకపోవటమేగాక, ఏరోయ్ అని శ్రీవారు సంబోధించటం కండక్టర్‌కి బాధ కల్గించింది.

ఎమ్. ఎల్. ఏ కి పాస్ వుంటుంది. అంతవరకు బాగానే వుంది. ఎమ్. ఎల్. ఏ ప్రక్కనున్నతను అతని అనుచరుడైతేనేం, అంగరక్షకుడైతేనేం, భక్తుడైతేనేం, భజన పరుడైతేనేం? అవేమి బస్ పాస్‌కి అర్హతలు కావుగదా!

ఇవే భావాలు బస్‌లోని అందరిలో కల్గాయి, ఒక్క శ్రీవారికి, సేఠ్‌కి, వారి భజనపరులు ఇద్దరు ముగ్గురికి తప్ప.

కండక్టర్ ఎంతవరకు నిలబడగలడు? సాధారణ ఉద్యోగి. బ్రతుకుదెరువుకి ఉద్యోగం చేస్తున్నవాడు. బ్రతుకంటే భయముంటే వుండవచ్చు. బ్రతుకంటే భయమున్నవాడు నీతికి, నిజాయితీకంటే బ్రతుకుదెరువుకే కట్టుబడతాడు. ఇతను అలాగే కట్టుబడొచ్చు. ఈ మాత్రమైనా నిలబడ్డాడంటే అతనిలో ఏ మూలో ఆవగింజంత నిజాయితీ ఉండి వుంటుంది. సంజయ్ ఆలోచనలు ఇలా సాగుతున్నాయి.

సంక్రాంతి శుభాకాంక్షలతో



'అదెలా వీలవుతుంది ? పాస్ మీకు. సేఠ్ టిక్కెట్ తీసుకోవాలి' ధైర్యంగా అన్నాడు కండక్టర్.

కండక్టర్ నీతి, నిజాయితీకి ఆ పైన అతని ధైర్యానికి "హియర్, హియర్" అంటూ చప్పట్లు కొట్టాలని బస్‌లో వాళ్ళందరికీ అనిపించినా, బ్రతుకంటే భయపడేవాళ్ళు గనుక మనస్సుల్లో మాత్రమే కండక్టర్‌కి అభినందనలు తెలిపారు.

శ్రీవారికి కండక్టర్ నిజాయితీ తెగ కోసం తెప్పించింది.

"నా విషయం నీకు తెల్దరోయ్ కుర్ర కుంక! నాను టిక్కట్టు అక్కర్లేదంటే అక్కర్లేదంతే" కండక్టర్‌పై విషం కక్కేలా చూస్తూ యాసగా అన్నాడు.

అయినా కండక్టర్ కదల్లేదు అక్కడ్నుంచి. ఆ క్షణంలో అతని ముఖంలో కన్పించే టెన్షన్ చూస్తే, తన ఉద్యోగ ధర్మం కోసం ఎంత పట్టుదలగా నిలిచింది అర్థమవుతుంది.

"నా కెదురు తిరిగినో డెవడూ బతికి బట్ట కట్టలా. నాను తలుచుకుంటే రేపీ పాటికి నిన్ను శ్రీకాకుళం అడవుల్లోకి ట్రాన్స్‌ఫర్ చేయిత్తా, తెలిసిందా ?" శ్రీవారు ఫైర్ అయిపోయాడు.

"రేపటి దాకా నేనీ ఉద్యోగంలో వుంటే ట్రాన్స్‌ఫర్ చేయిద్దురుగాని. ఇంకాసేపట్లో చెకింగ్ స్క్వాడ్ వస్తే ఈ రాత్రే నా ఉద్యోగం పోతుంది, ఇతనికి టిక్కెట్ కొట్టకపోతే" అన్నాడు కండక్టర్ వ్యంగ్యంగా.

"ఓరి కుర్రనాయాలా ! అదా నీ భయం ? అది సెప్పేడవ్వేం ? నీకేం కాకుండా చూత్తాలే చెకింగోళ్ళొస్తే" అన్నాడు శ్రీవారు ధీమాగా.

"ఒక ప్రజా ప్రతినిధిగా మీరు ఇలా చేయటం ఏం బాగోలేదు. నిజాయితీని ప్రోత్సహించాల్సిన మీరే ఇలా చేయటం దారుణం" అన్నాడు సంజయ్ ఆ దౌర్జన్యం సహించటం ఇక తనవల్లకాక.

శ్రీవారు గిరుక్కున వెనక్కి తిరిగి చూసాడు. బస్‌లో వాళ్ళంతా సంజయ్ ధైర్యానికి విస్తుపోయారు.

కండక్టర్ మొఖం ఓ క్షణం మతాబులా వెలిగింది, తనని సపోర్ట్ చేసేవాళ్ళు ఒకళ్ళయినా ఉన్నందుకు.

ఈ చిన్న సపోర్ట్ చాలు నాకన్నట్లు నిర్భయంగా టిక్కెట్ కొట్టితీరాలనే పట్టుదల కొచ్చాడు కండక్టర్.

ఆ ముగ్గురూ...

"మీ కుర్రనాయాళ్ళకి బతకటం తెల్దు. మర్యాదగా కూకోండి. ఇంకాట్టే వాగితే చేయి చేసుకోవాల్సొత్తది." తన అవాగిరికతని వెల్లబెట్టాడు శ్రీవారు తన మాటలద్వారా.

ఈ గలాభా అంతా చూసిన సేఠ్‌కి కంగారు పట్టుకుంది. టిక్కెట్ తీసుకోక పోయినందుకు ఇంత గొడవ జరుగుతుందనుకో లేదు. ఎప్పటిలాగే ఫ్రీగా పోతుందనుకున్నాడు. కాని ఈసారికిక లాభంలేదు, అనే నిర్ణయాని కొచ్చి 'ఎందుకొచ్చిన గొడవ. టిక్కెట్ తీసుకుంటాలేండి' అన్నాడు సేఠ్ శ్రీవార్ని ఉద్దేశించి.

"ఠఠ్... వీల్లేదు... టిక్కెట్ కొనలేక కాదు, ఇది నా ప్రెస్టేజి కొచ్చను. నన్ను ఈ కుర్ర కండక్టర్రూ, బ్రతుకుదెరువుకి కాకీ బట్టలేసుకొని, తోలు సంచి తగిలించుకున్న ఈ ముస్టోడు నన్ను సవాల్ చేత్తాడా? వీడెంత, వీడి బతుకెంత? ఆర్‌టీసీ మినిట్టర్‌కి ఒక్క ఫోను కొడితే రేపీపాటికి పుట్టుపాతు మీదుంటాడు" అగాడు శ్రీవారు ఆయాస పడిపోతూ.

ఇంతలో డ్రైవర్ బస్‌కి బ్రేక్ వేసి కండక్టర్‌కి సైగ చేసాడు.

డ్రైవర్ ఏం హితబోధ చేసాడోగాని కామ్‌గా ఇంజన్ ప్రక్కనే ఉన్న సింగిల్ సీటులో కూర్చుంటూ ఓసారి శ్రీవారి వైపు, సేఠ్ వైపు చూసాడు కండక్టర్.

ఆ చూపుల అర్థం వారికి తెలిస్తే ఉరేసుకొనుందురు.

* * *

"నిజమే... ఇందులో నీ తప్పేం లేదని వ్యక్తిగతంగా నమ్ముతున్నాను. నీ నిజాయితీని అభినందిస్తున్నాను. కాని నేనూ ఉద్యోగినే. నువ్వు క్రింద తరగతి, నేను పై తరగతి. ఈ తేడాయే తప్ప ప్రస్తుత పరిస్థితుల్లో మరింకేంలేదు. ఎంత ఐ. ఏ. యస్. అయిన ఐ. పి. యస్. అయినా అధికార పార్టీ ఒత్తిడులకి లొంగాల్సిందే.

నీపై ఏ అభియోగం చేయలేదు. కాని నిన్ను సస్పెండ్ చేయమన్నారు. ఎందుకూ అని అడగాల్సిన నా విద్యుక్తధర్మం బ్రతుకు భయంతో బయటపడలేదు.

కారణం ఉన్నా లేకున్నా, ఆ కారణం సబబైనది అయినా కాకున్నా పైవాళ్ళు చెప్పారు గనుక నిన్ను సస్పెండ్ చేయక తప్పదు. ఇందుకు నీ మీద నేను వ్యక్తిగత సానుభూతి చూపించటం తప్ప మరేమి చేయలేను. ఎందుకంటే ఈ దేశంలో అందునా ఈ సమాజంలో బ్రతకాలి అంటే కొన్నిటిని దాచుకోవాలి, మరికొన్నిటిని అమ్ముకోవాలి, ఇంకొన్నిటిని తాకట్టు పెట్టాలి.

నీవు నీతికి, నిజాయితీకి కట్టుబడ్డావు. మంచిదే. కాని ఆ సందర్భంలో కొండను ఢీ కొన్నావు. అదే ఇంతకీ చేటు."

"ఇదెంతి అన్యాయం సార్? నా విద్యుక్త ధర్మం నిర్వర్తించినందుకు సస్పెండ్ చేయటం ... " అర్థోక్తిలో ఆగాడు కండక్టర్.

సిగ్గుతో, అవమానంతో తలవొంచుకున్న ఓ ఐ. ఏ. యస్. ఆఫీసర్ కండక్టర్ ముఖంలోకి చూడలేక "నేను ఒక సహాయం మాత్రం చేయగలను; నీ ఉద్యోగం పోకుండా చూస్తాను. అంతకు మించి నేనేం చేయలేను. ప్లీజ్ అండర్‌స్టాండ్ మీ" -ఓ సీనియర్ ఐ.ఏ.యస్. ఆఫీసర్, గొప్ప అడ్మినిస్ట్రేటర్‌గా పేరు తెచ్చుకున్న ఆఫీసర్ పాతికేండ్లు నిండని ఓ యువ కండక్టర్ ముందు తలొంచాడు వ్యవస్థని తిట్టుకుంటూ, అలాంటి వ్యవస్థలో తనూ ఒక సమిధ అయినందుకు నొచ్చుకుంటూ.

"బ్రతుకు భయంతో నా నిజాయితీని అమ్ముకొని జీవితాంతం కుళ్ళి కుళ్ళి చావలేను. నా ఉద్యోగానికి ఈ రోజే రాజీనామా చేస్తున్నాను" అన్నాడు ఒక స్థిర నిశ్చయాని కొచ్చిన కండక్టర్.

కుళ్ళిపోయి దుర్గంధ భూయిష్టమైన వ్యవస్థలో పుట్టిన ఒక యువతరం ప్రతినిధి నీతి, నిజాయితీ కోసం స్వచ్ఛందంగా బలి అయిపోతుంటే తొలిసారిగా తనమీద తనే జాలిపడ్డాడు ఓ బిగ్ ఆఫీసర్.

నిజాయితీకి నిలబడి పరాజయం పొంది తల వొంచిన ఓ సాధారణ ఉద్యోగి, అవినీతికి నిలబడి దాన్నే గెలిపించి దాన్ని తన ఘన విజయంగా భావించి తలెగురవేసిన ప్రజా పతినిధి, బ్రతుకు భయంతో తనని తానే తాకట్టు పెట్టుకున్న ఓ ఆఫీసర్ ఆ ముగ్గురూ... ఈ వ్యవస్థలోనివాళ్ళే !! ★



దివ్యమైన
తెలుపు
డెట్ యొక్క
తెలుపు
క్రొత్త ఫార్ములా
డెట్
డిటర్జెంట్ ఉతికే పౌడర్
det
det
పోటిలేని వుతుకు శక్తి, అదనపు నురుగు,
తాజా సువాసన మరియు దివ్యమైన తెలుపు!


లిమ్కాతో అనుక్షణం
సేదతీరును మరుక్షణం
లిమ్కా, జమైకన్ నిమ్మ మరియు సిసిలియన్ నిమ్మపళ్ల వల్లని, తిల్లను రుచి, సువాసనల సంగమం. బాక్టీరియా రహిత పానీయం. మీ దాహం తీర్చడానికి దీనిలో 'ఐసోటానిక్' లవణాలున్నాయి. విటమిన్ సి కూడా. కాలరీలు కావాలనుకునేవారు ఇతర పానీయాలకు బదులు లిమ్కానే ఎంచుకుంటారు.
లిమ్కా. మీ ఇంటిల్లిపాదినీ రంజింపజేసి అన్ని వేళలా మీ సేదతీర్చే పానీయం—ఇంటా, బయటా కూడా.
ఈతకొట్టి పైకొచ్చాక, ఇష్టంతో తాగేది లిమ్కా.
ఈత కొట్టాక సేదతీర్చే గుటక.
బాక్సింగ్ పిడులు మెచ్చేది, లిమ్కా, వారికి నచ్చేది.
పోటీ తర్వాత సేదతీర్చే పానీయం.
సైకిలు తొక్కే సమయం, లిమ్కా పానం రసమయం.
షికారు తర్వాత సేదతీర్చే పానీయం.
పిక్నిక్ సరదా కిలకిలలు, లిమ్కా నవ్వుల గలగలలు.
బయటకు వెళ్లినప్పుడు సేదతీర్చే పానీయం.
కేంటీన్ కబుర్ల సమయంలో, మెదులును లిమ్కా మదిలో!
కులాసాగా కబుర్లు చెప్పుకుంటూ తాగే పానీయం.
Limca
లిమ్కా
నిమ్మ కాయ నరులా మజా నివ్వగల పానీయం
RADEUS/PE/L-2-81

మహాకవి పి. గణపతిశాస్త్రి :

మిత్రులు శ్రీ గణపతిశాస్త్రికి వండర్ బాయ్ ఆఫ్ ది వరల్డ్! అని సన్నిహితులు పెట్టిన ముద్దు పేరు. ఆయన అద్భుత రసమూర్తి. ఆ అద్భుత రసమే ఆయనను ఉత్తమ కవిగా తీర్చిదిద్దింది. శాస్త్రిగారి మరొక అదృష్టం చెప్పిన కవితనంతా బాగుందనేవారు మొదటినుంచి ఉండడం. ఆయన హృదయం సున్నితం. భావాలు సుందరాలు. శబ్దజాలం శిరీషకుసుమపేశం. 1938లో బందరులో నవ్యసాహిత్య పరిషత్తు సమావేశంలో

"హృదయము విప్పికొనిక మరెవ్వరు
నాకిట జీవితమ్ములో
సదయత ద్రవ్విప్పిపోయితి
వనంత గభీరము నీయఖాతము
బ్రదుకు భరింపరాని యెదో
భారమునంబడి కూలు శూన్యమై
కదలగబోయి కూలబడు
కన్నులు చిల్లులువోవు తామసిన్.
బ్రతికిన కొన్ని నాళులు నవోర
కవిత్వ కళా మహత్త్వపో
వ్రతమున బద్ధ కంకణత
వర్తిది వాఙ్మయ యజ్ఞవేది
నాహుతియయిపోయినావెటో మహాప్రాభృత
మూర్తివి మేము మాత్రమే
యతుకుల బొంతలీ బ్రదుకు
లట్టులె యీడ్తుము శుష్కవీధులన్"

అని కరుణరసపూరితంగా కొంపెల్ల జనార్దనరావు స్మృతిని చదివి శ్రోతల మనస్సులను నీరు చేశారు. శ్రీ శాస్త్రి తూర్పు గోదావరి జిల్లా కట్టుంగ గ్రామములో 1911 ఫిబ్రవరి 24న జన్మించారు. తండ్రి పిలకా అగ్నిహోత్రులుగారు, తల్లి శ్రీమతి కనకమ్మగారు. ఏడుగురు సోదరులు. వీరిలో శ్రీ పిలకా నరసింహమూర్తి విఖ్యాత చిత్రకారులు, డాక్టర్ పి.ఎస్. కృష్ణమూర్తి విఖ్యాత హోమియోపతి వైద్యులు. చిన్ననాడు శ్రీ గొర్తి లక్ష్మణశాస్త్రి, శ్రీ వడలి లక్ష్మీనారాయణశాస్త్రి గార్ల వద్ద సంస్కృతం చదివి విజయనగరంలో మహారాజా సంస్కృత కళాశాలలో చేరి మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రి, శ్రీ వఝుల చినసీతారామస్వామిశాస్త్రి, శ్రీ పి. వి. రామానుజస్వామి మున్నగు వారివద్ద అలంకార వ్యాకరణాలు చదివి సాహిత్య విద్యాప్రవీణ, ఉభయ భాషా ప్రవీణ, పి. ఓ. ఎల్. పరీక్షలలో ఉత్తీర్ణులయ్యారు. 1934 నుంచి 1946 వరకు రాజమండ్రిలోని ఆంధ్ర యువతీ సంస్కృత కళాశాలలోను, వీరేశలింగం హైస్కూలులోను సంస్కృతాంధ్ర పండితులుగా ఉన్నారు. 1946లో శాస్త్రిగారి జీవితంలో పెద్దమలుపు. పత్రికా రచనలో ప్రవేశించారు. ఆంధ్రశిల్పి అనే మాసపత్రికకు, చక్ర అనే ఆంగ్ల మాస పత్రికకు 1949 వరకు సంపాదకులు. అవి ఆగిపోగానే ఆంధ్రపత్రికలో చేరి దాదాపు 15 ఏళ్లు ఉపసంపాదకులుగాను, ఆంధ్రప్రభవార పత్రికలో మరి ఆరేళ్లు ఉప సంపాదకులుగాను

హైదరాబాదు నోట్ బుక్

పనిచేసి విరమించారు. ఆంధ్రపత్రికలో ధారావాహికంగా మహాభారతం, హరివంశం, దేవీభాగవతం వ్యావహారిక భాషలో వ్రాశారు. ప్రస్తుతం భాగవతం వ్రాస్తున్నారు. విశాలనేత్రాలు, కాశ్మీర పట్టమహిషి, నాగమల్లిక, శ్రీకృష్ణగోపి, గృహిణి, హేమపాత్ర, అందని చందమామ మున్నగు నవలలు, ప్రాచీన గాథాలహరి [ఐదుసంపుటాలు] చైత్ర పూర్ణిమ, మున్నగు కథలసంపుటాలు, రత్నోపహారం, నిర్భాంతామారుకం, ప్రమద్వర శారదామణి మనసం అనే కావ్యాలు ప్రచురించారు. సినిమా పాటలు చాల వ్రాశారు. వంగ నవలలు గృహ దహనం, కవి లను అనువదించారు. ఆంగ్లం నుండి సోక్రటీసు వాణిని, ఫ్రెంచి నుంచి కొన్నిరచనలు అనువదించారు. విశాల నేత్రాలు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ బహుమతి పొందింది. సాహిత్య ఆకాడమీకి ఒక దఫా సభ్యులు. బొంబాయి, పూనా, తిరువేంద్రంలలో జరిగిన రచయితల మహాసభలలో పాల్గొన్నారు. చెన్నపురిఆంధ్ర మహాసభ, కళాభారతి, సన్మానం అందుకొన్నారు. శాస్త్రిగారు గ్రాంథికంలోను, వ్యావహారికంలోను సుకుమారంగా రచన సాగిస్తారు. వీరి మొదటి కవిత వాత్స భాగ్యం వ్యవహార భాషలో సాగింది. చిన్ననాటి రచనలు తమకే నచ్చక గోదావరిలో పడేశారు. ఇంకా మూడు సంపుటాల కథలు, మూడు సంపుటాల రేడియో నాటికలు ప్రచురణ కావాలి. ఇంకా సాంఘిక నవలలు, కవిత వ్రాయాలని ఉబలాటపడుతున్నారు. రామాయణం త్వరలో పూర్తి చేస్తారు. విద్యార్థిదశ నుండే కీర్తి వరించిన శాస్త్రిగారు.

"అజ్ఞాతభిమానిం.ని, అహాయ నిమతించి,
ఔను నిజమన్నంత అదియే ప్రతిష్ఠయ్యె
అందలమ్మెక్కించె నంతియే గాని వి
ఖ్యాతిలోనే మున్న దరయ నేడక్కటా!

అని ఆలోచనలో పడ్డారు. శాస్త్రిగారు గిడుగు రామమూర్తి గారితో గాఢా పరిచయం తర్వాత వ్యావహారికవాది అయి, కాకినాడ పి. ఆర్. కాలేజి ఉద్యోగం పోగొట్టుకున్నారు. ఇంత సేవ చేసిన గణపతి శాస్త్రిగారికి ఏ విశ్వవిద్యాలయమైనా గౌరవ డాక్టరేట్ ఇవ్వదా!


గూండాలకు కొరడా దెబ్బలు :

మే దినోత్సవ సందర్భంగా హైదరాబాదు జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ప్రసంగిస్తూ, దుర్జన్య చర్యలకు పాల్పడే గూండాల విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, గూండాలను అరెస్టు చేసి, గల్లీ గల్లీలో తిప్పి కొరడాతో కొట్టమని ఉత్తరువు చేశానని అన్నారు. రాష్ట్రంలో ఎవరు దుర్జన్య చర్యలకు పాల్పడినా అరెస్టు చేయగలమని ఆయన అన్నారు.

ఉపశ్రుతి :

ఏం సార్ మీరు కౌలాలంపూర్ వెళ్లలేదా, ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభల కోసం?— అనడిగాను డాక్టర్ వీరభద్రశాస్త్రిని. పాపం ఆయన కోలాహలంపురంలోనే [మద్రాసు అట్లు ర్లలోనే] ఉండిపోయారు గదా. కౌలాలంపూర్ ఎక్కడిది?— అని ఎదురుప్రశ్న వేశారు మిత్రులు శ్రీ యార్లగడ్డ అంజనేయులు.

— తిరుమల రామచంద్ర.



గర్భిణిపై అత్యాచారం !

మధురాంతకం అనే వూరిలో ప్రభుత్వ పార్టీ అన్నా డి. ఎం. కె. ఆఫీసు పక్కనున్న వో ఖాళీ గదిలో దూలానికి పదహారేళ్ల పిల్ల జ్ఞాన సుందరి అనే గర్భిణి స్త్రీ కొనవూపిరితో మార్చి తొమ్మిదో తేదీ మిట్ట మధ్యాహ్నపు వేళ వేలాడుతోందట. ఆమె తల్లి బొక్కమ్మ గుండెలు బాదుకొని ఏడుస్తూండగా బాబూలాల్ అనే అతను చీరను కత్తితో కోసి జ్ఞాన సుందరిని దింపి వో సోడా పట్టించి అక్కణ్నుంచి వో కారులో మధురాంతకం ఆసుపత్రికి తీసుకు వెళ్లి అక్కడ కుదరక చెంగల్పట్టుకు తీసుకెళ్తే అక్కడామె చనిపోయిందట.

ఈ విషయంలో ఇందిరాగాంధి కూడా జోక్యం కలుగజేసుకునే సరికసలు విషయం బయటపడ్డదట. బొక్కమ్మపోయినేడు తమవూరువచ్చిన వో అన్నా డి. ఎం. కె. ఎం. ఎల్. ఏ.ను జీవనోపాధికి 'మార్గం' చూపమని అడిగితే అతను మధురాంతకం వచ్చి తన సెక్రెటరీని చూడమన్నాడట. ఆ ప్రకారం ఆమె అహమ్మద్ పాషా అనే అతన్ని కలుసుకుందట. ఆ పాషా బొక్కమ్మ కూతురు జ్ఞాన సుందరిని తన ఇంట్లో పని మనిషిగా పెట్టుకున్నాడట. అతని భార్య అతిన్యాయం చేసి, ఇద్దరు మగ పిల్లల్నొదిలిపోయిందట. అతను ఆ ఇద్దరి పిల్లలితోనూ, తన తల్లితోనూ ఉంటున్నాడట. అతను చక్కగా పుష్టిగా నల్లరాతి బొమ్మలా ఉన్న జ్ఞాన సుందరి మీద మోజు పడ్డాడట. తత్ఫలితంగా ఆమె గర్భవతి అయిందట. గర్భస్రావం కుదరలేదట. దాంతో ఆమె నాతడో అయిదొందలు యిచ్చి వదుల్చుకుందామనుకున్నాడట. తల్లీ కూతుళ్లు ఒప్పలేదట. ఇహ చేసేదేమీ లేక మార్చి తొమ్మిదో తేదీన ఆఫీసుకు రమ్మన్నాడట. అక్కడ అతను మరో ముగ్గురు పార్టీ వర్కర్లతో ఉన్నాడట. బొక్కమ్మను నీ సాక్షిని తెచ్చుకో అనేసరికామె యీ విషయం బాగా తెలిసిన బాబూలాల్‌ను తీసుకురావడానికి జ్ఞాన సుందరిని అక్కడే వదిలేసి వెళ్ళిందట. బాబూలాల్, ఆమె తిరిగి వచ్చేసరికి వూహించరాని, లేని దృశ్యం కనపడిందట.

శవ పరీక్షలో జ్ఞాన సుందరికి గర్భంమీద బలమైన దెబ్బలు తగిలినట్లు, గర్భస్థ శిశువు చనిపోయినట్టు, ఆనకామె చనిపోయినట్టు తేలిందట.

పసిబిడ్డను అమ్మిన డాక్టర్ !

వారణాసికి చెందిన పందొమ్మిదేళ్ల పూర్ణిమ అనే ఆమె కాన్పు కోసం రాణిభోగిదేవిబిర్లా మాతృ మందిర్ ఆసుపత్రిలో చేరి పండంటి మగ పిల్లాణ్ణి కన్నదట. ఆ మగ పిల్లాణ్ణి మార్చి 23వ తేదీ రాత్రి ఇద్దరాడవాళ్ళొచ్చి పిల్లాడెంత బాగున్నాడో అని ఎత్తుకు ముద్దాడారట. ఆంతలో అటొచ్చిన మరో యువకుడు పిల్లాడు ఎంత ముద్దొస్తున్నాడో అని వారి చేతులలోంచి తీసుకున్నాడట. పూర్ణిమ, ఆమె అత్తగారూకూడా ఇదేమిటని కాస్త ఇబ్బందిగా చూస్తూండగా ఆ యువకుడు టక్కునాపిల్లాడితో పరుగెట్టి పారిపోయాడట.

ఆ పసి పిల్లాడిని డాక్టరు దులాల్ చంద్ చటర్జీ పిల్లలు లేని రమాదేవి అనే ఆమెకు అయిదు వేలకు అమ్మాడట. రమాదేవి గొడ్రాలట. తన కంటూ పిల్లాడు పుట్టే తీరాలని ఆమె ఆ డాక్టరును కోరి కడుపుతో ఉన్నట్టు ఆయన ఆసుపత్రిలో చేరి, తనకెలాగయినా వో పసి పిల్లాడిని సంపాదించి పెట్టాలని కోరిందట. తత్ఫలితంగా డాక్టరుగారి భార్య మాలాచటర్జీ, ఆ రమాదేవి యిచ్చిన అయిదు వేలకు ఆశపడి ఆ ఆసుపత్రికి చెందిన లీలామణి సింగ్ అనే నర్సుతో చేరి యీ ఘాతుకం అతి నేర్పుగా నిర్వహించిందట.


పసి పిల్లాడితో స్వగ్రామం తిరిగి వెళ్లిన రమాదేవిని చూసిన ఇరుగు పొరుగు వారు కడుపూ కాలూ లేకుండా, నెలలు రాకుండా పిల్లాడేమిటని అనుమానించి పోలీసులకు తెలియజేశారట. పోలీసులా పిల్లాడిని తిరిగి పూర్ణిమకు వప్పగించారట.


ఉసిరి చేసే మేలు !

రాతి ఉసిరి కాయ రోజూ తిన్నందువల్ల దంత క్షయం ఏర్పడదనీ, చిగుళ్లు గట్టి పడతాయని, నోటికి దుర్వాసన వుండదనీ, పైత్యం వంటివి శరీరాని సోకవన్నీ విజ్ఞానులభిప్రాయ పడుతున్నారట— పడిసిండి.

అవుట్‌డోర్‌కి బలైన హాలీవుడ్ నటులు !

అటా (దేశం)కు చెందిన స్నో కెన్యాన్ అనే ప్రదేశంలో ది కాంకరర్ అనే హాలీవుడ్ సినిమాలో అవుట్ డోర్ సీనులు కొన్ని తీశారట. నటుడు జాన్‌వైన్ అందులో నటించాడట. ఆనక ఆయన కాన్సరు వ్యాధితో చనిపోయారట. ఆ స్నో కెన్యాన్‌లో అణు శక్తి ప్రయోగాలు చేసిన కారణాన్న అక్కడి వాతావరణమంతా కలుషితమయి పోయిందట. ఆ సినిమా షూటింగులో పాల్గొన్న 220 మందిలో 91 మందికి కాన్సరు జబ్బు సోకి అందులో 46 మంది యిప్పటికి చని పోయారట. ప్రఖ్యాత సినిమా నటి సూసన్ హావర్డ్ కూడా కాన్సరు జబ్బుతో చనిపోయిందట. ఆమె కూడా ఆ సినిమాలో ఆ ప్రదేశంలో షూటింగులో పాల్గొందట.




LIFEBUOY
for health
LIFEBUOY SOAP
ఎక్కడ
లైఫ్‌బాయ్
ఉన్నదో అక్కడ
ఆరోగ్యము ఉన్నది
లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానం చేస్తే మీకు
పరిశుభ్రంగా ఉంటుంది. తాజాగా, హాయిగా
వుంటారు. లైఫ్‌బాయ్ వాడకం మీకు ఆరోగ్య
ప్రదమైనది. జ్ఞాపకం వుంచుకోండి.
లైఫ్‌బాయ్
మురికిలో గల క్రిములను
కడిగి వేస్తుంది
హిందుస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి





వంటలు

లేతమామిడాకు పచ్చడి

కావలసిన వస్తువులు:— లేతమామిడాకులు 20, కొద్దిగా చింతపండు, కావలసినంత ఉప్పు, ఎండుమిరపకాయలు 6, 2 చెంచాలు నూనె, ఎండుకొబ్బరి చిన్నముక్క, బెల్లం చిన్నముక్క లేదా చక్కెర ఒక స్పూను, ధనియాలు 3 స్పూనులు.

తయారుచేయు విధానం :- లేతమామిడాకులు చిన్నచిన్న ముక్కలుగా కోసి వుంచుకొనవలెను. స్టౌపై బాణలి వుంచి అందులో వేరుశనగనూనె వేసి అందులో మామిడాకు ముక్కలను వేయించుకొనవలెను ఎండుమిరపకాయలు, ధనియాలు కూడా వేర్వేరుగా వేయించుకొనేది. పైచెప్పిన వస్తువుల నన్నిటిని ఒకటి తరువాత ఒకటి వేసి మెత్తగా రుబ్బుకోవాలి. ఈ పచ్చడి చాలా రుచిగా వుండును.

— ఏ. జోగలక్ష్మి


పనసగింజల వడలు

కావలసిన వస్తువులు : పనసగింజలు25, శెనగపిండి150గ్రా, పచ్చిమిర్చి 10కాయలు, ఎండుకారం 1 చెంచా, జీలకర్ర అరచెంచా, ఉప్పు, నూనె తగినంత.

తయారుచేయు విధానం : పనస తొనలు తినగావచ్చిన గింజలను ముందుగా కొంచెం ఉప్పు వేసి, వుడికించాలి మెత్తగా వుడికిన గింజల పై పొర బాగా తీసి, రోటిలో వేసి, బండతో మెత్తగా దంచాలి పచ్చిమిర్చిని చిన్నముక్కలుగా తరుగుకొని వుంచుకోవాలి. తరువాత శెనగపిండి దంపి, వుంచుకున్న గింజలముద్ద, కారం, జీలకర్ర, పచ్చిమిర్చి తరుగు, ఉప్పు వేసి, తగినంత నీరుపోసి వడల పిండి మాదిరి కలపాలి. తరువాత బాణలిలో నూనె పోసి, స్టౌవ్ మీద పెట్టాలి. నూనె బాగా మరిగాక ఈ కలిపి వుంచుకున్నముద్దనుంచి వడల మాదిరి వత్తి నూనెలో వేసి వేయించుకోవాలి. ఎర్రగా వేగుతే బాగుంటాయి.

—కె. తాయారమ్మ





★ వారఫలం ★

12-6-1981 శుక్రవారం మొదలు
18-6-1981 గురువారం వరకు

మేషం: వ్యాపారం సాఫీగా సాగే మార్గమున్నది. అధికారుల సహాయం చెప్పదగిన ప్రోత్సాహం, ఉద్యోగ వృత్తులందు సంభవం. రాజకీయంగా చాలామంది ఇబ్బందులను ఎదుర్కొనవలసి రావచ్చు. పత్రికా ప్రకటన వ్యాపారంలో లాభించే మార్గమున్నది. స్త్రీలకు : నూతనోద్యోగ ప్రయత్నాలు ఫలవంతంగానున్నవి. శుభకార్యానుకూలతకు నాంది ప్రస్తావన జరుగుతుంది.

వృషభం : పుస్తక విక్రేతలకు, ప్రకటనకర్తలకు అనుకూల వాతావరణంగల వారం. వారం వారం ఇంతేనా? అనుకోకుండా లాభదాయకమైన సంఘటనలుండగలవు. వ్యాపార, వ్యవహారానుకూలత చెప్పదగిన సమయమని గ్రహించి నడుచుకోండి. అన్నివిధాలా లాభదాయకమైన వారమే. స్త్రీలకు : చాలామందికి ఉద్యోగంలో ప్రగతి, చివరకు కొందరకు ప్రమోషన్ లభించే మార్గమున్నది.

మిధునం: మీ ఇంట శుభకార్యం జరిగే అవకాశం గలదు. బంధుమిత్రులమూలాన లాభదాయకమైన దినం. వ్యాపార విస్తరణకు అనుకూల సమయంగా గ్రహించాలి. మీ మేలు కోరినవారున్నారు. గురు గ్రహానుకూలత వలన, శుభకార్య విషయంగా ముందుకు వెళ్లడం, వ్యయం చేయవలసి రావడం సంభవం. స్త్రీలకు : విద్యా వైజ్ఞానికరంగాలలో అనుకూలతగలదనుట నిస్సంశయం.

కర్కాటకం : ఎవరితో ఎలా మెలగాలో, ఎలా స్నేహం చేయాలో, ఎలా మాట్లాడవలెనో తెలిసికొని మెలగండి. సర్వకార్యసిద్ధికి అవకాశం గలదు. బంధువర్గీయులు సహాయం చేయనున్నారు. ఒకవేళ అది వ్యాపార విషయం కావచ్చు, వ్యవహారరంగంలో కావచ్చు. స్త్రీలకు : విదేశ ప్రయాణమో, దూరదేశ ప్రయాణం నిమిత్తమో కావచ్చు, లబ్ధిగల వారమే.

సింహం: ఇతరులతో మనకేమి అని భీష్మించుకోరాదు. నలుగురతో కలసిమెలసి ఉండుట ఈ వారం ముఖ్యంగా నేర్చుకోవలసిన సమయం. బంధువులమూలాన ఇబ్బందులు ఎదురుకాగలవు. వ్యాపారంలో ఇబ్బందిలేదు. బాహాటంగా చేయవలసిన సమయమే. స్త్రీలకు : అతి ముఖ్యమైన విషయాలు పరిష్కరింపబడుటకు అనుకూల వారం. ఆరోగ్య లోపం ఏర్పడవచ్చు.

కన్య : చాల ఓపికతో, శాంతంగా, నవ్వుతూ పనులు సర్దుబాటు చేసికోవాలి. అనవసరమైన ప్రస్తావనలకు పోరాదు. కుటుంబ విషయాలు బాధాకరంగా ఉండగలవు. ధనధాన్య సేకరణలో ఇబ్బందులు రాగలవు. స్త్రీలకు : ఉన్నత విద్యార్జనకు మార్గాలేర్పడగలవు. దూరదేశ ప్రయాణానుకూలత కూడా సంభవమే.

తుల : అనేక రీతుల ఆదాయమున్నా, బంధు ప్రీతికో, మిత్రులను సంతోషపెట్టుటకో, ఆదాయాన్ని మించిన వ్యయం చేయనున్నారు. ఉద్యోగ యత్నాలకు దిగాలిగాని, నూతనోద్యోగ ప్రాప్తి చాలమంది విషయంలో చెప్పదగి ఉన్నది. స్త్రీలకు: వృత్తిలో, ఒకవేళ ఉద్యోగం చేసే వారికి అనుకూలత గల వారమే.

వృశ్చికం: ప్రత్యక్షంగా మీకు అపకారం జరగదు. నూతన వ్యాపారం ఉత్సాహజనకంగా జరిగిపోతుంది. భాగస్తులతో చేసే వ్యాపారం కూడా విజయవంతంగా జరిగిపోయే అవకాశమున్నది. తోటల మూలాన, గృహాల వలన ఆదాయం చెప్పనీలున్నది. స్త్రీలకు : అన్నివిధాలా సదవకాశమున్నది. ఏ వ్యాపారమైనా స్త్రీల పేరునే వ్యవహరించడం, స్థాపించడం న్యాయం.

ధనుస్సు : ఆదాయమున్నది. సదవకాశాలు లభింపనున్నవి. మీ తాలూకు వస్తువులు పోయే అవకాశమున్నది. జాగ్రత్తపడటం న్యాయం గదా! చాలమంది విషయంలో రోడ్డు ప్రమాదం కూడా సంభవించే అవకాశముంటుంది. స్త్రీలకు : ఉద్యోగ వృత్తులందు, శుభ కార్య విషయములందు ప్రగతి సంభవం. స్థూలంగా ఏవో ప్రణాళికలు అమలు సందుంచగలరు.

మకరం : ఆశించిన విషయంలో ఆశాభంగం. పెద్దవారో చిన్నవారో కొన్ని గంటలో, కొంత కాలమో కనిపించకుండా పోతారు. జాగ్రత్త. రావలసిన డబ్బు చేతికందే మార్గమున్నది. కుటుంబంలోని పెద్దవారి ఆరోగ్య విషయంలో బాగా శ్రమించవలసిన అవసరంకూడా ఏర్పడనున్నది. స్త్రీలకు : కుటుంబ కార్యభారం, శుభకార్యాలోచనలుండగలవని గ్రహించండి.

కుంభం: చిత్రరంగ వ్యాపారంగాని, భారీ వ్యాపారంగాని, జాయింటు వ్యాపారంగాని, ప్రభుత్వ రంగానికి సంబంధించిన వ్యవహారాలుగాని, రాజకీయముగా జరగవలసిన పనులు గాని, అన్నివిధాలా ఆశాజనకంగా కనిపించగలవు. స్త్రీలకు : సంగీతంలో, రచనలో వాద్య విశేషములందు ప్రజ్ఞగలవారికి, అనుకూలత గల వారం.

మీనం : ఉద్రేకపూరిత వాతావరణం, చుట్టుప్రక్కలవారితో, అధికారులతో, పరిచితులతో, మిత్రులతో గొడవలు రానున్నవి. జాగ్రత్త. కళావ్యాసంగంతో, సభాకార్యక్రమంతో, సంఘ సేవాపరాయణత్వంతో, నూతనంగా ధనం వెచ్చించి, కొందరు ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకొనుటకు అనుకూల పరిస్థితులున్నాయి. గ్రహించండి. స్త్రీలకు ; ఉన్నతోద్యోగాలకు ప్రాకులాట, సభాకార్యక్రమములలో పాలుపంచుకోవటం, స్వల్పాదాయం చెప్పవీలున్న వారం.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ధర్మపథం — గొంతెమ్మ కోరికలు

మానవులకు ఎట్టి కోరికలూ ఉండకూడదని వేదాంత వేత్తలు అంటారు. కాని కోరికలు లేకుండా ఉండడం సాధ్యమయేపని కాదు. అయితే- మనం కొంత ప్రయత్నిస్తే కోరికలను తగ్గించుకోవడం కొంతవరకూ సాధ్యం కావచ్చు. ఎక్కువ కోరికలు పెట్టుకుంటే- అవి జరగనప్పుడు మనస్సుకు ఎంతో బాధ కలుగుతుంది. అందువల్ల అవి చాలా మితంగా ఉండడం ఎంతో అవసరం.

కొన్ని కోరికలు అసాధ్యాలు కాక సామాన్యమైనవిగానే ఉండవచ్చును. కాని, మనం అనుకున్న ప్రకారం- మనం కోరిన విధంగా జరగకపోవచ్చును. అలా జరగక పోతే వాటిని కూడా గొంతెమ్మ కోరికలనే అంటారు.

ఒక యింటి యజమానురాలికి- యింట్లో ఆవును పెంచుకుని సంరక్షణ చేయాలనే కోరిక చాలాకాలం నుంచీ ఉన్నది. నాణెం తెలిసిన ఎవరిచేతనైనా కొనిపించి ఇంటికి తేవడానికి ఆమె కిష్టంలేదు. తీరా యింటికి వచ్చేక తనకు నచ్చక పోతే డబ్బు వృథా అవుతుంది. అందువల్ల ఆమె ఎలాంటి ఆవు కావాలో తాను మొదట ఆలోచించుకొని, నిర్ణయించుకొని, ఆమిదనే స్వయంగా సంతకు వెళ్ళాలని సంకల్పించుకున్నది

ఆవు చాలా సాధువుగా ఉండాలి చంటిపిల్లలు కాళ్ళలో పడినా ఏమీ చలించ కూడదు. దాని దూడ ఆడదై ఉండాలి ఏమంటే- అది పెద్దదయి ఆవుగా తయారవుతుంది గదా! దాని పాలు కూడా తాగవచ్చునని ఆమె అభిప్రాయం. అది కొంచెం గడ్డినే తినాలి. కొంచెం కుడితినే తాగాలి. పాలు సమృద్ధిగా ఇవ్వాలి. పేడకూడా ఎక్కువగా వేయాలి. ఆ పేడ పిడకలతోనే వంటపని చాలా వరకూ అయిపోవాలని ఆమె సంకల్పం. దాని రంగు ఆకర్షకంగా ఉండాలి. అది కపిల గోవువలె ఉండాలి.

ఇలా నిశ్చయించుకొని ఆమె సంతకు వెళ్ళింది. అక్కడ అమ్మకానికి వరసలు వరసలుగా ఎన్నో ఆవులు నిలువబడి ఉన్నాయి. అన్నింటినీ అయిదారుసారులు పరీక్షించి చూచింది. ఆమె కోరిన గుణాల్లో ఒకటి వుంటే మరొకటి వుండని ఆవులే అన్నీ. తాను కోరిన గుణాలు అన్నీ వున్న గోవు ఆమెకు దొరకనేలేదు. మరొక సంతకు వచ్చినా అదే తీరు.

ఆమె కోరికలను విన్నవాళ్ళు నవ్వుకుని వెళ్లిపోయారు. "ఏ కోరిక విన్నడూ నెరవేర"దన్నారు కొందరు. అలాగే- ఆమె కోరిక నెరవేరనే లేదు. ఇలాంటి కోరికలే గొంతెమ్మ కోరికలు. వీటినే హిరణ్యాక్షవరాలని వాడడం ఉన్నది.

మనం ఏది కోరినా- సముచితంగా ఉండాలి. అది సులభంగా నెరవేరేటట్లు ఉండాలి. అలా కాకుండా లేనిపోని కోరికలు కోరి, అవి నెరవేరకపోగా నిస్పృహను చెంది మనస్సును కలతపెట్టుకోవడం ఏ మాత్రం మంచిది కాదు.


—బులుసు వేంకట రమణయ్య

కేన్సర్ వ్యాధికి కారణం ఏమిటి?

కేన్సర్ వ్యాధికి కారణం కేవలం శారీరక లోపాలే కాదని, మానసిక బల హీనతల వలన కూడా కేన్సర్ వ్యాధి కలగవచ్చుననే అభిప్రాయం చాలాకాలంగా శాస్త్రజ్ఞులలో వున్నది. 1965 నుండి 1978వరకు పశ్చిమ జర్మనీలో జరిగిన వివిధ పరీక్షలు యీ అభిప్రాయాన్ని బలపరుస్తున్నాయి. ఈ పరీక్షలు జరిపిన మానసిక శాస్త్రవేత్త డాక్టర్ గొస్సార్త్ మెడిటిక్ కేన్సర్ రోగుల వ్యక్తిత్వము అసాధారణంగా వుంటుందని ప్రకటించారు. ఈ పరీక్షలో పాల్గొన్న కేన్సర్ రోగులలో చాలా మంది కుటుంబంలో ప్రేమ రాహిత్యానికి గురైన వారే. కేన్సర్‌ను కలిగించగల యీ లక్షణాలు చిన్నతనంలోనే వారిలో అంకురిస్తాయి. ఆందోళనలకు దూరంగా వుండటం, భయాన్ని నిరాశను దాచుకొనడం వీరిలో కన్పిస్తుంటాయి. భయాల్ని, ఉద్వేగాలను, ఆందోళనలను అణచి పెట్టుకొనడం వలన వీరిలో ఒక రకమైన అంతర్యుద్ధం ప్రారంభమౌతుంది. చివరకు యీ మానసిక ఒత్తిడి మూలంగా శరీరం బలహీనమవుతుంది. అమెరికాలో జరిపిన ప్రయోగాలలో కూడా మానసిక ఒత్తిడులవలన కేన్సర్ కలుగవచ్చునని నిరూపించబడింది.

ధనం

కోనే నాగవెంకట ఆంజనేయులు



ఉదయం పదకొండు గంటలై ఉంటుంది. నా చేతికి వాచీ లేదు.

"నిరుద్యోగి వెధవాయ్! ఉద్యోగం వచ్చేవరకూ ప్రతీక్షణం లెక్క వేసుకుంటూనే ఉండాలి దాని వలన టైం ఎంతయిందీ తెలిసిపోతూనే ఉంటుంది. కనుక నీకు వాచీ అనవసరం ఉద్యోగం వచ్చేవరకూ."

ఇది మా నాన్నగారి ఉవాచ–

పెద్దల మాటలు చద్దికూటి మూటలు కనుక నేను వాచీ కావాలని పేచీ పెట్టలేదు.

ఆ తరువాత–

"ఎంప్లాయిమెంట్ ఆఫీసు"లో కార్డు రెన్యూ చేయించుకుని సిరిపురం జంక్షన్‌లో నిలబడ్డాను బస్సుకోసం. ఇంకా ఏడెనిమిది మంది ఉన్నారు స్టాపులో బస్సుకోసం ఎదురు చూస్తూ.

పది నిముషాల వెయిటింగు తరువాత పదిహేడో నెంబరు బస్సు వచ్చి ఆగింది స్టాపులో. పరవాలేదు! నా క్కావలసిన బస్సే వచ్చింది. ఇంటి వరకూ వెళ్ళి పోవచ్చు మరో బస్సు మారకుండా. పావలా లాభం ఈ బిజినెస్‌లో. ఆర్థికశాస్త్రంఅనుక్షణంజ్ఞాపకం ఉంటుంది ప్రతివారికి ఉద్యోగం దొరికేవరకు.

అటు ఆఫీస్ టైమూ, యిటు స్కూలు టైమూ కాకపోవడంతో బస్సు చాలావరకూ ఖాళీగానే ఉంది.

ఖాళీగా ఉన్న సీట్లో కూర్చున్నాను. వలభై పైసలిచ్చి పాత పోస్టాఫీస్‌కి టిక్కెట్ తీసుకున్నాను.

నా ముందు సీట్లోని వ్యక్తులిద్దరూ టిక్కెట్స్ నేను తీస్తానంటే, నేను తీస్తానంటూ కీచులాడుకుంటున్నారు. చివరికి గెలిచిన వ్యక్తి టిక్కెట్స్ తీశాడు.

వాళ్ళిద్దరూ నా దృష్టి నాకర్షించారు. ఈ సంఘటనతో, వాళ్ళిద్దరినే గమనిస్తూ కూర్చున్నాను.

వాళ్ళ ఆప్యాయత చూస్తుంటే చాలా కాలం తరువాతకలుసుకున్న ప్రాణమిత్రులేమో ననిపించింది. అది నిజమేనని నాకు వినబడుతున్న వాళ్ళ మాటలు రుజువు చేస్తున్నాయి. ఒకరిభుజంమీద మరొకరు చేతులువేసి ఎంతో అప్యాయంగా మాట్లాడుకుంటున్నారు. వాళ్ళ ఆప్యాయత చూస్తుంటే నాకు ఆనందంతో పాటు కాస్త ఈర్ష్య కూడా కలిగింది– నాకు అటువంటి మిత్రుడు ఒక్కడైనా లేనందుకు.

స్టాపులు తరిగిపోతున్నకొద్దీ బస్సులో జనం కూడా తగ్గిపోసాగారు.

కురుపాం మార్కెట్‌స్టాప్‌లో బస్సుదిగిపోయారు ప్రాణమిత్రులిద్దరూ.

యింకవున్నది రెండేస్టాపులవడంవలన బస్సెక్కలేదెవరూ అక్కడ. మరో అయిదారు గురు మాత్రమేఉన్నారు బస్సులో అక్కడక్కడా కూర్చుని. కండక్టర్ కూడా తన సీట్లో కూర్చుండిపోయాడు టిక్కెట్స్ పరిశీలించుకుంటూ.

తరువాతిస్టాపులో యిద్దరు దిగిపోయారు.

బస్సు పాతపోస్టాఫీస్‌ని సమీపిస్తుండగా లేచినించున్నాను. అప్రయత్నంగా నా కళ్ళు ముందుసీటుమీద పడ్డాయి.

పర్సు!

ధనం

సీటుమీదుందో ఎర్రని పర్స్!

కొత్తదిగాఉంది. రెండుమూడు రోజులై ఉంటుంది పర్సుకొని. కొత్తమెరుపు రవ్వంతయినా తగ్గలేదు.

చుట్టూ చూశాను.

ఎవ్వరూ నావంక చూడడంలేదు. అందరూ దిగిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. చటుక్కున పర్సందుకుని జేబులోవేసుకున్నాను. బరువుగా వుంది.

బస్సు ఆగినవెంటనే దిగిపోయాను అందరితోపాటు.

యింటివైపు నడక సాగిస్తూ ఆలోచించ సాగాను.

నా ముందు సీట్లో కూర్చున్న 'ప్రాణమితుల' లో ఒకరిదై వుంటుంది ఆ పర్సు నిస్సందేహంగా. ముందునుండీ వాళ్ళనే గమనిస్తుండడంవలన వాళ్ళ ముఖాలు నేనుగుర్తుపట్టగలను. కాని ఆ యిద్దరిలో ఎవరిది పర్స్? ఇద్దరిలో ఏ ఒక్కరిని కలుసుకున్నా ఆ పర్సు స్వంతదారునకు చేర్చవచ్చు. కాని ఈ మహానగరంలో ఎక్కడ పట్టుకోవడం వాళ్ళని?

పోలీస్ స్టేషన్‌లోగాని, బస్సు కండక్టరికి గానీ యిచ్చి లాభంలేదు. వాళ్ళకు చేరవేస్తారని చెప్పటికి!

చటుక్కున ఓ ఆలోచన వచ్చింది.

అవును!

పర్సులో అడ్రస్ ఉండవచ్చు పర్సు గలతనిది.

జేబులోంచి పర్సు పైకితీసి జిప్‌లాగాను. కొత్తనోట్లున్నాయి లోపల. పది రూపాయల నోట్లనుకుంటూ పైకి లాగాను.

కాదు! పది రూపాయల నోట్లు కావవి వందరూపాయల నోట్లు.

లెక్కపెట్టాను.

ఎనిమిది.

ఎనిమిది వందరూపాయల నోట్లు. చిల్లర నాణాలూ ఉన్నాయి పర్సులో.

ఒక రెండు రూపాయల నోటు మడతలో చిన్న కాగితం ముక్క కనబడింది.

చిన్నడైరీలోంచి చింపబడిన కాగితం అది. అడ్రస్ ఉంది దానిలో.

హమ్మయ్యా ! పరవాలేదు! పర్సు స్వంతదారునకు చేర్చవచ్చు. తృప్తిగా నిట్టూర్చి అడ్రస్ పరిశీలించాను.


బి సుధాకర్, డోర్ నెంబర్ 17-3-741 ద్వారకా నగర్, విశాఖపట్నం 4.

మర్నాడు సాయంత్రం ద్వారకానగర్ బయలు దేరాను సుధాకర్ యిల్లు వెతుక్కుంటూ. అడ్రస్ కనుక్కోవడం కష్టం కాలేదు. ఇంటిముందు నేమ్‌బోర్డు కూడా ఉంది.

కాలింగ్ బెల్ నొక్కాను.

మూడోసారి నొక్కిన తరువాత తలుపు తెరుచుకుంది.

అతనే...నిన్న బస్సులో నా ముందుసీట్లో కూర్చున్న వ్యక్తులలో ఒకవ్యక్తి. నావంక ప్రశ్నార్థకంగా చూశాడు.



"మీరు ... మీరు సుధాకర్ కదూ" అనడిగాను.

"అవును. రండి లోపలికి" అన్నాడతను ప్రక్కకి తప్పుకుంటూ.

లోపలికి నడిచాను.

"కూర్చోండి" అన్నాడు సుధాకర్ సోఫా చూపిస్తూ.

కూర్చున్నాను.

చక్కగా, పొందికగా అమర్చుకున్న డ్రాయింగ్‌రూమ్ అది.

"క్షమించండి నేను మిమ్మల్ని గుర్తుపట్టలేకపోతున్నాను" జంకుతున్నట్టుగా అన్నాడు సుధాకర్.

"అవునండి. నేను మీకు పూర్తిగా అపరిచితుడినే" అన్నాను నవ్వుతూ

"మరి... ...?" అన్నాడు అర్థంకాక.

జేబులోంచి పర్సు తీసి టీపాయ్ మీద పెట్టాను

అర్థంకానట్టుచూశాడుసుధాకర్‌నావైపు. నవ్వాను.

"గుర్తుపట్టలేదా మీ పర్సును ?"అన్నాను.

"ఆ ... అవును ... నాదే! ... ఎక్కడ దొరికింది మీకిది ?" అనడిగాడు ఆత్రతగా.

"నిన్న మీరూ, మీ మిత్రుడూ సెవన్‌టీన్ బస్ ఎక్కారు కదూ ?"

"అవును."

"ఆ బస్సులో మీ వెనక సీట్లో నే నున్నాను మీరిద్దరూ కురుపాంమార్కెట్ స్టాప్‌లో దిగిపోయారు. నేను తరువాతి స్టేజీలో దిగుతుంటే మీ సీట్లో కనబడింది పర్సు పర్స్‌లో మీ అడ్రస్ ఉండడం మంచిదయింది" చెప్పేను.

"చాలా థాంక్సండీ. పాపం చాలా శ్రమ యిచ్చాను మీకు!!" నొచ్చుకుంటున్నట్టుగా అన్నాడు సుధాకర్.

"శ్రమ ఏముందండీ యిందులో? లెక్క పెట్టుకోండి డబ్బు సరిగ్గా వుందో లేదో" అన్నాను పర్సు అతనికి అందిస్తూ.

"భలేవారె! లెక్కపెట్టుకుని మిమ్మల్ని అవమానించమంటారా?" అన్నాడు సుధాకర్.

నాకు ఆనందం కలిగింది అతని విశాల హృదయానికి.

"వెళ్ళొస్తానండీ" అన్నాను లేస్తూ.

"అరెరె! అప్పుడే వెళ్ళిపోతారా, కనీసం కాఫీ అయినా తీసుకోకుండా" అన్నాడు సుధాకర్!

"అబ్బే! ఫరవాలేదండీ. త్రాగే వచ్చాను" అని సెలవు తీసుకుని బయటికి వచ్చేశాను.

ఇది జరిగి నెల రోజులయింది –

ఈ సంఘటన నేను దాదాపు మరిచిపోయాను.

ఆ రోజు 'శరత్ థియేటర్'కు ఏదో సినిమాకని వెళ్ళాను.

ఇంకా టిక్కెట్స్ యివ్వడం లేదు.

స్కూటర్ స్టాండ్ దగ్గర సుధాకర్ కనిపించాడు.

పలకరిద్దామని బయలుదేరాను అతనివైపు.

నేనతన్ని చేరకముందే ఎవరో సుధాకర్‌ని సమీపించారు

పరిహారం

మనసూ, మమతాలేని
కళ్ళూ కాళ్ళూ
నేరం చేస్తుంటే
చెవులు మాత్రం ఉన్న
న్యాయ స్థానం
శిక్ష విధిస్తుంది;
నేరానికి సంకెళ్ళేయాల్సిన
లాఠీ
నేత్రాలనే లూఠీ చేస్తుంది.
ప్రగతి శీలక ప్రజాస్వామ్యంలో
పేకిన కన్నుకు పరిహారం
పది వేలు
మిగిలిన కన్నుకు ఆహారం
మొసలి కన్నీళ్ళు.

—యం. జ్ఞానసుందర్రావ్

అతనెవరో కాదు! ఆ రోజు బస్సులో కనిపించిన రెండో వ్యక్తి. సుధాకర్ ప్రాణమిత్రుడు.

సుధాకర్ అతన్నిచూసి కౌగలించుకున్నంత పని చేశాడు! వాళ్ళమధ్య పానకంలో పుడకలా, రామాయణంలో పిడకలా నే నెందుకని యివతలే ఉండిపోయాను.

"ఆరోజు ఇంటికి వస్తానని చెప్పి అడ్రస్ తీసుకుని రాకుండా మోసం చేశావు కదూ?" అన్నాడు నిష్ఠురంగా సుధాకర్ అతనితో.

"సారీరా సుధా! మీ యింటికి రావాలనే ఆ రోజు నీ అడ్రస్ అడిగి తీసుకున్నాను. కాని జరిగిందేమిటో తెలిస్తే నువ్విలా అనవు" అన్నాడు ఆ వ్యక్తి.

వాళ్ళ మాటలు నాకు వినబడుతూనే ఉన్నాయి.

"ఏంజరిగిందేం ?"

"ఆ రోజున కురుపాం మార్కెట్ దగ్గర మనిద్దరం విడిపోయినతరువాత మా బాబాయ్ కొడుకు కనిపిస్తే వాడి స్కూటర్ మీద యింటికి వెళ్ళిపోయాను. యింటికివెళ్ళి చూసుకుంటే జేబులో పర్సు లేదు. అందులోనే నీ అడ్రస్ కూడా ఉంది. ఆరోజేఅందుకున్న నా నెల జీతమంతా అందులోనే ఉంది. ఆ రోజు నాన్నగారితో ఎన్నితిట్లు తిన్నానో తెలుసా ?" చెప్తున్నాడు ఆ వ్యక్తి.

తల తిరిగిపోతోంది నాకు. జరిగిందేమిటో నాకు అర్థమైపోతూనే ఉంది. సుధాకర్‌యివ్వడా పర్సు అతనికిచ్చేస్తాడని ఊహిస్తున్నాను.

సుధాకర్ ఏం చేస్తాడోనని ఊపిరి బిగపట్టాను.

"అరె! ఎంతపని జరిగింది నెల జీతమంతా పోయినట్టేనా ?" దిగులు నిండిన గొంతుతో అన్నాడు సుధాకర్.

నా కింకేమీ వినబడడంలేదు.

నా ఒళ్ళు మండిపోతోంది.

పీకలదాకా కోపం వచ్చింది.

జరిగింది చెప్పడేం రాస్కెల్ ?

వెళ్ళి వెంటనే అతనితో జరిగిందంతా చెప్పేస్తే ?

యిందులో నా తప్పెంత ?

ఏం చెయ్యాలిప్పుడు ?

ఏదైనా చెయ్యగలనా ?

జరిగింది అతనికి చెప్పేస్తే వాళ్ళ స్నేహం ఏమవుతుంది ?

అసలు సుధాకర్ నిజమైనస్నేహితుడేనా?

నా బుర్ర వేడెక్కిపోతోంది

చటుక్కున ఓ ఆలోచన వచ్చింది.

అవును. అలా చేస్తే సుధాకర్ ఘోరంగా సిగ్గుపడతాడు తనలో తనే!

వెంటనే అమలు జరిపాను.

వాళ్ళ దగ్గరకు వెళ్ళాను.

"హలో సుధాకర్! అంతా విన్నాను ఫ్రెండ్. జరిగినదానికిచాలాబాధపడుతున్నాను" అన్నాను అతనివైపు సూటిగా చూస్తూ.

అదిరిపడి నావంక చూశాడు సుధాకర్.

అతని ముఖంలో నెత్తురుచుక్క లేదు. అవమాన భారంతో తల దించుకున్నాడు.

నే నక్కడనుంచి వచ్చేశాను వెంటనే.

అది అతనికి తగిన శిక్ష అవునో కాదో నాకు తెలియదు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. -సం.

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

ఎస్. ఎస్. ఆర్. — హైదరాబాదు

నేను ఒకమ్మాయిని ప్రేమించాను. ఆమె నన్ను ప్రేమిస్తున్నది. గాలిలో ముద్దులు తీసుకొంటున్నాము ...

ఛీ పాడు! ఇంత సిగ్గు లేని తనమా! చుట్టు పక్కలివాళ్లు చూస్తారనీ, కనీసపు నాగరిక లక్షణాలు లేకుండా ప్రవర్తించకూడదనీ తెలియనిది— ఆకర్షణగాని ప్రేమకాదు. గాలిబ్ కూడా గాలిలో ముద్దులు విసిరినట్లు లేదు. ప్రేయసి నడిచి వెళ్లిన దారిని ముద్దు పెట్టుకున్నాడేమో గాని. ప్రేమంటే ఏమిటని మీ ఉద్దేశ్యం? సిగ్గు లేకుండా ప్రవర్తించడం మటుకు కాదు!

ప్రభాకర్ — జనగామ

పెళ్లికాని ప్రతి కన్యా తనకి అన్ని సంపదలు, కల భర్త కావాలని కోరుకుంటుంది. కాని తనకు ఎలా రాసి ఉంటే అలా జరుగుతుందని ఎందు కనుకోరు?

ఇది మరీ బాగుంది ఆడపిల్ల కోరుకోడంలో తప్పు లేదు. పరిస్థితులు అర్థం చేసుకోకుండా అదే పిచ్చిలో పడిపోవడమే పొరపాటు.

శేఖర్ — ఎస్. వి పురం

ద్వేషానికి, మోహానికి చాలా సన్నిహితం, ఎందువల్ల?

రెండూ తాత్కాలికమే కనుక!

యు. యు యు. — ఎమ్మిగనూరు

మణిప్రవాళం అంటే ఏమిటి?

అప్పుడప్పుడు సినిమాల్లో వినబడేదీ. నవలల్లో రాయబడేదీ సంకర భాష!

జి ఎన్. — టెట్లాఘడ్

ఈ మధ్య వచ్చిన హిందీ చిత్రం ఇన్ సాఫ్ కా తరాజు చూశారా? భారతదేశపు న్యాయశాస్త్రంపై మీ అభిప్రాయం ఏమిటి?

న్యాయం చట్టంపై అభిప్రాయాలు చెప్పలేను గాని కోర్టుల్లో న్యాయానికి సమాధి కడుతున్నది — సాక్ష్యులు. సాక్ష్యం చెప్పడం వృత్తిగా పెట్టుకున్న వాళ్లున్నారని విన్నప్పుడు బాధగా లేదా? అయినా ఏది న్యాయం? ఏది ధర్మం అన్నది —సందర్భాలను బట్టి ఉంటుందే గాని— ఇదే న్యాయం. ఇదే ధర్మం అన్న శిలా శాసనం కాదు. రేప్ కోర్టు డ్రామా కొందరికి. కాని అనుభవించిన వారికది— మరణంతో సమానమనీ— అందుకే వేలాది సంఘటనలు కోర్టుకు కాదు కదా— కొంప దాటి బయటికి రావడంలేదనీ గ్రహించాలి మనం.

కె. ఎల్. ఆర్ — బళ్లారి

ప్రతి చిన్న మాటకి భర్తను ధిక్కరించి పుట్టింటికి పోతానంటూ బయలుదేరే ఆడదాన్ని ఏమనాలి?

అసలు ప్రతి చిన్న మాటా హుకుంలా జారీ చేసే మగవాళ్లనేమీ అనక్కరలేదా? అది ఆలోచించరేం. చెప్పాలి, ఆజ్ఞాపించినట్లు కాదు.

ఎమ్. యు. — డోర్నకల్

ప్రపంచంలో—అందరూ ఎవరికేనా భయపడతారు. కాని ఎవరికీ భయపడనివారు ఎవరు?

పసివాళ్లు!

జి. ఆర్. — వినుకొండ

ప్రతి రచయితా తనను అంతా గౌరవించాలనుకుంటాడు. కాని తా నేరచయితనీ గౌరవించలేడు ఎందుకని?

సాటి రచయిత పోటీదారు కదా!

ఎస్ ఎన్ — నరసరావుపేట

అది చిలుకే కాదని, బావిలో కప్పని జాలి తలచేనమ్మ అన్న దానికి అర్థం ఏమిటి?

నా ముఖం. చిలకైనా జాలిపడక్కరలేదు. బావిలో కప్పయినా జాలిపడక్కరలేదు.

జి. కె ఆర్ — ధర్మవరం

రచయిత్రులు పంపిన కథలను ప్రచురించి వారి పేరు వేస్తారు గాని, చిరునామా వేయరెందుకు?

కేరాఫ్ పత్రికకే తిట్టు కవితలు పంపుతారే - ఇక చిరునామా ఇస్తే అభిమాన పాఠకులు ఎలాంటి ఉత్తరాలు రాస్తారోనని భయం!

ఎమ్. బి ఆర్; ఎస్ ఎస్ — బెజవాడ

చేదైనా తింటూ, తీపైనా తింటూ మోడు సంఘం దృష్టిలో ఎలాంటి వాడవుతాడు?

బ్రతక నేర్చినవాడు.

ఎమ్. ఎస్ పి. — విజయవాడ

భార్యకు తన జీవితంలో ఉన్నత స్థానం కల్పించిన కారణంగా ఆ వ్యక్తిని అవతలివాళ్లు హేళన చేస్తూంటారు. ఈ దేశం ఎలా మారుతుంది?

మొరిగే కుక్కలని పట్టించుకోకుండా ముందుకు సాగిపోవడం ద్వారా.

సురేంద్ర — ఆదోని

రచయిత్రిగా ఏం సాధించారు? ఏం సాధించాలని?

ఏం సాధించాలో తెలియదు. గానిఇప్పటిదాకా నేను, నా కుటుంబ సభ్యులు సిగ్గుపడవలసిన అవసరంలేని రచనలు చేశానని మాత్రం చెప్పగలను. ఈ రోజులలో అది చాలదా?

బి ఎస్ ఎస్ — రాజమండ్రి

కోపం కట్టలు తెంచుకొంటుంది. అప్పుడేం చేయాలి?

కోపానికి విరుగుడు ఆలస్యం! ఎవరికంటా పడకుండా కాస్సేపు కూర్చోండి!

బి. జె — నూజివీడు


ఆడది మగవాడు ఉపయోగిస్తున్న వస్తువులలో ఒకటి అని నేను ...

మగవాడి మటుకు ఏమిటో వస్తువు కాక... జీవమున్న వాటిని జడపదార్థాలుగా భావించే వారే — నిజమైన జడపదార్థాలని — నా నమ్మకం.

ఆర్ ఎస్ జి — అనంతపురం

మగవాడు పెళ్లి చేసుకోగానే తల్లిదండ్రులకు దూరం అవుతున్నాడు.

ఏం? ఆడపిల్ల మటుకు అవడంలేదా — తల్లిదండ్రులకి దూరం? పెళ్లి కాగానే కొడుకులని దూరం చేసేదీ, కూతుళ్లని దూరం చేసుకొనేదీ తల్లితండ్రులే. కావాలని కళ్యాణంచేసి బాధపడడంలో అర్థంలేదు. పిల్లల పెళ్లిళ్లు మన స్నేహితుల బృందాన్ని పెంచేలా వుండాలని నేను కోరుకొంటాను. ●



అవీ - ఇవీ - అన్నీ

నెఫ్జా సంగీత నృత్య కళాపరిషత్

నెఫ్జా ఆధ్వర్యములో 1981 జూలై రెండవ వారములో నెల్లూరు టౌన్ హాలులో అఖిల భారత స్థాయిలో తెలుగు సినిమాపాటలు, లలిత సంగీతం, హిందీ సినిమా పాటలలోను, కూచిపూడి, భరతనాట్యం, రికార్డు డ్యాన్సులలోను పోటీలు నిర్వహించబడును. పై పోటీలకు న్యాయనిర్ణేతలుగా సినీ సంగీత దర్శకులు, సినీ నృత్యదర్శకులు వ్యవహరింతురు. విజేతలకు నగదు, బహుమతులును మరియు సంగీతమునకు ప్రముఖ నేపథ్య గాయకుడు శ్రీ యస్.పి బాలసుబ్రహ్మణ్యం షీల్డును, నృత్యమునకు ప్రఖ్యాత నర్తకి నాట్యరాణి శ్రీమతితురపాటి కృష్ణకుమారి మెమోరియల్ షీల్డ్ యివ్వబడును. వివరాలకు సెక్రటరీ, [నెఫ్జా నాటక కళా పరిషత్, నియర్ లీలామహల్, నెల్లూరు-524001] నెఫ్జా తెలియజేశారు.

ప్రగతి కళా పరిషత్

సత్తెనపల్లి "ప్రగతి కళామండలి" 8వ వార్షిక కళా పరిషత్ ఉత్సవాలు ఏప్రియల్ నెల 25 నుండి 27దాకా రాష్ట్ర స్థాయిలో నాటిక, ఏకపాత్రాభినయ పోటీలతో పూర్తి అయ్యాయి.

శ్రీ పత్రి వెంకట్రావుగారు నటరాజ పూజ చేశారు. కళామండలి అధ్యక్షులు శ్రీ పత్రి జగన్నాథరావు కళాకారులకు స్వాగతం చెప్పారు. సినీ నటులు శ్రీ చిరంజీవికి సన్మానం జరిగింది.

చివరి రోజు సినీ దర్శకులు శ్రీ కె. విశ్వనాథ్, నటులు శ్రీ జె. వి. సోమయాజులు, రంగస్థల నటులు శ్రీ వల్లూరి వెంకట్రామయ్య చౌదరి గార్లకు ఘన సన్మానం జరిగింది.

పరిషత్ పోటీలలో విజేతల వివరాలు: ఉత్తమ ప్రదర్శన: ఆదర్శ యువ భారతి హైదరాబాద్‌వారి 'ఫస్ట్ సర్', ద్వితీయ ఉత్తమ ప్రదర్శన: పి. ఎస్. కె. ప్రెసిడెంట్స్, చిలకలూరిపేట వారి 'సర్వ యోగం' వచ్చాయి. [ఒ. వి.]

అఖిలభారత తెలుగు రచయితల సభ

విశాఖపట్నంలో జరగబోయే ఏడవ అఖిల భారత తెలుగు రచయితల మహాసభలకు ఆహ్వాన సంఘం ఏర్పాటయింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఆవుల సాంబశివరావు ఆహ్వాన సంఘం అధ్యక్షులుగాను, గణపతిరాజు అచ్యుతరామరాజు ప్రధాన కార్యదర్శిగాను, రమణరావు కోశాధికారిగాను నియమితులైరి. శ్రీ పోతుకూచి సాంబశివరావు సమన్వయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైనారు. సెప్టెంబరు 1981 తరువాత ఈ సభలు విశాఖపట్టణంలో జరుగుతాయి. రచయితలు ప్రతినిధులుగా చేరవచ్చును. వివరాలకు : పోతుకూచి సాంబశివరావు, అఖిల భారత తెలుగు రచయితల సభలు, 208 న్యూబోయిగూడ, సికిందరాబాదు - 500 003 కు వ్రాయ వచ్చునని కార్యదర్శి వ్రాస్తున్నారు.

మైకో ప్రగతి

మైకో [మోటారు కారు పార్టులు తయారు చేసే సంస్థ] వారు 1980 సంవత్సరానికి 8 శాతం డివిడెండు ఇస్తున్నారు. ఈ సంవత్సరం వచ్చిన లాభం రు. 3 కోట్ల 95 లక్షలు. పోయిన ఏడాది రు. 3 కోట్ల 55 లక్షలు లాభం వచ్చింది.



ప్రజాస్వామ్యంలో కార్మిక సంఘాలు

సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ బ్రాంచి ఉపాధ్యక్షుడుగా ఉంటున్న ఆలూరు సుభాష్‌బాబు ఎం.ఏ. తేటతెనుగులో చక్కగా వ్రాసిన గ్రంథం యిది. రచయితకు జర్నలిజంలో కూడా డిప్లొమా వుంది. కార్మిక వ్యవహారాల విషయ పరిగ్రహణ, అవగాహన వున్నందువల్ల యీ గ్రంథం పలువురికి ఉపయోగకరంగా వుంటుంది. 135 పుటలు, వెల : రు. 9 రూపాయలు. 'బాలి' ముఖచిత్ర రచన బాగుంది. ప్రతులకి : ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ-2కి వ్రాయాలి.

స్రవంతి

దక్షిణ భారత హిందీ ప్రచార సభ, హైదరాబాద్ వారి ఏప్రిల్-మే నెల స్రవంతి సంచిక మా కార్యాలయం చేరింది. వెల : రెండు రూపాయలు. ప్రతులకు : ఖైరతాబాద్, హైదరాబాద్-4 కి వ్రాయాలి.

ప్రహ్లాద నాటకము

(కూచిపూడి యక్షగానం)

ఈ కూచిపూడి యక్షగాన గ్రంథాన్ని సంకలనం చేసిన వారు శ్రీ వేదాంతం పార్వతీశం. వెల ఆరు రూపాయలు ప్రతులకు: వేదాంతం పార్వతీశం [నృత్యాచార్య] కూచిపూడి-521 136 చిరునామాకి వ్రాయాలి.

స్త్రీలు—వైద్యం విజ్ఞానం

నాస్తికకేంద్రం, పటమట, విజయవాడ—6 వారు వేసిన స్త్రీలు వైద్య విజ్ఞానం డా. మారు రచన. వెల నాలుగు రూపాయలు. సైన్సు—ఆరోగ్యం డా. జి. సమరం రచన వెల 5 రూపాయలు. ప్రజలు — ప్రభుత్వం, శ్రీ గోరా. వెల 3.50లు. సైంటిస్టులు, రచన: డాక్టర్ విజయం. వెల 4 రూ.లు. ప్రతులు మా కార్యాలయం చేరాయి. వీటి కోసం నాస్తిక కేంద్రానికి వ్రాయవచ్చును.

ఆపదలో అమ్మాయి

డా. పోతుకూచి వెంకటేశ్వర్లు వైద్యులు కనుక, వైద్య సహాయంతో 'క్లూ' దొరికే మాదిరి ''క్రయింస్టోరీ'' లను సులువుగా వ్రాయగలరని యీ కథల సంపుటం చెపుతుంది. ఇందులో కథలున్నాయి. 'గోలి' ముఖచిత్ర రచన. ఈ పుస్తకం వెల 5 రూపాయలు. ప్రతులకి డా. పోతుకూచి వెంకటేశ్వర్లు ఎం. డి., తెనాలి అని వ్రాయాలి.

కనకపు సింహాసనమున?

స్త్రీపాత్రలేని నాటిక. రచన: మహమ్మద్ సఫీజాద్దీన్ ముదుర శ్రీ పబ్లికేషన్స్, మెయిన్‌రోడ్డు, తెనాలి వారి ప్రచురణ. వెల. మూడు రూపాయలు. ప్రతులకు తెనాలికి వ్రాయాలి.

అరవిందుల విశ్వదర్శనం

కె. ఆర్. శ్రీనివాస అయ్యంగారు అనువాదం. శ్రీ ఏ. వెంకటేశ్వరరెడ్డి: నాలుగు రూపాయలు అరవింద సొసైటి తెనాలివారికి పంపి ప్రతిని తెప్పించుకొనవచ్చును.

ఉత్తరాలు

[6వ పేజీ తరువాయి]

సీరియల్

ఈ వారం అక్కినేని, శ్రీదేవి ముఖచిత్రం చూడముచ్చటగా ఉంది.కథల విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నారు.ముఖ్యంగాఋణం కథ వాస్తవాన్ని ప్రతిబింబించింది. ఇంద్రసింహాసనం సీరియల్ మొదట్లో కాస్త విసుగనిపించినా ఇప్పుడు ఆసక్తి కలుగుతోంది. పాత్రల పేర్లు మరీ చిత్రంగా ఉన్నాయండీ. కానీ జానపద శైలిలో, నూతన పంథాలో సాగుతోంది. అన్నిటికంటే రాగబంధితులు సీరియల్ నాకు ఆది నుంచీ బాగా నచ్చింది. ఇందులో శివకుమార్‌పై అసహ్యం వేసింది. పది మందిలో మంచిగా నటిస్తూ, చాటుమాటుగా ఆడవాళ్ల జీవితాలతో చెలగాటాలాడుకునే కామాంధులు నేటి సమాజంలో ఎందరో ఉన్నారు. వాళ్ల నీచమైన కామానికి దారుణంగా బలైపోయే లలిత వంటి అభాగ్య సోదరీమణులు మరెందరో? స్త్రీ అంటే ఆట వస్తువుగా భావించి తన ఇచ్ఛ తీర్చుకుని సిగరెట్‌పీకలా విసిరేసే శివకుమార్ వంటి దుర్మార్గులను చంపినా . . . .

మోటమర్రి బేబీ కళ్యాణి [బెండమూర్లంక]

కథలు

నాగేశ్వరరావు, శ్రీదేవి ముఖపత్రముతో వచ్చిన సంచికలో కథలన్నీ నాకు బాగా నచ్చాయి. కథల ఎంపికలో మీరు చాల జాగ్రత్త వహిస్తున్నారు.

జి. రవీందర్ రెడ్డి [బేగంపేట]

* * *

22.5.81 న వెలువడిన వారపత్రిక చదివి నేని లేఖ వ్రాస్తున్నాను —

కుర్ర వెధవా?, ఋణం, టెక్కుమాస్టర్ కథలు బాగున్నాయి. వాటికి గీచిన బొమ్మలు చాల బాగున్నాయి.ఇక కాటూరిగారి కార్టూనులు బాగుంటున్నాయి. ఈ పత్రిక 20వ పుటలో ప్రచురించబడిన వ్యంగ్య చిత్రం వోమాస పత్రికలో ప్రచురింపబడిన కార్టూనుకు అతి దగ్గరగా ఉంది.

రమశ్రీ [లంలాపురం.]

* * *

అక్కినేని నాగేశ్వరరావు, శ్రీదేవి జంట ముఖ చిత్రంతో వెలువడిన 22.5.81సంచికనయనానందకరంగా ఉంది. టెక్కుమాస్టరు కథ,ఇంట్రెస్టింగాను తృప్తిని ఆనందాన్ని కల్గించింది. జీవితంలో కొందరు ముక్కుసూటిగా పోవడం సహజం. సుందరమూర్తి మంచి చెడు తెలవని ప్రబుద్ధుడిగా ఎంచుకున్నారు స్టాఫ్ మొత్తం! సుందరమూర్తి పొగరు అణచాలని నీరజ ఎంతో ప్రయత్నించింది. సుందరమూర్తి ఇంటికి పోయి నీరజ అతని ఆట పట్టించాలని చూసింది. అతని దినచర్య లిస్ట్ చూసి ఆశ్చర్యపోతుంది. మంచి వివేకవంతుడని మనసులో అనుకుంటుంది. నీరజను చూసి సుందరమూర్తి తనతో పోటీకివచ్చిందని అనుకుంటాడు. సుందరమూర్తి ఇంటి తలుపులు వేయగానే నీరజ అన్న మాటలు చదివి ఆశ్చర్యపోయా! ఎందుకంటే సుందరమూర్తి తనను రేప్ చేసేదని జుత్తు జాకెట్ చింపుకొని భయపెట్టించాలనుకుంది. ఆసమయంలో సుందర మూర్తి కూడా భయపడ్డాడు. ఎలాగైతేనేం! సుందరమూర్తిలోని మంచి గుణాలను గ్రహించి అతన్నే పెళ్లిచేసుకోవడం నీరజ నిజంగా అదృష్టవంతురాలు.

కందిగట్ల ప్రభాకర్ [జనగామ].

* * *

రతి ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర వార పత్రిక అందాలను సంతరించుకున్నది. మీరు ప్రచురించిన కథలలో 'ఇంకో మరో చరిత్ర' చదివి వ్రాస్తున్నాను. ఒక ధనవంతుడయిన అబ్బాయి కాలేజీలో తన ప్రెసిడెంట్ పదవికి అమ్మాయిల వోట్లు రావాలని బీదస్థురాలు అయిన గాయనిని ప్రార్థించగా ఆమె ఒప్పుకుంది. అదే ఫంక్షన్‌లో ఆమెని పాడించాలని ఆ అమ్మాయిని ఒప్పించాడు. అదయాక ఆమెని తన వశం చేసుకుంటాడు. ఆమె గర్భవతి అవుతుంది. తనని పెళ్ళి చేసుకొమ్మని ప్రార్థిస్తుంది. అందుకతను తన అత్త బిడ్డను చేసుకుంటానని చెపుతాడు. మరి నా సంగతేమిటంటే అపరేషన్ చేసుకోమంటాడు. అందుకామెని ఆలోచించమంటాడు. ఆమె ఫోన్‌చేసి అతన్ని రమ్మనమంటుంది, మరొక్కసారి ప్రార్థించటానికి. ఫోన్‌చేయక ముందే ఇతడేమైనా అపాయం కలిగిస్తాడని పోలీసులకీ విషయం చెప్తుంది. అలానే ఆమెకి పాలల్లో విషం కలుపుతాడు. చివరికామె బ్రతుకుతుంది. పోలీసులు అతడ్ని అరెస్టు చేస్తారు ఇలాంటి కథలు చాలావరకు రాలేదు. ధనవంతుడి నైజాన్ని తెలియ పరచటంలో పూర్తిగా విజయం సాధించాడు రచయిత. అందుకు నాఅభినందనలు.

యేలె బాలరాజు (జనగాం)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.


పంజరం లోని పక్షులు...!
జీవితంలోని ఆనందాన్నంతటినీ అనుభవించేందుకు కావలసిన అర్హతలన్నీ ఉన్నాయి ఆమెకు. అందం, ఆకర్షణ, ఆర్థిక స్వాతంత్ర్యం పరిపూర్ణతను చేకూర్చాయి ఆమెకు.
అందుకు తగినట్లే... తను మాత్రమే కావాలని గాఢంగా కోరుకునే వ్యక్తి ఎదురయ్యాడు ఆమెకు. తన హృదయాన్నామె ముందు విశాలంగా విప్పి, పరచి ఆహ్వానించ గలిగిన సహృదయుడతను.
''నూతన ప్రపంచంలోకి ఎగిరిపోయి, కొన్నేళ్ళు అక్కడే గడిపి వద్దాం... నీ విద్యకూ, నా ఉద్యోగానికీ సార్థకత చేకూర్చుకుందాం... కుసంస్కారాలకూ, కువలయాలకూ దూరంగా మనసుల్ని ఏకం చేసుకుందాం... రా!... ప్రేయసీ...!'' అని వేడుకున్నాడతను.
కానీ. ఈ విశాల విశ్వంలో స్వేచ్ఛాయానం చేయగల అర్హత, శక్తి తనకు లేవనుకుందామె. తనో పంజరంలో పక్షి ననుకుందామె. తన చుట్టూ బలమైన గోడలు ఉన్నాయని భ్రమపడిందామె. ప్రియుడు రెక్కలు విప్పుకుని ఎగిరి పోతూంటే నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయిందామె.
ఆమెనలా బంధించి ఉంచిన పంజరం ఏమిటి? దాని నుండి ఎందువల్ల బయటపడలేకపోయిందామె?
ప్రతినెలా
1వ తేదీకి వెలువడే
నవనవలా వేదిక
చతుర
జూన్ 1981 సంచికలో ప్రసిద్ధ రచయిత్రి ఉషా ప్రియంవద నవల ''వెన్నెల నీడ'' చదవండి.
నవలతోపాటు అదనంగా అద్భుత 'చతుర ప్రపంచం', నవ్వించే 'చతుర మినీకథలు' రంగుల ఆఫ్ సెట్ ముద్రణలో మరే తెలుగు పత్రికా అందించని వర్ణ చిత్రాలు... 'చతుర' ప్రత్యేకతలు.
132 పేజీలు
రెండు రూపాయలే

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA